www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

బుధవారం | 4-3-2020 | పేజీలు: 14 + 16 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 60 సంచిక (Issue) : 319 | శ్రీవికారినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, ఫాల్గుణమాసం, శుక్లపక్షం; తిథి: నవమి మ. 2.01 తదుపరి దశమి; నక్షత్రం: మృగశిర ఉ. 11.24 తదుపరి ఆరుద్ర; వర్జ్యం: రా. 7.49-9.25; దుర్ముహూర్తం: మ. 12.04-12.51; అమృతఘడియలు: రా. 1.25-3.01; రాహుకాలం: మ. 12.00-1.30; సూర్యోదయం: 6.35; సూర్యాస్తమయం: 6.19 | విజయవాడ సిటీ*

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bangalore

కరోనాపై యుద్ధానికి సన్నద్ధం!

తెలంగాణలో 3 వేల ఐసోలేషన్ బెడ్స్

ఏపీ బోధనాస్పత్రుల్లో ఐసోలేటెడ్ వార్డులు

పూర్తి స్థాయిలో అప్రమత్తమైన టీ-సర్కార్

వైరస్‌ను ఎదుర్కొనేందుకు 100 కోట్లు

5 సర్కారీ ఆస్పత్రుల్లో ప్రత్యేక వార్డులు

ప్రైవేటు మెడికల్ కాలేజీల్లోనూ ఏర్పాట్లు

50 వేల మాస్కుల కోసం కేంద్రానికి విజ్ఞప్తి

ఏపీలో ఇప్పటిదాకా ఆ కేసులు లేవు

రుయాలో తైవాన్ వాసికి నెగిటివ్ ఫలితం

దాంతో డిశ్చార్జ్.. ఊపిరిపీల్చుకున్న వైద్యులు

అయినా సకల సన్నాహాలతో సర్కారు సిద్ధం

సహాయానికి టోల్ ఫ్రీ నంబరు ఏర్పాటు

మందులు, మాస్క్‌ల కొరత లేదు: మంత్రి నాని

ఆ బస్సులో 17 మంది ఏపీ వాసులు

హైదరాబాద్ గాంధీలో కరోనా బాధితుల కోసం ప్రత్యేకించిన లిఫ్ట్

12 13

చైనాలో పుట్టిన కరోనా ప్రపంచాన్ని వణికిస్తోంది! ఖండాలు చుట్టేస్తున్న వైరస్... పొరుగునే ఉన్న తెలంగాణలోనూ బయటపడింది. అంతే ... ఆ రాష్ట్ర సర్కార్ అప్రమత్తమైంది. కరోనా వైరస్ సోకిన వ్యక్తితో ప్రయాణించిన వారికి సైతం పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది. కొవిడ్-19పై యుద్ధం ప్రకటించింది. ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రైవేటు వైద్య కళాశాలల్లో కలిపి... ఏకంగా 3వేల పడకలను సిద్ధం చేసింది. ఆందోళన వద్దు... అప్రమత్తతతోపాటు ముందు జాగ్రత్త అవసరం అంటూ ప్రచార కార్యక్రమాలు మొదలుపెట్టింది. ఇక... మన రాష్ట్రంలో తిరుపతిలోని రుయా ఆస్పత్రిలో చేరిన తైవాన్ వాసికి కరోనా లేదని నిర్ధారణ అయ్యింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఊపిరి పీల్చుకుంది. అయినప్పటికీ... ప్రాణాంతక వైరస్‌పై 'హై అలర్ట్' ప్రకటించింది. విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, తిరుపతిలో ఐసోలేటెడ్ వార్డులు సిద్ధం చేసింది.

ఆందోళన పడొద్దు

నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నాం: మోదీ

ఆగ్రాలో 6 'హై-వైరల్ లోడ్' కేసుల గుర్తింపు

విశాఖలో నేవీ 'మిలన్-2020' వాయిదా

అమెరికాలో కల్లోలం

ఆరుకు చేరిన మృతుల సంఖ్య

23 మంది ఇరాన్ ఎంపీలకూ వైరస్

గూగుల్, ట్విటర్‌లో ఇంటి నుంచే పని

తెలుగు రాష్ట్రాల్లో విస్తృత ఏర్పాట్లు

టోల్ ఫ్రీ నంబర్ 0866-2410978

పాతికేళ్ల లబ్ధికి పాతర

వైసీపీ నేతలతో పిటిషనర్లు దిగిన ఫొటోను చూపుతున్న చంద్రబాబు

10% రిజర్వేషన్లు కోల్పోతున్న బీసీలు

16 వేల పదవులు పాలకక్కి

కోటాపై సుప్రీంకు ఎందుకు వెళ్లరు?

కిరణ్‌కుమార్‌రెడ్డి చేశారు.. జగన్ ఎందుకు చేయరు?

నిధులు రావనేది కుంటిసాకే!

సుప్రీంకు వెళ్లడానికి మేం సిద్ధం..

కానీ ప్రభుత్వం వెళ్తేనే ప్రయోజనం

చంద్రబాబు స్పష్టీకరణ

అమరావతి, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పాతికేళ్లుగా బీసీలు అనుభవిస్తున్న ప్రయోజనాలకు జగన్ ప్రభుత్వం పాతర వేస్తోందని టీడీపీ అధినేత చంద్రబాబు మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై పదేళ్ల కింద ఇదే పరిస్థితి వచ్చినప్పుడు నాడు ముఖ్యమంత్రిగా ఉన్న కిరణ్‌కుమార్‌రెడ్డి అందరినీ కలుపుకొని సుప్రీంకోర్టుకు వెళ్లి బీసీలకు అన్యాయం జరగకుండా ఆపగలిగారని, అదే పనిని సీఎం జగన్ ఎందుకు చేయలేకపోతున్నారని నిలదీశారు. హైకోర్టు తీర్పు పేరు చెప్పి ఎన్నికలకు వెళ్లడం కాకుండా

మిగతా 11వ పేజీలో...

స్పందన కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం జగన్, సీఎస్, డీజీపీ, మంత్రులు

నెలలోపే స్థానికం పూర్తి

ఎన్నికలపై సీఎం జగన్ స్పష్టీకరణ

హైకోర్టు కూడా అదే చెప్పింది

14వ ఆర్థిక సంఘం నిధులు రావు

అందుకోసమైనా జరపక తప్పదు

మద్యం, డబ్బు పంపిణీ కనిపించకూడదు

ఎన్నికయ్యాక రుజువైతే అనర్హత వేటు

మూడేళ్ల పాటు జైలు కూడా..

ఆర్డినెన్సు అమలు బాధ్యత పోలీసులదే

నా ఎస్పీలకు బాధ్యత అప్పగిస్తున్నా

నేడు ఎన్నికల అధికారుల భేటీ: సీఎం

కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్

అమరావతి, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో నెల రోజుల్లోనే స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల తేదీలు, ఇతర అంశాలకు సంబంధించి బుధవారం రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) అధికారులు సమావేశమవుతారని.. ఆ తర్వాత స్థానిక ఎన్నికల షెడ్యూల్ ఖరారవుతుందని చెప్పారు. స్పందన కార్యక్రమంపై

మిగతా 2వ పేజీలో...

ఎన్‌పీఆర్‌పై అసెంబ్లీలో తీర్మానం

2010 రిజిస్టర్‌కే కట్టుబడాలి: జగన్

మనం ఎటువైపు?

5

అధికార పక్షమా లేక ప్రతిపక్షమా?

అయోమయంలో వైసీపీ ఎంపీలు

కేంద్రంలో చేరేందుకు నేతల ఆరాటం

రాజకీయంగా నష్టమని ఎంపీల ఆందోళన

పరిమళ్ నత్వానీకి పదవిపైనా చర్చ

మంత్రుల మాట

మద్యం బకాయిలకు.. ప్రపంచబ్యాంకు రుణం!

మద్యం బకాయిలు చెల్లించేందుకు అవసరమైతే ప్రపంచ బ్యాంకు నుంచి రుణం తీసుకుంటాం. మద్యం సరఫరా చేసిన డిస్టిలరీలకు రూ.1783 కోట్ల బకాయిలు ఉన్నాయి. అవి దశలవారీగా చెల్లిస్తాం. అవసరమైతే రుణాలు తీసుకుంటాం. రుణం ఇవ్వాల్సిందిగా ప్రపంచ బ్యాంకును డిమాండ్ చేస్తాం!

- నారాయణస్వామి, ఉప ముఖ్యమంత్రి

'అమ్మ ఒడి' సొమ్ము వస్త్ర దుకాణాలకు!

ప్రభుత్వం తమ ఖాతాల్లో వేసిన 'అమ్మ ఒడి' నగదును వారం, పది రోజుల్లో ఖర్చుచేశారు. ఆ డబ్బులు వస్త్ర దుకాణాలకు వెళ్లిపోయాయి. ప్రజలకు ఎన్నిచ్చినా అవసరం ఇల్లు మాత్రమే. ఇల్లు, ఇంటి స్థలమే శాశ్వతం. ఆ ఉద్దేశంతోనే సీఎం జగన్ ఇళ్ల స్థలాల పంపిణీకి శ్రీకారం చుట్టారు.

- శ్రీరంగనాథరాజు, మంత్రి

చాలా చోట్ల రెవెన్యూ రికార్డుల్లేవ్!

రాష్ట్రంలో అనేక చోట్ల రెవెన్యూ రికార్డులే లేవు. దీనిపై ఫిర్యాదులు వస్తున్నాయి. కరణం-మునసబు వ్యవస్థను రద్దు చేయడం వల్లే ఈ సమస్యలు. దానిని రద్దు చేయడాన్ని తప్పుపట్టడం లేదు. కానీ, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా రద్దు చేయటం మంచిది కాదు. దీనివల్ల అనేకచోట్ల రెవెన్యూ రికార్డుల సమస్యలు తలెత్తాయి.

- పిల్లి సుభాష్ చంద్రబోస్, ఉప ముఖ్యమంత్రి

మచిలీపట్నం మండలం కరగ్రహారంలో రైతుల భూముల్లో వేసిన లేఅవుట్

పేదల భూమిలో నేతల దందా!

సేకరించే భూమికి ఎక్కువ రేటు

రైతులకు దక్కాల్సిన ఆ అదనం నేతలు, అధికారుల జేబుల్లోకి

ఎకరా రూ.75 లక్షలకు కొనిపించి రూ.65 లక్షలు మాత్రమే రైతుకు

మిగతా 10 లక్షలు దండుకొంటూ ఖజానాకు అధికార నేతల కన్నం

దానికోసం అధికారులతో కుమ్మక్కు

ఇష్టపడని రైతులకు బెదిరింపులు

తెగనమ్ముకొనే పరిస్థితుల్లోకి నెట్టి

బలవంతంగా భూముల సేకరణ

ఇస్తామన్న వారి భూమికీ కొర్రీలు

బందరులో రికార్డులు సరిగా లేవని గంపగుత్తగా లాగేసే ప్రయత్నాలు

పేదల స్థలంపై పెద్దలకే ఫలం

6

విజయవాడకు చెంతనే ఉన్న పెనమలూరు మండలంలో ఇళ్ల స్థలాల కోసం 170 ఎకరాలు సేకరిస్తున్నారు. ఇక్కడ మార్కెట్ ధర ప్రస్తుతం ఎకరానికి రూ.40 లక్షల నుంచి గరిష్ఠంగా రూ.70 లక్షలవరకు ఉంది. ఇంతలో స్థానిక అధికార పార్టీ నేత రంగప్రవేశం చేశారు. రెవెన్యూ అధికారులతో కలిసి మంత్రాంగం నడిపారు. ఎకరాకు రూ.75 లక్షల చొప్పున చెల్లించేందుకు నిర్ణయం తీసుకున్నారు. మంచిదేగా! రైతుకు కలిమే కదా అనుకొంటున్నారా? ఇక్కడే మెలిక ఉంది. ఈ లావాదేవీల్లో రైతుకు చేరేది ఎకరాకు రూ.65 లక్షలు మాత్రమే. మిగిలిన రూ.10 లక్షలు సదరు అధికార పార్టీ నేత, రెవెన్యూ అధికారులు కలిసి పంచుకొంటారు. ఇది ఒక ఎకరం లెక్క! 170 ఎకరాలకు ఇదే ధర కడితే కమీషన్ల రూపంలోనే ప్రభుత్వ ఖజానా నుంచి వెళ్లే సొమ్ము రూ.17 కోట్లు!

విజయవాడ/మచిలీపట్నం, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): కృష్ణా జిల్లావ్యాప్తంగా సుమారు 2.70 లక్షల మంది లబ్ధిదారులను ఇళ్ల స్థలాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. వీరందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలంటే 4216.89 ఎకరాలు అవసరం. ఇందులో ప్రభుత్వ భూమి సుమారు 2496.80 ఎకరాలు అందుబాటులో ఉండగా, మిగిలిన 1720.09 ఎకరాలను ప్రైవేటుగా సేకరించాలని

మిగతా 2వ పేజీలో...

ఎక్స్‌ప్రెస్‌వే నుంచి అమరావతి ఔట్!

చిలకలూరిపేట బైపాస్ వరకే రహదారి పరిమితం

రాజధానిని తొలగిస్తూ సర్కారు కీలక నిర్ణయం

భూసేకరణ ఖర్చు భారంగా మారిందని సాకులు

5

మా గోడు వినపడుతోందా?

సీఎం జగన్‌కు రైతుల ప్రశ్న

'వినికిడి దినోత్సవం' నాడు హోరెత్తిన జై అమరావతి నినాదాలు

పోలీసు అమానుషాలను అడ్డుకోండి

హక్కుల కమిషన్‌కు విన్నపాలు

అంతర్జాతీయ కోర్టులో 'అమరావతి'

11

పిటిషన్ దాఖలు చేసిన ప్రవాసాంధ్రులు.. హక్కుల ఉల్లంఘనపై వీడియో ఆధారాలు

మద్యంపై జే-ట్యాక్స్

నెలకు రూ.300 కోట్లు.. హైదరాబాద్‌లో చెల్లింపు

తాడేపల్లి నుంచి ఇండెంట్.. కమీషన్లు ఇస్తేనే కొనుగోళ్లు

మంచి బ్రాండ్ల సరఫరా బంద్.. దుకాణాల్లో పిచ్చి బ్రాండ్లు

వైసీపీవారి 'సొంత తయారీ'.. టీడీపీ సంచలన ఆరోపణ

అమరావతి, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): మద్యం విక్రయాల్లో జగన్ ప్రభుత్వం నెలకు రూ.300 కోట్ల కమీషన్లు వసూలు చేస్తోందని టీడీపీ ఆరోపించింది. పేరొందిన

మిగతా 2వ పేజీలో...

కమీషన్లు ఇవ్వని మద్యం బ్రాండ్లను కొనడం లేదని... కమీషన్లు పుచ్చుకుని ఎప్పుడూ చూడని బ్రాండ్ల మద్యాన్ని మాత్రమే కొని జనం నెత్తిన రుద్దుతున్నారని ఆరోపిస్తున్న టీడీపీ నేత బొండా ఉమా

పరంజ్యోతి

ఉన్నదంతా దైవమే!

అందరిలోనూ దైవాన్ని చూడగలిగితే, అదే దివ్యత్వం. అన్నిటినీ ప్రేమించగలిగితే, అదే జ్ఞాన స్పర్శ. స్వార్థం, సంకుచితం ఎరుగని సువిశాలభూమిక ప్రేమ. మోక్షానికి అందరూ అర్హులే. కాకపోతే సాధనతో అర్హతను సాధించుకోవాలి అంతా బ్రహ్మమైనపుడు అందరూ బ్రహ్మమే. దైవం, ప్రకృతి, పదార్థం, శక్తి.. ఏ పేరుతో అనుకున్నా ఉన్నదొకటే. దర్శించగలిగితే ఆత్మ తప్ప అన్యం లేదు. కనబడుతున్న దానిని ప్రపంచమని, కనబడని దాన్ని దైవమనీ అంటున్నాం. కానీ ఉన్నదంతా దైవమే. తాడుకి రెండు కొసలున్నట్లు, విజ్ఞానం, ప్రజ్ఞానం ఉన్నయ్. రెండిటినీ సమన్వయం చేసుకోవడమే సాధన. కదిలేదంతా కనపడుతున్నది. కదిలించేది కనబడటం లేదు. కనబడటం లేదు కనుక, లేదనుకోరాదు. కనబడుతున్నదంతా శాశ్వతంగ అనుకోవటం అజ్ఞానమే. కడలిలోనే కెరటాలున్నయ్. అవి సముద్రం కంటే భిన్నం కావు. స్థితి, గతి, రూపం, నామం భిన్నంగా కనబడుతున్నయ్. అంతే! అసమత్వమే సృష్టి. వైరుధ్యమే ప్రకృతి. ఈ సత్యాన్ని గ్రహించగలిగితే, యాతనలుండవు. జరుగుతున్న దాన్ని అంగీకరించడం, సాక్షిగా ఉండగలగడం స్థితిమితాన్నిస్తుంది. కావలసిందల్లా హేతువును గుర్తించగలగడం. పరిస్థితులు మంచివీ కావు. చెడ్డవీ కావు. అర్థం చేసుకోగలిగితే, అవి గురు స్వరూపాలే. వాస్తవాన్ని ఆవిష్కరించే అవకాశాలవి. కింద పడిపోతే ఏడుస్తాం. అదే ఆటలో పడిపోతే నవ్వుతూ మళ్లీ ఆట కొనసాగిస్తాం. జీవితాన్ని ఆటగా అనుకోగలిగితే కిందపడ్డా ఆనందమే.

అన్నింటిలో ఏకత్వాన్ని చూడటమే పరమానందం. పుట్టుకకు, మరణానికి మధ్య తేడా లేదనుకోవడమే అమృతత్వం. ఏది సాధ్యమో అదే సాధన. శోధిస్తున్నంత సేపూ అసాధ్యంగా కనిపిస్తుంది. శోధన పూర్తయి, ఫలితం దొరికినప్పుడు కలిగే పులకింతే ఒక ఆనంద రేఖ. మతాలు సూచించిన మార్గాలన్నీ మంచివే. అర్థం చేసుకోవడంలో, ఆచరించడంలో ఉన్న అస్పష్టత వల్ల, అసమగ్రత వల్ల భేదం ఉన్నట్లనిపిస్తుంది. మతానికి ధర్మం ఉన్నది. కానీ.. ధర్మం మతాతీతం, దేశ, కాలాతీతం. ధర్మంలోనే మిగిలిన మూడు పురుషార్థాలూ ఇమిడి ఉన్నాయి. స్వార్థం మానవ ప్రవృత్తిలో ఒక భాగం. దాన్ని అధిగమించే ప్రయత్నమే సాధన. స్వార్థాన్ని దాటగలిగితే మానవుడు తన లోని మాధవత్వాన్ని అనుభవంలోకి తెచ్చుకోగలడు. అరిషడ్వర్గాలను జయించడం మాత్రమే కాదు. ఆరు వికారాలను సాధన, అనుభవం ద్వారా రూపాంతరీకరణం చేసుకోవాలి. కాలగమనంలో సాధనా తీవ్రతతో అవే ప్రభావాన్ని తగ్గించుకుని, సరైన సమయంలో సమశక్తిగా అభివ్యక్తమౌతయ్. ప్రవృత్తి, జీవన విధానం, జీవన దృక్పథం, జీవనశైలి ద్వారా విధిని అనుసరిస్తూ అంగీకరించడమే మన విధి. కావలసిందల్లా సమన్వయమే, సంఘర్షణ కాదు. సర్వాత్మభావనే, సర్వేశ్వర భావన! అన్ని రూపాలు ఆయనవే. అన్ని పేర్లూ ఆయనవే. అన్ని గుణాలూ ఆయనవే. భగవంతుడంటే ప్రత్యేకం కాదు. ఉన్నదంతా దైవమే!

- వీఎస్ఆర్ మూర్తి, ఆధ్యాత్మిక శాస్త్రవేత్త

నెలలోపే స్థానికం పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారమిక్కడ సచివాలయం నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు, పలు శాఖల కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికల నిర్వహణ అంశాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. 'హైకోర్టు తీర్పు ఇచ్చేటప్పుడు కచ్చితంగా ఈ నెల రోజుల్లో తమ ఆదేశాలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేసింది. మరో అంశమేమిటంటే.. స్థానిక ఎన్నికలు పూర్తి చేయకపోతే 14వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కాని పరిస్థితి నెలకొంది. ఆ నిధులను రాబట్టుకోవలసిన అవసరం ఉంది. ఇందుకోసమైనా ఎన్నికలను పూర్తి చేసుకోవాలి. అందుకే నెల రోజుల్లోనే ఈ ప్రక్రియను పూర్తి చేస్తాం. బుధవారం నాడు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు సమావేశమవుతారు. ఎన్నికల తేదీలను ఖరారుచేస్తారు. అనంతరం షెడ్యూల్ విడుదలవుతుంది' అని వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ, నిర్వహణపై ఆర్డినెన్సు తెచ్చామని.. ఇందులో స్థానిక ఎన్నికల్లో సంస్కరణలను తీసుకొచ్చే పలు అంశాలు ఉన్నాయని సీఎం తెలిపారు. 'మద్యం .. డబ్బుల పంపిణీని దీని ద్వారా అరికడతాం. ఈ రెండింటినీ ఎన్నికల ప్రక్రియ నుంచి పూర్తిగా దూరం చేస్తాం. ఆర్డినెన్సు అమలయ్యేలా చూసే బాధ్యత రాష్ట్రంలోని ప్రతి పోలీసుపైనా ఉంది. ఎన్నికల్లో ఎవరైనా డబ్బులు, మద్యం పంచుతుంటే నిఘా పెట్టాల్సిన బాధ్యత వారిపై ఉంది. డబ్బులు పంచుతూ పట్టుబడితే.. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యాక కూడా రుజువైతే.. వాళ్ల అభ్యర్థిత్వం రద్దవుతుంది. అంతే కాకుండా మూడేళ్ల పాటు జైలుకు పంపుతాం. అంటే పదవికి అనర్హులు కావడమే కాకుండా.. మూడేళ్లు జైల్లో ఉండాలి' అని హెచ్చరించారు. జిల్లా పోలీసు అధికారులు తమకు అప్పగించిన పోలీసు స్టేషన్లలోనే కాకుండా.. గ్రామ సచివాలయాలు, వార్డుల్లో నియమించిన మహిళా పోలీసుల సేవలనూ వినియోగించుకోవాలని సీఎం సూచించారు. 'పోలీసు మిత్ర సేవలనూ ఉపయోగించుకోవాలి. ఒక్క గ్రామంలోనూ ఎన్నికల్లో డబ్బులు పంపిణీ చేశారని.. మద్యం పంచారన్న మాట రాకూడదు. ఈ బాధ్యతంతా నా ఎస్పీలకు అప్పగిస్తున్నా' అని చెప్పారు.

ప్రజలకు అందుబాటులో ఉండేవారే గెలవాలి..

రియల్ ఎస్టేట్ వ్యాపారి కోట్లు కోట్లు సంపాదించి.. గ్రామాల్లోకి వచ్చి పదవులు కొనేయడం కాదని.. ఊర్లో ఎవరైతే నివాసం ఉంటూ.. ప్రజలకు దగ్గరగా.. అందుబాటులో ఉంటారో వారే గెలవాలని ముఖ్యమంత్రి అన్నారు. 'ఇలాంటి పరిస్థితి, అవకాశం సృష్టించాలి. ఈ వ్యవస్థలో మార్పు తీసుకొచ్చి దేశానికే ఆదర్శంగా నిలుద్దాం' అని అధికారులకు సూచించారు.

25 లక్షల ఇళ్ల పట్టాలతో ఉగాది పండుగ

'ఒకేసారి 25 లక్షల ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయాలన్న స్వప్నం సాకారం చేద్దాం. రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తూ ఉగాది పండుగ చేసుకుందాం' అని సీఎం అన్నారు. ఈ అంశంపై వీడియో కాన్ఫరెన్సు సందర్భంగా ఆయన సమీక్ష జరిపారు. స్థలాల గుర్తింపు, ప్లాట్ల అభివృద్ధిని అనుకున్న గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఉగాది సమీపిస్తున్న నేపథ్యంలో ఇళ్ల స్థలాల కోసం గుర్తించిన భూముల్లో ప్లాట్ల అభివృద్ధి వేగవంతంగా పూర్తి చేసి పంపిణీకి సిద్ధం చేయాలన్నారు.

ఏలూరులో ప్రదర్శన నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

కదంతొక్కిన ఉపాధ్యాయులు

సీపీఎస్ రద్దు.. 11వ పీఆర్సీ అమలుకు డిమాండ్

అమరావతి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోగా సీపీఎస్ రద్దు చేస్తామని ఇచ్చిన హామీని జగన్ నిలబెట్టుకోవాలని, 11వ పీఆర్సీని అమలు చేయాలని కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో వేలాది మంది ఉపాధ్యాయులు మంగళవారం జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు, సభలు నిర్వహించారు. డీఏ బకాయిలు చెల్లించేందుకు వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని నినదించారు. యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు ఒంగోలులో, యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సాబ్జీ, ఎమ్మెల్సీ రాము సూర్యారావు ఏలూరులో పాల్గొన్నారు. సమస్యలను పరిష్కరించకపోతే 'చలో అసెంబ్లీ'కి పిలుపునిస్తామని చెప్పారు.

ఉపాధ్యాయుడి వికృత చేష్టలు!

చిన్నారులపట్ల అసభ్య ప్రవర్తన.. అదుపులోకి తీసుకున్న పోలీసులు

హెచ్ఎం నాగభూషణంను స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

చీరాల టౌన్, మార్చి 3: అదో ప్రాథమిక పాఠశాల. అంతా ఒకటి నుంచి ఐదో తరగతి చదువుతున్న చిన్నపిల్లలు. అలాంటి వారితో అప్యాయంగా మెలుగుతూ.. విద్యాబుద్ధులు నేర్పాల్సిన ప్రధానోపాధ్యాయుడే వారి పట్ల వికృతంగా వ్యవహరిస్తున్నాడు. ప్రకాశంజిల్లా చీరాల మండలం ఈపూరుపాలెం పరిధి పద్మనాభునిపేట ప్రాథమిక పాఠశాలలో ఈ వ్యవహారం మంగళవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు, బాధితుల కథనం మేరకు.. ఈ పాఠశాల హెచ్ఎం నాగభూషణం కొన్నేళ్లలో ఉద్యోగ విరమణ చేయనున్నారు. స్కూలుకు వచ్చే మనుమరాలి వయసు ఉన్న చిన్నారులను శారీరకంగా హింసిస్తున్నాడు. తాజాగా మంగళవారం ఓ చిన్నారి స్కూలుకు వెళ్లనంటూ ఇంట్లోనే ఏడుస్తూ కూర్చుంది. తల్లిదండ్రులు ఆరా తీయగా ప్రధానోపాధ్యాయుడి అసభ్య ప్రవర్తన గురించి ఏకరువుపెట్టింది. దీంతో ఆగ్రహించిన ఆయన మిగిలిన పిల్లల తల్లిదండ్రును వెంటబెట్టుకుని పాఠశాల వద్ద ఆందోళనకు దిగాడు. ప్రధానోపాధ్యాయుడిని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న ఈపూరుపాలెం పోలీసులు నాగభూషణాన్ని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. మధ్యాహ్నం చీరాల డీఎస్పీ జయరామసుబ్బారెడ్డి, ఎంఈవో నాగేశ్వరరావు స్కూల్‌కి చేరుకొని విద్యార్థినులు, వారి తల్లిదండ్రులను విచారించారు. హెచ్ఎం వ్యవహారంపై విచారణ చేపట్టి నిజమని తేలితే ఆయనను సస్పెండ్ చేస్తామని ఎంఈవో తెలిపారు.

మిషన్లతో పనులు చేస్తే వేటే!

ఉపాధి సిబ్బందిపై క్రిమినల్ కేసులూ పెడతాం : కమిషనర్

అమరావతి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఎక్కడైనా ఉపాధి పనుల్లో యంత్రాలను ప్రోత్సహిస్తే ఉపాధి సిబ్బందిపై వేటు వేస్తామని గ్రామీణాభివృద్ధిశాఖ అదనపు కమిషనర్ బాలసుబ్రమణ్యం హెచ్చరించారు. 'కూలీలు వద్దు.. మిషన్లు ముద్దు' శీర్షికన సోమవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురించిన కథనంపై ఆయన స్పందించారు. రాష్ట్రంలోని డ్వామా పీడీలు, ఏపీడీలు, ఈసీలు తదితరులతో మంగళవారం ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇళ్ల స్థలాలు చదును చేసేందుకు ఎక్సకవేటర్లు వాడుతున్న విషయంపై సిబ్బందిని హెచ్చరించారు. ఇలాంటి చర్యలు చేపడితే సిబ్బందిని తొలగించడమే కాకుండా క్రిమినల్ కేసులు కూడా పెడతామన్నారు.

బదిలీ ఉత్తర్వులు రాకుంటే మేమే విచారిస్తాం

పోలవరం పిటిషన్‌పై హైకోర్టు స్పష్టీకరణ

అమరావతి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వమే భరించేలా ఆదేశాలివ్వాలని అభ్యర్థిస్తూ రాజ్యసభ సభ్యుడు కేవీపీ రామచంద్రరావు 2017లో దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం సుప్రీంకోర్టుకు బదిలీ అయినట్లు ఉత్తర్వులు రానిపక్షంలో తామే విచారణ చేపడతామని హైకోర్టు చీఫ్ జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ ఎన్.జయసూర్యలతో కూడిన ధర్మాసనం మంగళవారం స్పష్టం చేసింది. ఈ పిటిషన్ సుప్రీంకోర్టుకు బదిలీ అయినట్లు నెల రోజుల్లో సర్వోన్నత న్యాయస్థానం నుంచి ఉత్తర్వులు తెచ్చుకోవాలని అసిస్టెంట్ సొలిసిటర్ జనరల్ (ఏఎస్‌జీ) కృష్ణమోహన్‌ను ఆదేశించింది. తదుపరి విచారణను ఏప్రిల్ 24కు వాయిదా వేసింది. ఏపీ విభజనతో ముడిపడిన అంశాలతో పాటు పోలవరంపైనా విచారించాలని, ఇందుకోసం ఆ పిటిషన్ హైకోర్టు నుంచి బదిలీ చేయాలని కేంద్రం గతంలో సుప్రీంకోర్టును కోరింది. ఈ నేపథ్యంలో ఆ పిటిషన్లకు, పోలవరం ప్రాజెక్టుపై తాము దాఖలు చేసిన పిటిషన్‌కు సంబంధం లేదని, హైకోర్టులోనే విచారణ చేపట్టాలని పిటిషనర్ తరఫు న్యాయవాది సీతారామమూర్తి కోరారు.

విశాఖ-చెన్నై కారిడార్‌కు ఆమోదం

అమరావతి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం చేపట్టిన కోస్టల్ కారిడార్‌లో భాగమైన విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక కారిడార్(వీసీఐసీ) పనులకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 2018 నాటి డీపీఆర్‌లోని ధరలు యథాతథంగా ఉంచిన ప్రభుత్వం... పనుల్లో మాత్రం స్వల్పమార్పులు చేసింది. చిత్తూరు నోడ్‌లో గతంలో 1335ఎకరాలు స్టార్టప్ ఏరియాగా తీసుకుని అందులో మౌలిక సదుపాయాల కల్పన చేయాలని ప్రతిపాదించగా దాన్ని 2,770ఎకరాలకు పెంచారు. దీనికి రూ.660కోట్లు ఖర్చు చేయనున్నారు. అచ్యుతాపురం క్లస్టర్‌లో గతంలో 610ఎకరాల్లో స్టార్టప్ ఏరియా ప్రతిపాదించగా ఇప్పుడు దాన్ని 396ఎకరాలకు తగ్గించారు. ఈ పనులకు రూ.198కోట్లు అంచనా వేశారు. విశాఖ-నక్కపల్లి క్లస్టర్‌లో గతంలో 975ఎకరాల్లో స్టార్టప్ ఏరియా కాగా దాన్ని 1,120ఎకరాలకు పెంచారు. ఈ పనులకు రూ.376కోట్లు అంచనా వ్యయంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది.

తగ్గనున్న ఇంజనీరింగ్ ఫీజు

అమరావతి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): 2019-20 విద్యా సంవత్సరం నుంచి మూడేళ్ల బ్లాక్ పీరియడ్‌కు ఇంజనీరింగ్ ట్యూషన్ ఫీజులు గురువారం ఖరారు కానున్నాయి. ఆ రోజు ఉన్నతవిద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ ప్రత్యేకంగా సమావేశమై కాలేజీల వారీగా ఫీజులను ఖరారు చేసి ప్రభుత్వానికి నివేదించే దిశగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధమైంది. కనీస ట్యూషన్ ఫీజు రూ.35 వేలుగా ఫిక్స్ అయ్యే అవకాశం ఉంది. రాష్ట్రంలో అన్ని విధాలా పేరు ప్రతిష్టలు ఉన్న 20-25 పెద్ద కాలేజీలకు మాత్రం రూ.80 వేల నుంచి రూ.లక్ష మధ్య ట్యూషన్ ఫీజును కమిషన్ సిఫారసు చేయనుంది.

పేదల భూమిలో నేతల దందా!

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయించారు. 'ఒక రూపాయి ఎక్కువ ఇచ్చే భూమిని తీసుకోండి' అని ప్రైవేటు స్థలాల విషయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కానీ ప్రైవేటు భూమి సేకరణలో యజమానులకు లాభం మాట ఏమోగానీ, అధికార పార్టీ నేతలు, రెవెన్యూ అధికారులు మాత్రం పండిపోతున్నారు. గత ఏడాది ఎన్నికల తర్వాత రాష్ట్రవ్యాప్తంగా భూముల ధరలు భారీగా పతనమయ్యాయి. కృష్ణా జిల్లాలో ఒకప్పుడు రూ.కోటి పలికిన ఎకరం ప్రస్తుతం రూ.60-70 లక్షలకు పడిపోయింది.పెనమలూరు వంటి కొన్ని మండలాల రైతులు ఈ ధరకు ఇవ్వడానికి ఇష్టపడటం లేదు. తోట్లవల్లూరు వంటి కొన్ని ప్రాంతాలకు చెందిన రైతులు ముందు ముందు ఈ రేటు కూడా రాదేమోనని అమ్మకాలకు సిద్ధమవుతున్నారు. విక్రయానికి విముఖంగా ఉన్నవారిని బెదిరింపులతో స్థానిక నేతలు లొంగదీసుకొంటున్నారు. అమ్ముతామంటూ ముందుకొచ్చేవారికి మాత్రం ఎంతోకొంత చేతిలో పెట్టి భూమిని లాగేసుకొంటున్నారు. తోట్లవల్లూరు మండలంలోని 16 గ్రామాల్లో 50 ఎకరాలను ఇళ్లస్థలాలకు సేకరిస్తున్నారు. ఇక్కడ కొన్ని గ్రామాల్లో ఎకరా రూ.20 లక్షలు పలికే భూమికి రూ.25 లక్షలు చెల్లిస్తామని చెప్పి, రైతుల నుంచి ఎకరాకు రూ.5 లక్షలు కమీషను దండుకుంటున్నారు. పామర్రు మండలంలో ఓ సామాజికవర్గానికి లబ్ధి చేకూర్చేందుకు రూ.40లక్షలు పలికే ఎకరా భూమికి రూ.45 లక్షలు చెల్లించారు. ఈ వ్యవహారంలో జిల్లాకు చెందిన ఓ మంత్రి చక్రం తిప్పారు.

బందరు రూటే సెపరేటు

మచిలీపట్నంలోని పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కరగ్రహారంలో 265.40 ఎకరాల భూమిని రైతులతో మాట్లాడి కొనుగోలు చేస్తామని అధికారులు ప్రకటించారు. ఈ భూమి రిజిస్ట్రర్ కార్యాలయ ధర ప్రకారం రూ.10.80 లక్షలు. దీనికి 3 రెట్లు పెంచి ఎకరానికి రూ.39 లక్షలు ధర చెల్లిస్తామని చెప్పడంతో రైతులు తమ భూములు ఇచ్చేందుకు అంగీకరించారు. ఇక్కడే అసలు కథ ప్రారంభమైంది. పత్రాలు సరిగా లేని, కోర్టుకేసులు, వివాదాలు ఉన్న భూములకు డబ్బులు చెల్లించేందుకు అధికారులు కొర్రీలు పెడుతున్నారు. ఇంతలో గతంలో కరగ్రహారం వీఆర్వోగా పనిచేసిన వ్యక్తి రంగప్రవేశం చేశారు. ఏ సమస్య ఉన్నా తాను అధికారులతో మాట్లాడి సరిచేస్తానని హామీ ఇస్తున్నారు. ఈయనను స్థానిక అధికార పార్టీ నేతలు, రెవెన్యూ అధికారులు కలిసి రంగంలోకి దింపారన్న ప్రచారమూ ఉంది. రాత్రి సమయంలో కొందరు వీఆర్వోలు, ఒక రెవెన్యూ అధికారి రైతులను పిలిపించి మీ భూములకు సంబంధించి పత్రాలు సరిగా లేవని, నగదు రావడం కష్టమని చెబుతున్నారు. తాము అడిగినంత ఇస్తే రెవెన్యూ 'రికార్డుల్లో మీ పేర్లు సరిచేస్తాం' అని బేరాలకు దిగుతున్నారు.

గ్రామసభ పెడితే రూ.69 లక్షలకే ఇప్పిస్తాం

"వణుకూరులో ఒక్కో ఎకరాకు రూ.75 లక్షలుగా నిర్ణయించి రైతుల నుంచి 170 ఎకరాలు భూమి సేకరిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే పార్థసారథి, కలెక్టర్, జేసీ సంయుక్తంగా మా గ్రామంలోని రైతులతో సమావేశం ఏర్పాటు చేసి ఎవరికి ఏ రూపంలోనూ ఎటువంటి కమిషన్లు ఇవ్వనవసరం లేదని స్పష్టం చేస్తే ఎకరా రూ.69 లక్షలకే ఇచ్చేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు'.

- కాసరనేని మురళి, ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు,

ఒక్క మండలంలోనే 25 కోట్ల దోపిడీ

"అధికారులు ఇళ్లస్థలాలకు భూసేకరణ పేరుతో పెనమలూరు మండలంలోనే రూ.25 కోట్ల కమీషన్లు దండుకుంటున్నారు. జగన్‌కు అలవాటైన క్విడ్ ప్రోకోను ఇక్కడ కూడా ఆ పార్టీ నాయకులు అమలు చేస్తున్నారు. భూముల ధరలు పడిపోయాయని రైతులను భయభ్రాంతులకు గురి చేసి బలవంతంగా భూములు సేకరిస్తున్నారు" **- బోడె ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే**

మద్యంపై జే-ట్యాక్స్

(మొదటి పేజీ తరువాయి)

పెద్ద కంపెనీలు కమీషన్లు ఇవ్వడానికి ఒప్పుకోకపోవడంతో, వాటి నుంచి కొనుగోళ్లు మానివేసి... కమీషన్లు ఇచ్చే పనికిమాలిన బ్రాండ్లను ప్రభుత్వ మద్యం షాపుల్లో పెట్టి విక్రయిస్తున్నారని తెలిపింది. కమీషన్ల కోసం ధరలు పెంచి మందుబాబుల జేబులకు చిల్లు పెడుతున్నారని... దీంతో పాటు, నాణ్యత లేని మద్యం తాగుతున్నందున వారి ఒళ్లు కూడా గుల్ల అవుతోందని తెలిపింది. టీడీపీ ప్రతినిధి బొండా ఉమామహేశ్వరరావు మంగళవారం మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. "ఇప్పుడు మద్యం షాపుల్లో అమ్ముతున్న బ్రాండ్లు ఎప్పుడూ చూడనివే. బూమ్ బీర్, జార్జెస్ విస్కీ వంటి మద్యం బ్రాండ్ల పేర్లు ముఖ్యమంత్రికి ఇష్టమైన దక్షిణాఫ్రికాలో కూడా వినిపించవు. పిచ్చి బ్రాండ్లకు ఈ రాష్ట్రం డంపింగ్ యార్డ్ మాదిరిగా మారింది. ప్రీమియం మద్యంపై కేసుకు రూ.వెయ్యి, చీప్ లిక్కర్‌పై కేసుకు రూ. మూడు వందలు, బీరుపై కేసుకు రూ.వంద చొప్పున కమిషన్లు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. గత పది నెలల్లో రాష్ట్రంలో 8 లక్షల కేసుల మద్యం విక్రయాలు జరిగాయి. హైదరాబాద్‌లో జే-ట్యాక్స్ కడితే తాడేపల్లిలో ఇండెంట్ ఇస్తున్నారు. ఆ ట్యాక్స్ కట్టిన వారి బ్రాండ్లు మాత్రమే తీసుకొంటున్నారు. వాటినే షాపుల్లో విక్రయిస్తున్నారు" అని చెప్పారు. మద్యం వ్యాపారం బాగుందని వైసీపీ నేతలు పొరుగు రాష్ట్రాల్లో డిస్టిలరీల్లో కొన్ని బ్రాండ్లు తామే తయారు చేయించి ఇక్కడ షాపుల్లో అమ్మిస్తున్నారని తెలిపారు. దీని కోసం డిస్టిలరీలు కూడా తీసుకొంటున్నారు. "వైఎస్, కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వాల్లో బొత్స వంటి మంత్రులు మద్యం మాఫియాకు నాయకత్వం వహించేవారు. ఇప్పుడు ఈ మాఫియా ఏకంగా జగన్ నాయకత్వంలోనే పనిచేస్తోంది" అని ఆరోపించారు. కమీషన్లు ఇవ్వలేక ఒక ప్రముఖ బ్రాండ్ మద్యం తయారు చేసే శ్రీకాకుళం జిల్లా డిస్టిలరీ ఒకటి సరఫరా మానుకొందని, యాబీ గ్రూప్‌కు చెందిన మరో డిస్టిలరీ కూడా సరఫరా నిలిపివేసిందని తెలిపారు.

తాగిన వాళ్లకు అనారోగ్యం

పిచ్చి మద్యం తాగిన వారు విచిత్రంగా ప్రవర్తిస్తున్నారని, పొద్దున్నే లేచి పనులకు వెళ్లలేక పోతున్నారని బొండా చెప్పారు. ఆస్పత్రుల చుట్టూ తిరగడం కూడా ఎక్కువైందన్నారు. ధరలు విపరీతంగా పెరగడంతో... సగటు కార్మికుల సంపాదనలో సగం మద్యానికే ఖర్చవుతోందని తెలిపారు. మరోవైపు.. మద్యం ధరల పెంపు అనేక అక్రమాలకు కూడా దారి తీస్తోందన్నారు. "పొరుగు రాష్ట్రాల నుంచి పన్ను చెల్లించని మద్యాన్ని తెచ్చి విక్రయిస్తున్నారు. సారా తయారీ పెరిగిపోతోంది. కల్తీ మద్యం పుట్టుకొస్తోంది. ప్రభుత్వ షాపులు రాత్రి ఎనిమిదింటికి మూసివేయగానే... వైసీపీ షాపులు తెరుచుకొంటున్నాయి" అని తెలిపారు. దశలవారీ మద్య నిషేధం.. ఆచరణలో దశల వారీ ఆదాయ పథకంగా మారిందని విమర్శించారు.

కేసుల దర్యాప్తులో భాగంగానే కోర్టుకు...

హైకోర్టు ఆదేశాలపై డీజీపీ కార్యాలయం ప్రకటన

అమరావతి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): కేసుల దర్యాప్తులో భాగంగా పోలీసులు కోర్టులకు హాజరవ్వాల్సి ఉంటుందని డీజీపీ కార్యాలయం స్పష్టం చేసింది. వివిధ కారణాలతో కిందిస్థాయి పోలీసులు చేసే పొరపాట్ల వల్ల పోలీస్ బాస్‌కు అత్యున్నత న్యాయస్థానం అక్షింతలు వేసే పరిస్థితి వస్తోందని కొందరు పోలీసు అధికారులు వ్యక్తపరిచిన అభిప్రాయాన్నే 'ఆంధ్రజ్యోతి' మంగళవారం కథనం ప్రచురించింది. అయితే డీజీపీ పోస్టులో ఎవరున్నా హైకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పుడు హాజరవ్వాల్సి ఉంటుందని, ఇదేమీ తప్పుకాదని, ఇలా రాయడం సబబు కాదని మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో డీజీపీ కార్యాలయం పేర్కొంది. ఆ కథనంలో కోర్టుల పట్ల అగౌరవంగా ఎక్కడా అక్షరం కూడా లేకపోయినా... న్యాయస్థానాలంటే గౌరవం లేనివిధంగా ఓ పత్రిక ప్రచురించిందని పేర్కొంది. వార్తలో పేర్కొన్న అంశాలను ఏమాత్రం వివరించకుండా... పత్రికకు కోర్టులపై గౌరవం లేదనే విధంగా ప్రకటన జారీ చేయడం విశేషం.

డ్యూటీలో ఎవరున్నారు?

ఆపడానికి అల్లరి మూకలపై ఏం చర్యలు తీసుకున్నారు?

హైకోర్టుకు సమగ్ర నివేదికను ఇవ్వడానికి విశాఖ సీపీ కసరత్తు

విశాఖపట్నం, మార్చి 3 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ అధినేత చంద్రబాబు విశాఖకు వచ్చిన సందర్భంగా విమానాశ్రయంలో చోటుచేసుకున్న పరిణామాలపై హైకోర్టుకు సమగ్ర నివేదిక అందజేసేందుకు ఆ నగర పోలీసులు సిద్ధమవుతున్నారు. గత నెల 27వ తేదీన సుమారు ఆరేడు గంటలపాటు చంద్రబాబును నిర్బంధించినా పోలీసులు తగినవిధంగా స్పందించకపోవడం, పైగా ఆయనకే సీఆర్‌పీసీ సెక్షన్ 151 కింద నోటీసు జారీచేసి అరెస్టు చేయడంపై సోమవారం హైకోర్టు సీరియస్ అయింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలతో విశాఖ పోలీస్ కమిషనర్ ఆర్కే మీనా సమర్పించిన నివేదికపై అసంతృప్తి వ్యక్తంచేసింది. మరింత సమగ్ర వివరాలతో ఈనెల 15న మరోసారి స్వయంగా హాజరుకావాలని సీపీతోపాటు డీజీపీని ఆదేశించింది. ఈ నేపథ్యంలో హైకోర్టుకు అందజేయాల్సిన నివేదికపై మంగళవారం అధికారులతో మీనా చర్చించారు. ఘటన జరిగిన రోజు ఎంతమందిని బందోబస్తుకు కేటాయించారు.. ఏ కేడర్‌కు చెందినవారు ఎంతమంది ఉన్నారు...వారికి ఎక్కడెక్కడ విధులు కేటాయించారు... సివిల్ పోలీసులు ఎందరు.. ఏఆర్‌కు చెందినవారు ఎంతమంది... హోంగార్డులు ఎంతమంది వంటి వివరాలను విభాగాలవారీగా అందజేయాలని వారిని ఆయన ఆదేశించారు. అలాగే ఘటన సందర్భంగా అల్లరిమూకలను నిలువరించేందుకు పోలీస్ శాఖ పరంగా తీసుకున్న చర్యలు, విధినిర్వహణలో గాయపడిన పోలీసుల వివరాలను కూడా అందజేయాలని సీపీ ఆదేశించినట్టు తెలిసింది

పోలీస్ పనితీరును పునః సమీక్షించండి: వర్ల

మంగళగిరి, మార్చి 3: "వైసీపీ అధికారం చేపట్టిన ఈ 9 నెలల్లో పోలీసు శాఖ పనితీరుపై అసంతృప్తిని వ్యక్తంచేస్తూ ఉన్నత న్యాయస్థానం పలుమార్లు వ్యాఖ్యలు చేసింది. ఈ నేపథ్యంలో అధికార, ప్రతిపక్షాల పట్ల పోలీసుల వ్యవహారశైలిని, ఐపీసీ, సీఆర్‌పీసీ చట్టాల అమలు, నిబంధనల ఖాతరుపై పునఃసమీక్ష చేయాలి" అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య డీజీపీకి మంగళవారం సూచించారు. 144 సెక్షన్ విధింపు, సెక్షన్ 30 అమలు, అమరావతి ఉద్యమకారులపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసులను నమోదు చేస్తున్న తీరుపైన పునఃసమీక్ష చేయాలన్నారు.

లోకం తీరు

పొలంగట్లపై ఆఖరి శ్వాస

నాగమణి, జయశంకర్ (ఫైల్)

ఐదుగురు రైతులను బలితీసుకున్న రుణపాశం

లింగాల /మునగపాక/చందర్లపాడు/పెదనందిపాడు, మార్చి 3: నేలను నమ్ముకున్న రైతన్న నిండా మోసపోతున్నాడు...దిగుబడులు రాకపోతాయా, కష్టాలు గట్టెక్కకపోతాయా అన్న ఆశతో అరకపట్టి ఏటికేడాదీ భంగపాటుకు గురవుతున్నాడు...పడిన శ్రమ వృథా అవుతుంటే, అప్పులు చుట్టుముట్టి పీడిస్తుంటే మనోవ్యథతో విలవిలలాడిపోతున్నాడు. దిక్కుతోచక ఇంతకాలం తిరుగాడిన పొలంగట్లపైనే బలవంతంగా ప్రాణాలు తీసుకుంటున్నాడు. వరుస రైతు ఆత్మహత్యలు సర్వత్రా కలవరం రేపుతున్న నేపథ్యంలో...మంగళవారం ఒకే రోజు రాష్ట్రంలో వేర్వేరు ప్రాంతాలలో ఒక రైతు జంటతో సహా ఐదుగురు బలవన్మరణం చెందారు.

▸▸ కడప జిల్లా లింగాల మండలం దిగువపల్లెకు చెందిన చేపల జయశంకర్ (35), నాగమణి (27) దంపతులు. వీరికి మూడు ఎకరాల పొలం ఉంది. మరో 5 ఎకరాలు కౌలుకు తీసుకుని చీనీ, అరటి, టమోట తదితర పంటలను సాగుచేస్తున్నారు. ఈ పంటలకు నీటి కోసం దాదాపు ఏడు బోర్లు వేశారు. రెండు బోర్లలో కొద్ది పాటి నీరు పడడంతో పంటలకు నీటి తడులు అందిస్తున్నారు. ఆదివారం అందులో ఒక బోరుకూడా మొరాయించింది. మరమ్మతు చేసేందుకని మంగళవారం జీవును పొలం వద్దకు రమ్మనమని చెప్పి ముందుగా వెళ్లారు. మిగిలిన వారు వెళ్లేసరికి అక్కడ దంపతులు విషగుళికలు తిని చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. ఇద్దరినీ పులివెందు ఏరియా ఆస్పత్రికి తరలించగా అప్పటికే నాగమణి మృతిచెందింది. జయశంకర్‌ను మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. వీరు పంటల సాగుకోసం చేసిన అప్పులు ఇప్పటికి రూ.30లక్షలు అయిందని, వీటిని ఎలా తీర్చాలో తెలియక మనస్తాపంతోనే ఆత్మహత్య చేసుకున్నారని స్థానికులు తెలిపారు.

▸▸ విశాఖపట్నం జిల్లా మునగపాక మండలం పల్లపు ఆనందపురం పంచాయతీ శివారు కుమారపురం గ్రామానికి చెందిన దాసుపాత్రుని వెంకటవిష్ణుమూర్తి (30) ఐదు ఎకరాలు కౌలుతీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. నాలుగు సంవత్సరాలుగా నష్టాలు చవిచూసి అప్పుల ఊబిలో కూరుకుపోయాడు. అప్పులు సుమారు రూ.15 లక్షలకు చేరాయి. వీటిని ఎలా తీర్చాలో అని మథన పడుతుండేవాడు. ఈనేపథ్యంలో మంగళవారం ఉదయం వెంకటవిష్ణుమూర్తి పొలానికి వెళ్లి పురుగుల మందు తాగాడు. అక్కడి గట్టుపై పడి వున్న అతనిని దారిన వస్తున్నవారు చూసి అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. కాగా, అప్పుల బాధతో పాటు ఇటీవల పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చే నిమిత్తం విష్ణుమూర్తికి చెందిన పశువుల పాకను అధికారులు తొలగించడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడని స్థానికులు చెబుతున్నారు.

▸▸ కృష్ణాజిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్ల గ్రామానికి చెందిన శ్రీనివాసరావు(45) ఈ ఏడాది పది ఎకరాలు కౌలుకు తీసుకుని మిర్చి సాగు చేసి తీవ్ర నష్టాల పాలయ్యాడు. వ్యవసాయం కోసం చేసిన అప్పులు మొత్తం రూ.15లక్షలు అయ్యాయని కుటుంబసభ్యులు తెలిపారు. సోమవారం శ్రీనివాసరావు తన పొలంలోనే పురుగుమందు విజయవాడ తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు.

▸▸ గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం అన్నవరం గ్రామానికి చెందిన పిన్నింటి హరిబాబు(43) తనకున్న మూడు ఎకరాలతో పాటు 13 ఎకరాలు కౌలుకు తీసుకొని మిర్చి, పత్తి, శనగ పంటలను సాగు చేశాడు. పత్తిలో తీవ్ర నష్టం వచ్చి రూ. 6 లక్షలు అప్పులు పాలయ్యాడు. సోమవారం రాత్రి 12 గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై పొలానికి వెళ్లి పురుగుమందు తాగాడు.

Housing and Urban Development Corporation Limited
(A Govt. of India Enterprise)
Regional Office: 36-14-1, Veeramachaneni Complex, Jammichettu Centre, Mogalrajapuram, Vijayawada- 520010
Telephone Nos: 0866-2493306, 2493307
Fax No.0866-2493308, E-mail: vro@hudco.org

HUDCO Niwas Home Loans

HUDCO now offers interest rates as low as **8.35%** with additional benefit of Rs.**2.67 Lakhs** Govt. of India subsidy on housing loans with waiver of Administrative fee on the occasion of **HUDCO's Golden Jubilee Year Celebrations**. Hurry grab the opportunity as Offer is valid for limited period only. For details Contact : **0866-2493306, 2493307, 9000905553.**

GOVERNMENT OF ANDHRA PRADESH
MUNICIPAL ADMINISTRATION DEPARTMENT
MACHILIPATNAM MUNICIPAL CORPORATION
'e'- PROCUREMENT NOTICE

Tender Notice No's	Item No's	Name of the Work	E.C.V. Rs. In Lakhs
15/MMC/MGF/14th FC/2019-20	6 Works	DIK9 Pumping Mains Errection of Exiting New Pump Sets, Digital Repeater Station & Drivers for water tankers, filters, Electricans, Helpers and Mazdoors on contract basis.	2,27,32,125/-

1) Bid document download starting date : 04-02-2020 06:00 PM
2) Bid document download End Date : 12-02-2020 03:00 PM
3) Last Date & Time for Receipt of Bids : 12-02-2020 03:30 PM
4) Techinical Bid opening date : 12-02-2020 04:00 PM

name and address : Municipal Commissioner, Machilipatnam Municipal Corporation Pin Code No : 521 001 Fax : 08672-222856, Further Details can be seen @ 'e'-procurement market place **www.eprocurement.gov.in**

Sd/- **(S.Sivarama Krishna)**
Municipal Commissioner
Machilipatnam Municipal Corporation

APECET-2020
Conducted on behalf of APSCHE by
JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY ANANTAPUR
ANANTHAPURAMU-515 002

NOTIFICATION

Applications are invited for admission into 2nd year level Lateral Entry into Engineering/Pharmacy Courses for Diploma holders of Engineering & Technology/ Pharmacy and B.Sc. (Mathematics) Degree holders for the academic year 2020-21. Eligible candidates can submit their applications through online mode only, by paying the application registration and processing fee of **Rs. 550/-** through payment gateway. The detailed information regarding eligibility, syllabus and model Quetstion Paper, Mock Test, related instructions and procedure for Online Submission of Applications are available on the website **https://sche.ap.gov.in/ecet**

Date of Entrance Test	Commencement of Online submission of Applications	Last date for submission of Online Applications
30.04.2020 (Thursday) 10.00 AM to 1.00 PM	05.03.2020 (Thursday) from 10.00 AM	02.04.2020 (Thursday) without late fee

*** Last date for filling online Application with late fee of Rs. 1000/- till 09.04.2020**

Ananthapuramu
03.03.2020

Sd/- CONVENER
AP ECET-2020

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
D.No. 31-31-21, Narayana Bhavanam,
Saibaba Street, Dabagardens, Visakhapatnam - 530020

O.A. No. 1049 of 2019

Between:
STATE BANK OF INDIA,
Stressed Assets Recovery Branch (SARB), Visakhapatnam ... **Applicant**
And:
M/s. Ravi Steels and Others ....**Defendants**
To

D3	**Sri. Basa Srinivasa, Prasad S/o. Sri. Venkata Krishna Rao,** Hindu, aged 46 years, H. No. 32-15- 61, Opp. Erra Meda, Nimmathota Centre, Mogalrajapuram, Vijayawada – 520 010

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

1) Whereas the applicant has instituted an application under Sec 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you for recovery of sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file counter before this Tribunal at **10.30 am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **23.03.2020** to answer the claim. **2)** You are directed to collect OA copy on your appearance before the Tribunal. **3)** If you intended to file any documents, you may file the same with a list along with the written statement. **4)** You should file your registered address and a memo of appearance when you enter appearance before the tribunal either in person or by a Pleader /Advocate duly instructed. **5)** Take notice that in default of your appearance on the day mentioned herein before the proceedings will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this 28th February, 2020, At Visakhapatnam

Signature of the Officer,
Authorized to Issue Summons,
Debts Recovery Tribunal, Visakhapatnam

Engineering
Management
Health Sciences
Sciences
Pharmacy
Architecture
Law
Humanities
Medical Sciences
Nursing

Every engineering course teaches you to apply the latest tools and technology to develop solutions.
Here's a curriculum that strengthens your values and empowers you to make a real impact through them.

APPLY FOR GAT NOW!

8880884000
www.gitam.edu

#1 Category Graded Autonomy by UGC | NAAC A+ Grade

VISAKHAPATNAM
HYDERABAD
BENGALURU

GITAM
(DEEMED TO BE UNIVERSITY)

AEROSPACE | BIO-TECHNOLOGY AI & Machine Learning | **CIVIL** AI & Machine Learning | **CSE** AI & Machine Learning, Cyber Security, Data Sciences, IoT | **COMPUTER SCIENCE & BUSINESS SYSTEMS** **ECE** AI & Machine Learning, IoT, Medical Electronics, VLSI Design | **EEE** Robotics & Automation **MECHANICAL** AI & Machine Learning, Electric & Hybrid Vehicles, Smart Manufacturing

"ఈ పాలసీలో, పెట్టుబడి పోర్ట్‌ఫోలియోలో పెట్టుబడి రిస్క్‌ను పాలసీ హోల్డరు భరించవలసి ఉంటుంది"

Sabse Pehle Life Insurance

అన్‌లైన్‌లో కూడా లభించును

ఒక SIIP - రెండు ప్రయోజనాలు

పొదుపూ ఉంది : రక్షణా ఉంది

LIC's SIIP

Plan No: 852 UIN 512L334V01

యూనిట్ లింక్డ్, నాన్ పార్టిసిపేటింగ్, వ్యక్తిగత జీవిత బీమా ప్లాన్

ఎంపికకు స్వేచ్ఛ :

పొదుపు మొత్తం :
మీ పొదుపు నెలవారీగా రూ. 4,000/- లేదా సంవత్సరం వారీగా రూ. 40000/- నుంచి ప్రారంభించవచ్చును మరియు మీ విస్తృత జీవిత లక్ష్యాల కోసం అధిక మొత్తంలో పొదుపు చేయవచ్చు.

4 ఫండ్ ఆప్షన్స్ :
బాండ్, సెక్యూర్డ్, బ్యాలన్స్‌డ్ మరియు గ్రోత్ ఫండ్స్ నుంచి ఎంపిక చేసుకోవచ్చును.

రుసుములు లేకుండా మార్చుకోండి :
గరిష్టంగా రాబదులు పొందేందుకు సంవత్సరంలో ఎలాంటి రుసుములు లేకుండా నాలుగు సార్లు ఫండ్ ఆప్షన్స్ మధ్య మీ సొమ్మును మార్చుకోవచ్చును.

మీకు అవసరమైనప్పుడు ఉపసంహరించుకోండి :
5 సంవత్సరాల తర్వాత నుంచి మీరు పాక్షికంగా ఉపసంహరించుకోవచ్చును.*

పాలసీ ప్రయోజనాలు :
- **లైఫ్ రిస్క్ కవర్ లభించును**
- **గ్యారంటీడ్ అడిషన్స్ :** యూనిట్ ఫండ్ విలువకు అదనంగా హామీగల అదనపు చేర్పులను పొందండి.*
- **పాలసీ పరిపక్వత :** యూనిట్‌ఫండ్ విలువ.

అర్హత నిబంధనలు :

ప్రవేశానికి వయసు :
కనీస వయసు : 90 రోజులు
గరిష్ట వయసు : 65 సంవత్సరాలు
పరిపక్వత వయసు :
కనీస వయసు : 18 సంవత్సరాలు
గరిష్ట వయసు : 85 సంవత్సరాలు
పాలసీ కాలవ్యవధి : 10-25 సంవత్సరాలు

56767474కు మీ నగరం పేరును ఎస్ఎంఎస్ చేయండి
Call Centre Services (022) 6827 6827 | Download LIC Mobile App "MyLIC"
or visit www.licindia.in Follow us : LIC India Forever

* షరతులు వర్తిస్తాయి, వివరాల కోసం మీ ఏజెంట్/సమీప ఎల్ఐసి శాఖను సంప్రదించండి.

నకిలీ ఫోన్ కాల్స్ మరియు కల్పిత / మోసపూరిత అవకాశాల జాగ్రత్తగా ఉండండి
ఇన్సూరెన్స్ పాలసీల విక్రయం, బోనస్ ప్రకటన లేదా ప్రీమియంలలో పెట్టుబడులపై కార్యకలాపాలలో ఖరారైనవి ప్రమేయం కలిగి ఉండవు. అట్టి ఫోన్ కాల్స్ అందుకుంటున్న ప్రజలు పోలీసులకు ఫిర్యాదు చేయవలసిందిగా కోరబడుతున్నారు.
యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్రొడక్ట్స్ కాలవ్యవధి మొదలై ఐదు సంవత్సరాల కాలంలో ఎలాంటి లిక్విడిటీని అందుకోవడం. పాలసీ పోర్టుఫోలియో ఐదవ సంవత్సరం పూర్తి అయ్యేవరకు పూర్తిగా లేదా పాక్షికంగా యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్రొడక్ట్స్‌లో పెట్టుబడి చేయలేదు / పెట్టుబడి పెట్టిన సొమ్మును తిరిగి తీసుకోలేరు.

రిస్క్ కారణాలు, నియమ నిబంధనల కోసం అమ్మకం పూర్తి అయ్యే ముందు జాగ్రత్తగా సేల్స్ బ్రోచర్ చదువుకోండి

LIC భారతీయ జీవిత బీమా నిగమ LIFE INSURANCE CORPORATION OF INDIA

IRDAI Regn No.: 512

ప్రతీ క్షణం మీకు తోడుగా

"ఈ పాలసీలో, పెట్టుబడి పోర్ట్‌ఫోలియోలో పెట్టుబడి రిస్క్‌ను పాలసీ హోల్డరు భరించవలసి ఉంటుంది"

Sabse Pehle Life Insurance

ఒకసారి పొదుపు చేయండి... మీ జీవిత లక్ష్యాలను నెరవేర్చుకోండి

Plan No: 849 UIN:512L317V01

యూనిట్ లింక్డ్, నాన్ పార్టిసిపేటింగ్, సింగిల్ ప్రీమియం, వ్యక్తిగత జీవిత బీమా ప్లాన్

ఎంపికకు స్వేచ్ఛ :

- **పొదుపు మొత్తం :**
  మీరు అతి తక్కువ మొత్తం రూ. 1 లక్ష లేదా ఏదేని విస్తృత జీవిత లక్ష్యాల కోసం అధిక మొత్తాన్ని ఏక మొత్తంగా పెట్టుబడి పెట్టవచ్చును.
- **4 ఫండ్ ఆప్షన్స్**
  మీరు 4 ఫండ్ ఆప్షన్స్ - బాండ్, సెక్యూర్డ్, బ్యాలన్స్‌డ్ మరియు గ్రోత్ నుంచి ఎంపిక చేసుకోవచ్చును.
- **రుసుములు లేకుండా మార్చుకోవచ్చును**
  గరిష్టంగా రాబదులు పొందేందుకు సంవత్సరంలో ఎలాంటి రుసుములు లేకుండా నాలుగు సార్లు ఫండ్ ఆప్షన్స్ మధ్య మీరు మీ సొమ్మును మార్చుకోవచ్చును.
- **మీకు అవసరమైనప్పుడు ఉపసంహరించుకోండి**
  5 సంవత్సరాల తర్వాత నుంచి పాక్షికంగా ఉపసంహరించుకోవచ్చును.*
- **లైఫ్ కవర్ ఆప్షన్స్**
  చెల్లించిన ప్రీమియంకు 1.25 రెట్లు లేదా 10 రెట్ల లైఫ్ కవర్ ఎంపిక చేసుకోవచ్చును.

పాలసీ ప్రయోజనాలు :
- **గ్యారంటీడ్ అడిషన్స్**
  యూనిట్ ఫండ్ విలువకు అదనంగా హామీగల అదనపు చేర్పులను పొందండి.*
- **పాలసీ పరిపక్వత :** యూనిట్‌ఫండ్ విలువ.

అర్హత నిబంధనలు
- **ప్రవేశానికి వయసు**
  కనీస వయసు : 90 రోజులు
  గరిష్ట వయసు : 35 సంవత్సరాలు / 70 సంవత్సరాలు (ఎంపిక చేసుకున్న లైఫ్ కవర్ ప్రకారం)
- **పరిపక్వత వయసు :**
  కనీస వయసు : 18 సంవత్సరాలు
  గరిష్ట వయసు : 50 సంవత్సరాలు / 85 సంవత్సరాలు (ఎంపిక చేసుకున్న లైఫ్ కవర్ ప్రకారం)
- **పాలసీ కాలవ్యవధి :** 10-25 సంవత్సరాలు

* షరతులు వర్తిస్తాయి, వివరాల కోసం మీ ఏజెంట్/సమీప ఎల్ఐసి శాఖను సంప్రదించండి.

56767474కు మీ నగరం పేరును ఎస్ఎంఎస్ చేయండి
Call Centre Services (022) 6827 6827 | Download LIC Mobile App "MyLIC"
or visit www.licindia.in Follow us : LIC India Forever

యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్రొడక్ట్స్ కాలవ్యవధి మొదలై ఐదు సంవత్సరాల కాలంలో ఎలాంటి లిక్విడిటీని అందుకోవడం. పాలసీ పోర్టుఫోలియో ఐదవ సంవత్సరం పూర్తి అయ్యేవరకు పూర్తిగా లేదా పాక్షికంగా యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్రొడక్ట్స్‌లో పెట్టుబడి చేయలేదు / పెట్టుబడి పెట్టిన సొమ్మును తిరిగి తీసుకోలేరు.

రిస్క్ కారణాలు, నియమ నిబంధనల కోసం అమ్మకం పూర్తి అయ్యే ముందు జాగ్రత్తగా సేల్స్ బ్రోచర్ చదువుకోండి

నకిలీ ఫోన్ కాల్స్ మరియు కల్పిత / మోసపూరిత అవకాశాల జాగ్రత్తగా ఉండండి
ఇన్సూరెన్స్ పాలసీల విక్రయం, బోనస్ ప్రకటన లేదా ప్రీమియంలలో పెట్టుబడులపై కార్యకలాపాలలో ఖరారైనవి ప్రమేయం కలిగి ఉండవు. అట్టి ఫోన్ కాల్స్ అందుకుంటున్న ప్రజలు పోలీసులకు ఫిర్యాదు చేయవలసిందిగా కోరబడుతున్నారు.

LIC భారతీయ జీవిత బీమా నిగమ LIFE INSURANCE CORPORATION OF INDIA

IRDAI Regn No.: 512

ప్రతీ క్షణం మీకు తోడుగా

కరోనాపై పోరు

ఢిల్లీ, హైదరాబాద్ నగరాల్లో రెండు పాజిటివ్ కేసులు గుర్తించడంతో దేశంలో కరోనా కలకలం ఒక్కసారిగా హెచ్చి, వైరస్ కేసులు ఆరుకు పెరిగాయి. వైరల్ తీవ్రత ఉన్న ఆరుగురిని ఆగ్రాలో గుర్తించినట్టు కూడా వార్తలు వచ్చాయి. కరోనా నిర్ధారణ కాగానే సదరు వ్యక్తులతో కలసి ప్రయాణించినవారినీ, నివసించినవారినీ వెతికిపట్టుకొని పరీక్షించే కృషి బలంగా జరుగుతున్నది. అన్ని విమానాశ్రయాల్లోనూ పరీక్షలు సాగుతున్నాయి. ఢిల్లీ, తెలంగాణ ప్రభుత్వాలు ప్రత్యేక వార్డులను, ఆసుపత్రులను పెద్ద సంఖ్యలో సిద్ధం చేస్తున్నాయి. భారత ప్రభుత్వం పలు దేశాలకు ఈ– వీసా సదుపాయాన్ని రద్దుచేయడం ద్వారా వైరస్ ప్రవేశాన్ని నిరోధించేందుకు ప్రయత్నిస్తున్నది. కేంద్ర, రాష్ట్రాల మధ్య చక్కని సమన్వయం, సహకారంతో కరోనాపై బలంగా పోరాడుతున్నామని ప్రధాని నరేంద్రమోదీ హామీ ఇస్తున్నారు. ఆయన అన్నట్టుగా భయంతో వొణికిపోవాల్సిందేమీ లేదు కానీ, నిర్లక్ష్యానికి తావులేని రీతిలో జాగ్రత్తలు పాటించాల్సిన బాధ్యత పౌరులపై ఉన్న మాట నిజం.

చైనా ఎంతోకాలం దాచిన పాపం ఇది. ఇప్పుడా వైరస్ డెబ్బయ్ దేశాలకు విస్తరించింది. ఇరాన్‌లో కరోనా మరణాలు ఎనభైకు చేరాయి. నాలుగున్నరవేల కేసులు నమోదు కావడంతో దక్షిణ కొరియా వైరస్‌పై యుద్ధాన్ని ప్రకటించింది. చైనాలో ఉధృతం తగ్గుముఖం పట్టినప్పటికీ స్వల్పసంఖ్యలోనైనా కొత్త కేసులు నమోదవుతూనే ఉన్నాయి. ఔషధాలు, వ్యాక్సిన్ల అన్వేషణలు ఒకపక్క జరుగుతూంటే, నియంత్రణ తప్ప నివారణకు వీల్లేని స్థితిలో ప్రపంచమంతా దానిపై పోరాడుతున్నది. ప్రపంచ ఆరోగ్యసంస్థ, ఐక్యరాజ్యసమితి వంటివి వైద్యసంస్థలు, పౌరులు విధిగా పాటించాల్సిన నియమాలను తెలియచెబుతున్నాయి. ఉపశమన యత్నాలు సాగుతున్నప్పటికీ, కరోనా సృష్టిస్తున్న ప్రతికూల ప్రభావాలతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమై, విపణులన్నీ వొణికిపోతున్నాయి. పద్నాలుగు రోజులకు గానీ రోగలక్షణాలు బయటకు తెలియకపోవడం ఈ వైరస్‌పట్ల మరింత ఆందోళన పెంచుతున్నాయి. జ్వరం, దగ్గు, ఊపిరి తీసుకోలేకపోవడం ఇత్యాది లక్షణాలు కనిపించేలోగానే వైరస్ సోకిన వ్యక్తి దానిని ఇతరులకు వ్యాపింపచేసే అవకాశాలు అధికం. అందువల్లనే, విదేశాలకు పోయి వచ్చినవారు, వైరస్ సోకే అవకాశాలున్న వ్యక్తులతో కలసి ఉన్నవారు తమకు తాముగా పరీక్షలకు సిద్ధపడటం మంచిదని వైద్యులు హితవు చెబుతున్నారు. తమకు తెలియకుండానే వైరస్‌ను వ్యాపింపచేయగలిగే ఈ పరిస్థితులను దాటాలంటే పౌరులు స్వచ్ఛందంగా సహకరించడం ఒక్కటే మార్గం. వైరస్ గురించి అర్థంలేని భయాలు, ఆందోళనలు వ్యాపించకుండా చూసే పేరిట వైద్యసిబ్బందిమీద ఆరోగ్యమంత్రిత్వ శాఖలు ఆంక్షలు విధించినట్టు వార్తలు వెలువడుతున్నాయి. ప్రభుత్వాల దృష్టిలో ఇది సరైన చర్య కావచ్చునేమో కానీ, పరిమితిని మించిన దాపరికం ప్రమాదకరమైనది. అది మరిన్ని అనుమానాలకు, దుష్ప్రచారాలకు తావిస్తుంది. ఉన్నది ఉన్నట్టుగా చెప్పడం, ప్రజలను సమాయత్తం చేయడం వైరస్ వ్యాప్తి నిరోధానికి అవశ్యం.

రోగాలపై పోరాటాలు ప్రజల భాగస్వామ్యం లేనిదే విజయవంతం కావు. ఆదిలో నిజాన్ని దాచినా అనంతర కాలంలో చైనా ఏకంగా నగరాలనే మూసివేసి ఎంత కఠినంగా వ్యవహరించిందో తెలియందేమీ కాదు. కరోనా కట్టడి సాధ్యం కావాలంటే ప్రభుత్వాలు పారదర్శకంగా ఉంటూ నిస్సంకోచంగా వ్యవహరించాల్సిందే. చైనా నుంచి కరోనా ప్రమాద సంకేతాలు వెలువడి దాదాపు రెండు నెలలు కావస్తున్న తరుణంలో, ఇప్పుడు మనదేశం యుద్ధసన్నాహాలు ఆరంభించడమే నిరాశ కలిగిస్తున్నది. ఇప్పటికే పెద్ద సంఖ్యలో పరీక్షా కేంద్రాలు, ప్రత్యేక పడకలు, ఆసుపత్రులు, క్వారంటైన్ ఏర్పాట్లు సిద్ధం చేసుకొని ఉంటే బాగుండేది. వైద్య సిబ్బందికి శిక్షణ నివ్వడం, వారికి తగిన సంఖ్యలో రక్షణ కవచాలు ఏర్పాటు చేయడం జరిగిపోయుంటే బాగుండేది. ప్రజలకు జాగ్రత్తలు, నియమాలు తెలియచెప్పడంతో పాటు వారికి అవసరమైన హ్యాండ్‌వాష్‌లు, మాస్కులు డిమాండ్‌కు సరిపడా పెద్ద సంఖ్యలో అందుబాటులో ఉంచితే బాగుండేది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చక్కని సమన్వయంతో, సయోధ్యతో అంతకుమించి వేగవంతమైన ప్రతిస్పందనతో వైరస్‌పై పోరాటంలో విజయం సాధించాలని ఆశిద్దాం.

పార్లమెంటరీ సభ్యతలకు గ్రహణం

ఇండియాగేట్

■ ఎ. కృష్ణారావు

గత రెండు రోజులుగా జరుగుతున్న పార్లమెంట్ రెండవ విడత బడ్జెట్ సమావేశాలు చూస్తుంటే దేశంలో పార్లమెంటరీ తరహా ప్రజాస్వామ్యంపైనే ఒక రకమైన విరక్తి కలుగుతోంది. కొన్ని రాష్ట్రాల అసెంబ్లీల్లో జరిగిన దానికన్నా ఘోరమైన దృశ్యాలు లోక్‌సభలో కనిపిస్తున్నాయి. కాంగ్రెస్, బిజెపి సభ్యులు ఒకర్నొకరు తోసుకున్నారు. తనపై భౌతిక దాడి జరిగిందని కాంగ్రెస్‌కు చెందిన దళిత మహిళా ఎంపి స్పీకర్ ఓం బిర్లాకు ఫిర్యాదు చేశారు. ప్రతిపక్ష సభ్యులు నల్లటి బ్యానర్లతో స్పీకర్ పోడియం వద్దకు దూసుకువచ్చి హోంమంత్రి అమిత్ షా రాజీనామాకు డిమాండ్ చేశారు. 'అమిత్ షా ముర్దాబాద్' అని నినాదాలు చేశారు. మరో వైపు బిజెపి సభ్యులు కూడా నినాదాలు చేయడం మొదలుపెట్టారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కానీ, రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్యనాయుడు కానీ సభలో పరిస్థితిని అదుపుచేయలేని నిస్సహాయ స్థితిలో పడ్డారు. 'ఇలాంటి పరిస్థితుల్లో నేనుసభను నడపలేను. మిమ్మల్నిసభ జరిగినంతకాలం సస్పెండ్ చేస్తా' అని ఓం బిర్లా హెచ్చరించాల్సి వచ్చింది.

సభాధ్యక్షులు పార్లమెంట్ ఉభయ సభలను నిర్వహించలేని పరిస్థితి ఎందుకు వచ్చింది? గత కొద్ది రోజుల క్రితం దేశ రాజధాని ఢిల్లీలో మత కల్లోలాల వల్ల భయానక వాతావరణం ఏర్పడి 45 మందికి పైగా మరణించారు. ఆ తర్వాత పార్లమెంట్ సమావేశాలు జరిగినప్పుడు ప్రభుత్వం ఎలాంటి వైఖరి అవలంబించాలి? సాధారణంగా అయితే మొదటి రోజే పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రధానమంత్రి లేదా హోంమంత్రి అల్లర్లపై అధికారిక ప్రకటన చేయాలి. ఆ తర్వాత మతకల్లోలాలను ఖండిస్తూ శాంతి స్థాపనకోసం పార్లమెంట్‌లో తీర్మానం ఆమోదింపజేయాలి. జరిగిన అల్లర్లకు సంబంధించి పార్లమెంట్‌లో చర్చకు అనుమతించాలి. కాని గత రెండు రోజులూ ప్రధానమంత్రి, హోంమంత్రి ఉభయ సభల్లో ఎక్కడా కనిపించలేదు. తమ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో వారు పాల్గొన్నారు కాని సభల్లో ప్రవేశించి జరుగుతున్న గందరగోళాన్ని నివారించేందుకు యత్నించలేదు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషికి కూడా తమ అగ్రనేతలు ఇద్దరూ ఏం ఆలోచిస్తున్నారో తెలియదు. ఎంతసేపూ ఆయన ప్రతిపక్షాలను నిందించడం, 1984 అల్లర్లను ప్రస్తావించడంతోనే సరిపెట్టుకున్నారు. కేంద్ర మంత్రులకు కూడా ఒక లైన్ అంటూ అగ్రనేతలు ఇచ్చినట్లు కనపడడం లేదు. సెంట్రల్ హాలులో కనపడ్డ ఒకరిద్దరు బిజెపి ఎంపీలు కూడా ప్రధానమంత్రి సభకు వచ్చి ప్రకటన చేస్తే బాగుండేది కదా అన్న అభిప్రాయాన్నే వ్యక్తం చేశారు.

ఇంతకీ మోదీ, అమిత్ షా ఏమి ఆలోచిస్తున్నారు? సభలో గందరగోళం ఏర్పడి సభ్యులు కొట్టుకోవాలనే భావిస్తున్నారా? నిజానికి హోంమంత్రి అమిత్ షా సభను ఎదుర్కొనే పరిస్థితిలో ఉన్నట్లు కనపడడం లేదు. ఢిల్లీ అల్లర్లకు ఆయనే బాధ్యుడని, ఆయన రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న తరుణంలో సభ విశ్వాసాన్ని ఆయన ఏవిధంగా చూరగొనగలరు? నిజానికి హోంమంత్రి అమిత్ షా అల్లర్లు జరిగిన ప్రాంతాల్లో ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని కూడా భావించినట్లు కనపడడం లేదు. గతంలో ఇలాంటి అల్లర్లు జరిగినప్పుడు హోంమంత్రి ఆ ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు విశ్వాసం కల్పించేవారు. కాని ఢిల్లీలో హింసాకాండ జరిగిన ఈశాన్య ప్రాంతాల్లో పర్యటించి అక్కడి ప్రజలతో మాట్లాడే సాహసం అమిత్ షా చేయలేకపోయారు. అదే సమయంలో బెంగాల్, ఒడిషాలో పర్యటించి పౌరసత్వ చట్టం కొనసాగించి తీరతామని ప్రకటించారు. విచిత్రమేమంటే జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌ను అల్లర్ల జరిగిన ప్రాంతాలకు పంపడం. తానేదో ప్రజా నాయకుడన్నట్లుగా పర్యటించిన అజిత్ దోవల్ రంగ ప్రవేశం చేసిన తర్వాతే అక్కడి పరిస్థితులు కొంత మెరుగుపడ్డాయి. అల్లర్ల సమయంలో ఏక పక్షంగా వ్యవహరించి, హింసాకాండకు ప్రేక్షకులుగా వ్యవహరించారని, కొన్ని చోట్ల తామే జనాన్ని చితకబాదారని పేరు తెచ్చుకున్న ఢిల్లీ పోలీసులు ఇప్పుడు ఆ ప్రాంతంలో సిబిఎస్ఇ పరీక్షలు రాస్తున్న విద్యార్థినులకు పుష్పగుచ్ఛాలు ఇస్తూ శాంతి ప్రవచనాలు చెబుతున్నారు. అల్లర్లకు సంబంధించి పుకార్లు వ్యాపించకుండా హెల్ప్ లైన్ నంబర్లు ఏర్పాటు చేశారు. అల్లర్ల సమయంలో ఢిల్లీ పోలీసులకు ఆదేశాలు ఇచ్చింది ఎవరు? ఇప్పుడెవరు ఆదేశాలు ఇస్తున్నారు?

దేశంలో ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే రాజకీయాల్లో అధికార ప్రతిపక్షాలు పరస్పర శత్రుత్వ వైఖరిని ప్రదర్శిస్తున్నట్లు కనపడుతోంది. అధికారంలో ఉన్న వారికి ఉండాల్సిన ఒక విశాలమైన, ఉదారవాదంతో కూడిన దృక్పథం అవలంబించాలన్న ఆలోచన అధికారపక్షానికి ఉన్నట్లు కనపడడం లేదు. దీని వల్ల ప్రతిపక్షంలో ఉన్నవారు కూడా అంతే విధంగా శత్రుత్వ వైఖరితో వ్యవహరిస్తున్నారు. ఎన్నికలు జరగడానికి ఇంకా నాలుగున్నర సంవత్సరాల సమయం ఉన్నప్పటికీ కనపడితేనే కొట్టుకునేవిధంగా ఇరువర్గాలూ వ్యవహరిస్తున్నాయి. పివి నరసింహారావు హయాంలో కశ్మీర్‌లో మానవ హక్కుల ఉల్లంఘనపై ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిషన్‌లో జరిగిన సమావేశానికి భారత్ తరపున వాదించేందుకు బిజెపి నేత అటల్ బిహారీ వాజపేయిని పంపారు. కాని ఇప్పుడే అంతర్జాతీయ వేదికలలోనైనా కశ్మీర్ సమస్యపై చర్చ జరిగితే మన తరపున వాదించేందుకు నరేంద్రమోదీ ఏ ప్రతిపక్ష నేత నైనా పంపగలరా? ఎందుకు ఆయన దేశాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలపై ప్రతిపక్షాన్ని విశ్వాసంలోకి తీసుకోలేకపోతున్నారు? పాకిస్థాన్‌ను ఓడించి 1971లో బంగ్లాదేశ్‌ను ఏర్పర్చినప్పుడు వాజపేయి కాంగ్రెస్ ప్రధానమంత్రి ఇందిరాగాంధీని 'అపరదుర్గా' అభివర్ణించారు. ఇప్పుడు ప్రతిపక్షనేతల్లో ఎవరైనా నరేంద్ర మోదీని, ఆయన చేస్తున్న సాహస కృత్యాలకు అభినందించే అవకాశం ఉన్నదా?

> దేశంలో ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే రాజకీయాల్లో అధికార, ప్రతిపక్షాలు పరస్పర శత్రుత్వ వైఖరిని ప్రదర్శిస్తున్నట్లు కనపడుతోంది. అధికారంలో ఉన్న వారికి ఉండాల్సిన ఒక విశాలమైన, ఉదారవాదంతో కూడిన దృక్పథం అవలంబించాలన్న ఆలోచన అధికారపక్షానికి ఉన్నట్లు కనపడడం లేదు. దీని వల్ల ప్రతిపక్షంలో ఉన్నవారు కూడా అంతే శత్రుత్వ వైఖరితో వ్యవహరిస్తున్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉండాల్సిన ఆరోగ్యకరమైన లక్షణాలన్నీ హరించుకుని పోయే విధంగా ఇవాళ ప్రభుత్వాలు, ప్రతిపక్షాలూ వ్యవహరిస్తున్నాయి. ప్రతిపక్షాలను శత్రువులుగా భావించకూడదని, రాజకీయ ప్రత్యర్థులుగానే భావించాలని గతంలో లాల్ కృష్ణ ఆడ్వాణీ సైతం చెప్పారు. కాని ఇవాళ ఇరువురూ పరస్పర శత్రువులుగా, ఒకర్నొకరు అంతం చేసుకునేందుకు పోటీ పడుతున్న వారిగా వ్యవహరిస్తున్నారు.

ప్రజాస్వామ్యంలో పటిష్ఠమైన ప్రతిపక్షం, పత్రికా స్వేచ్ఛ, స్వతంత్ర న్యాయ వ్యవస్థ ప్రధాన లక్షణాలు. కాని ఈ మూడూ ఇవాళ మృగ్యమవుతున్న పరిణామాలు కనిపిస్తున్నాయి. ఢిల్లీ అల్లర్లపై పోలీసులు వ్యవహరించిన తీరుకు తీవ్ర ఆగ్రహం వ్యక్తపరిచిన హైకోర్టు జస్టిస్ మురళీధరన్‌ను రాత్రికి రాత్రి బదిలీ చేసే ఉత్తర్వులు వచ్చాయి. నిజానికి ఆయనను బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం ఇదివరకే నిర్ణయించినప్పటికీ ఆయనకు సాధారణంగా ఇచ్చే 14 రోజుల వ్యవధి కూడా ఇవ్వకుండా ఆగమేఘాలపై బదిలీ చేశారని వ్యాఖ్యానాలు వచ్చాయి. ఇలాంటి అసాధారణ ఉత్తర్వులను ఎన్నడూ చూడలేదని సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వ్యాఖ్యానించారు. జస్టిస్ మురళీధరన్ స్థానంలో మరునాడు అదే కేసును విచారించిన ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డిఎన్ పాటిల్, జస్టిస్ హరిశంకర్ అంతకు ముందు బెంచ్ జారీ చేసిన ఆదేశాలను ఏ మాత్రం పట్టించుకోలేదు సరికదా అత్యవసరంగా విచారించాల్సిన అంశంగా కూడా భావించలేదు. అందువల్ల జస్టిస్ మురళీధరన్ బదిలీ రాజకీయ వర్గాల్లోనే కాదు, న్యాయ వర్గాల్లో కూడా చర్చనీయాంశమైంది. ఇటీవలి కాలంలో సుప్రీం కోర్టు కొలీజియం చేస్తున్న బదిలీలు కూడా ప్రశ్నార్థకమవుతున్నాయి.

దేశంలో అన్ని వ్యవస్థలూ బలహీనమవుతున్నాయని వ్యాఖ్యానాలు వినపడుతున్న తరుణంలో పార్లమెంటరీ వ్యవస్థ కూడా మరింత బలహీనపడుతున్నదని గత రెండురోజులుగా జరుగుతున్న పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. లేకపోతే మొదటి రోజే చర్చ సజావుగా జరిగేందుకు ప్రభుత్వాధినేతలు తగిన వాతావరణం ఏర్పర్చేవారు. తద్వారా ప్రతిపక్షాలు వెల్ లోకి దూసుకురావడం, సభలో గందరగోళం సృష్టించడం తప్ప తమకు గత్యంతరం లేనట్లు వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ లోక్‌సభా నేత అధీర్ రంజన్ చౌదరి సైతం స్పీకర్ పోడియం వద్దకు దూసుకు వెళ్లడాన్ని ఏమనుకోవాలి? ప్రతిపక్షాన్ని ప్రభుత్వాలు విస్మరించడం చరిత్రలో ఇది కొత్త కాదు. ప్రజాస్వామ్యయుతంగానే రాజ్యాంగాన్ని నియంతృత్వ పరికరంగా మార్చిన ఘట్టాలు హిట్లర్ సమయంలోనూ, ఇందిరా గాంధీ కాలంలోనూ కనిపించాయి. 'మెజారిటీ ప్రజల అధికారం సార్వభౌమికం, అత్యున్నతం అయిన చోట ఆ మెజారిటీ చట్టాలు చేసి ఏది తప్పో, ఏది సరైనదో నిర్ణయిస్తుంది. ఈ సిద్ధాంతం ఆచరణలోనూ, తార్కికంగానూ నియంతృత్వ రాజ్యానికి దారితీస్తుంది. సైనిక బలంతో కాక ప్రజాసమూహంతో వచ్చే ఆధునిక నియంతృత్వ విధానానికి దోహదం చేస్తుంది. ఇది పైకి ప్రజాస్వామికంగా కనిపించే నియంతృత్వం..' అని ఆడ్వాణీ తన ఆత్మకథ 'నా దేశం నా జీవితం'లో రాసుకున్నారు. హిట్లర్‌కు ప్రతిపక్షంతో పనిలేదని, ఇందిరాగాంధీకి కూడా అంతేనని ఆయన అన్నారు. మెజారిటీ ప్రజల ఆకాంక్షలను భగ్నం చేస్తున్న మైనారిటీ పార్టీలుగా ఇందిర ప్రతిపక్షాలను నిరంతరం అభివర్ణించారని ఆడ్వాణీ విమర్శించారు. ఇప్పుడు చరిత్ర పునరావృతమవుతున్నదా?

విచిత్రమేమంటే సభలో సంఖ్యాబలం తక్కువ ఉండడం వల్ల ప్రతిపక్షం నిర్మాణాత్మక పాత్ర వహించే స్థితిలో కనపడడం లేదు. కాంగ్రెస్ పూర్తిగా నాయకత్వ సంక్షోభంలో కూరుకుపోవడంతో తన అస్తిత్వాన్ని నిరూపించుకునేందుకు, సంక్షోభం నుంచి ఇతరుల దృష్టిని మళ్లించేందుకు రకరకాల విన్యాసాలు చేస్తోంది. ఎప్పుడు ఏ దేశంలో ఉంటారో తెలియని రాహుల్ గాంధీ ట్వీట్లు చేయడం ద్వారా తన ఉనికిని ఎక్కువగా ప్రదర్శిస్తున్నారు. 'ప్రతి దేశ చరిత్రలోనూ నాయకులు పరీక్షను ఎదుర్కొనే సమయం వస్తుందని, నిజమైన నాయకుడు ఇవాళ కరోనా వైరస్, ఆర్థిక వ్యవస్థ వంటి తీవ్ర సంక్షోభాల్ని ఎదుర్కోవాలి' అని రాహుల్ గాంధీ తాజాగా ట్వీట్ చేశారు. కాని, కాంగ్రెస్‌లో ఏర్పడిన తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొనగల నాయకత్వ సామర్థ్యం తనకున్నదో లేదో నిరూపించుకోవాల్సిన అవసరం ఏర్పడిందని ఆయన అనుకోవడం లేదా? ఇవాళ సెంట్రల్ హాలులో ఏ కాంగ్రెస్ నాయకుడి ముఖం చూసినా నాయకత్వ సంక్షోభం తాలూకు విషాద మేఘాలు తచ్చాడుతున్నట్లు కనిపిస్తోంది. గాంధీ కుటుంబం నాయకత్వం వహించాలని వారి ఆశీస్సులతో బతికే నేతలు, అధికారులే భావిస్తున్నారని, నిజానికి ఈ కుటుంబ నాయకత్వం సంకెళ్లు తెంచుకుంటే కాని తమ పార్టీకి భవిష్యత్ లేదని సెంట్రల్ హాలులో ఒక మాజీ కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు.

వీధుల్లో ప్రజలు కొట్టుకోవడాన్ని, పార్లమెంట్‌లో సభ్యులు కొట్టుకోవడాన్నీ అనుమతిస్తూ ఒక రకమైన ఘర్షణాయుత వాతావరణాన్ని ఏర్పర్చి దేశ మౌలిక సమస్యల పరిష్కారంలో తమ వైఫల్యంనుంచి దృష్టి మళ్లించాలని అధికార పక్షం అనుకోవడం సహజం. తమ రాష్ట్రంలో భీకరమైన హింసాకాండను కళ్ళ ముందే చూసిన వారికి ఢిల్లీ అల్లర్లు చాలా చిన్న విషయం. ఈ పరిస్థితి ఎటు దారితీస్తుందోనన్న ఆందోళన కూడా వారిలో ఉన్నట్లు కనపడడం లేదు. గతంలో ఇందిరా గాంధీని గద్దెదించడానికి ఒక జయప్రకాశ్ నారాయణ్ వంటి నాయకుడు ఆవిర్భవించి దేశంలో చిన్నాచితకా పక్షాలను ఏకం చేసి ఒక జనతా ఫ్రంట్‌ను ఏర్పరిచారు. ఇప్పుడు ఆ రకంగా దేశంలో వివిధ పార్టీలను ఏకం చేయగలిగిన శక్తి ఎవరికున్నది? 'చరిత్ర పునరావృతమైతే, ఊహించనిది ఎప్పుడూ జరిగితే తన అనుభవం నుంచి నేర్చుకోవడంలో మనిషి ఎంత అసమర్థుడో అర్థమవుతుంది' అని జార్జి బెర్నార్డ్ షా అన్నారు. మన రాజకీయ నాయకులు తమ అసమర్థతను ఎప్పటికప్పుడు నిరూపించుకుంటున్నారు.

(ఆంధ్రజ్యోతి ఢిల్లీ ప్రతినిధి)

జనవాక్యం

రాజ్యసభ కుటుంబాల పరం కారాదు

రాజ్యసభ (పెద్దల సభ) రానురాను రాజకీయ పార్టీల అధినాయకులు, వారి కుటుంబ సభ్యులను పంపే వేదికగా తయారవుతున్నది. కాంగ్రెస్ పార్టీ నుండి సోనియా కూతురు ప్రియాంక గాంధీ, టీఆర్ఎస్ నుండి కేసీఆర్ కుమార్తె కవిత, వైసీపీ నుండి జగన్ చెల్లెలు షర్మిల, ఇతర పార్టీల నుండి కుటుంబ సభ్యులను రాజ్యసభకు పంపుతున్నట్లు వార్తలు వెలువడుతుండడం చూస్తుంటే రాజ్యసభ ఇందుకేనా అన్న ఆవేదన కలుగుతోంది. మేధావులు, వివిధ రంగాల్లో సేవలు చేసిన నిష్ణాతులు, దేశం కోసం తమ సర్వస్వాన్ని ధారపోసిన త్యాగమూర్తులకు పెద్దల సభలో చోటు దక్కేది. వారి సూచనలు సలహాలతో దేశానికి మేలు చేసే నిర్ణయాలు జరిగేవి. ఇప్పుడు కుటుంబ సభ్యులను పంపి దేశానికి, ప్రజలకు ఏ విధమైన సందేశం ఇవ్వదలచు కున్నారో అంతుచిక్కని ప్రశ్నగా ఉంది. ఆర్థిక మాంద్యంతో పాటు సవాలక్ష సమస్యలు వెంటాడుతున్న ప్రస్తుతం తరుణంలో వాటికి పరిష్కారం చూపగలిగే మేధావులను రాజ్యసభకు పంపితే ప్రయోజనం ఉంటుంది. ఆ దిశగా పార్టీలు కార్యాచరణ చేపడితే దేశానికి మేలు చేసినట్టవుతుంది. రాజ్యసభ కుటుంబాల పరం కారాదు.

– యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

విద్యార్థులకు అవగాహన అవసరం

ఓఎంఆర్ పత్రాన్ని ఉపయోగించి పరీక్షలు రాయటం విద్యార్థులకు పదో తరగతి నుంచే ప్రారంభం అవుతుంది. ఈ సంవత్సరం పదో తరగతి పరీక్షల్లో పేపర్ మోడల్ మారటం, బిట్ పేపరు రద్దు అవటం వంటి మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ మార్పుల వల్ల విద్యార్థులు కొంత అయోమయ స్థితిలో ఉన్నారు. ఈ క్రమంలో విద్యార్థులకు మారిన అంశాలపైనే కాకుండా, ఓఎమ్మార్ షీట్‌ను ఉపయోగించటం వంటి వాటిపై అవగాహన తరగతులు నిర్వహించాలి. పాఠశాల స్థాయిలో డమ్మీ షీట్‌తో శిక్షణ ఇవ్వాలి.

– ఉప్పలపు శేషునాథ్, పి. నైనవరం

'తెలుగుదేశం' – మధునాపంతుల

1982లో తెలుగుదేశం పేరిట ఓ ప్రాంతీయ పార్టీ ఆవిర్భావం ఓ సంచలనం. అప్పటికి డీఎంకే, ఏఐడీఎంకేలు మాత్రమే ప్రాంతీయ పార్టీలు. అయితే, ఆ రెండు పార్టీలు ప్రాంతీయం పేరుతో ఏర్పడినవి. కాగా, భాష పేరుతో ఏర్పడిన తొలి ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం. ఆ పార్టీకి ఆ పేరు నిర్ణయించడంలో పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చేసిన పరిశోధన, పరిశీలనలు, చరిత్రకారులు, కవులతో చేసిన చర్చలు అపూర్వం. అందులో ముఖ్యంగా 'ఆంధ్రపురాణం' గ్రంథ రచయిత, కళాప్రపూర్ణ మధునాపంతుల సత్యన్నారాయణ శాస్త్రితో ఎన్టీరామారావు రోజుల తరబడి చర్చించి తన పార్టీకి 'తెలుగుదేశం' పేరును ఖరారు చేశారు. తత్ఫలితంగానే ఆవిర్భవించిన తొలినాళ్ళలోనే పార్టీ అనేక రికార్డులను సృష్టించింది. ఆ పార్టీ పక్షాన ఎన్నికైన వేలాది మంది ప్రజాప్రతినిధులు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం ద్వారా పునీతులయ్యారు. అలాంటి పార్టీ పేరును నిర్ణయించడంలో అపురూపమైన సలహాలనిచ్చిన, కళాప్రపూర్ణ మధునాపంతుల సత్యన్నారాయణ శాస్త్రి శతజయంతి ఈ నెల 5వ తేదీ. తెలుగుదేశం పార్టీ నాయకత్వం ఆ మహనీయుని శతజయంతి సభలు నిర్వహించి తమ రుణం తీర్చుకోవాలి. ఆ మహాకవికి నివాళులర్పించడం ద్వారా, పార్టీ సైద్ధాంతిక పునఃస్ఫూర్తిని పొందాలి. అప్పుడే తెలుగునాట సాంస్కృతికాభిమానులు ఆ పార్టీని అక్కున చేర్చుకొని ఆదరిస్తారు. ఆ మహనీయుని సంస్మరణ ద్వారా, పార్టీ వ్యవస్థాపకుడైన ఎన్టీఆర్ స్థాయిని మరోసారి ప్రజలకు, పార్టీ అభిమానులకు గుర్తుచేసే సదవకాశాన్ని ఆపార్టీ నాయకత్వం సద్వినియోగం చేసుకోవాలి. కళాప్రపూర్ణ మధునాపంతుల వారి శతజయంతి సభలు 2019లో ప్రారంభమైనాయి. హైదరాబాద్, ముంబయి, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, విజయనగరం, రాజమహేంద్రవరంలో జరిగాయి. మార్చి 5వ తేదీన యానాం పల్లిపాలెంలో కేంద్ర సాహిత్య అకాడమి సౌజన్యంతో రోజంతా సభలు జరుగుతాయి. మహామహులైన సాహిత్యవేత్తలు పాల్గొని సందేశాలిస్తారు. సాహిత్యాభిమానులు, సాహిత్యాభిలాష కలిగిన తెలుగుదేశం పార్టీ వారు పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులర్పించాలి.

– బి.వి.అప్పారావు, విశాఖపట్నం

కరపత్రం

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికై ధర్నా

రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు కావస్తున్నా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. 2017 తరువాత ఉపాధ్యాయుల బదిలీలు జరుగలేదు. ఈ విషయంపై ఆందోళనలు జరిగినా ప్రభుత్వం పట్టించుకోలేదు. మరో వైపు ప్రభుత్వం బదిలీలు, డిప్యూటేషన్లకు తెరతీసింది. మూడు డీఏ బకాయిలు చెల్లించలేదు. పీఆర్‌సీ అమలు చేయడం లేదు. అమ్మఒడి పథకం ప్రయివేటు పాఠశాలలకు వర్తింపజేయటం ప్రభుత్వ పాఠశాలలను బలహీన పరుస్తోంది. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలు మూతపడే ప్రమాదం ముంచుకొస్తున్నది. మాతృభాషా మాధ్యమాన్ని ఎత్తివేస్తే ఆంగ్ల మాధ్యమం ప్రవేశ పెట్టిడం వల్ల ప్రైవేటు కాలేజీలకు విద్యార్థులకు అందించటానికే ఉపయోగపడుతుంది. అందుకని, మాతృభాషా మాధ్యమాన్ని కొనసాగించాలి. కామన్ స్కూల్ విధానం ప్రవేశపెట్టి పేద విద్యార్థులకు న్యాయం చేయాలి. వివిధ రకాల యాజమాన్యాలు, సంస్థలు, సొసైటీల స్కూళ్లన్నింటినీ ప్రభుత్వ యాజమాన్యంలోకి తీసుకురావాలి. సీపీఎస్‌ను రద్దుపైనా ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ప్రభుత్వం ఆశాభంగమే మిగిల్చింది. ఏకీకృత సర్వీసు రూల్సు సమస్య రగులుతూనే ఉంది. మండల విద్యాశాఖాధికారు, డీవైఈఓ పోస్టులు, డైట్ లెక్చరర్లు, ప్రిన్సిపాల్, ఎన్‌సీఈఆర్‌టీ ప్రొఫెసర్ల పోస్టులను భర్తీ చేయడం లేదు. సమాన పనికి సమాన వేతనం అనే రాజ్యాంగ మౌలిక సూత్రానికి విరుద్ధంగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ నియామకాల వల్లనే రెగ్యులర్ పోస్టులు భర్తీ కావడం లేదన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇలా విద్యా, ఉపాధ్యాయ రంగం సర్వత్రా సమస్యలతో కునారిల్లిపోతున్నది. వీటిపై దశలవారీ పోరాటం చేయాలని ఏపీటీఎఫ్ నిర్ణయించింది. మొదటి దశ ఆందోళనగా జనవరి 29వ తేదీన అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించాం. అయినా సమస్యల ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ప్రభుత్వం నుంచీ స్పందనే లేనందున రెండో దశ ఉద్యమాన్ని చేయాల్సిన పరిస్థితి వచ్చింది. అందుకని రేపు, 5వ తేదీన విజయవాడ ధర్నా చౌకలో ధర్నాను నిర్వహిస్తున్నాం.

– ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్

రెండో అ

ఇసుక ఆదాయం 1500 కోట్లు

- టెండర్లకు ఎవరూ రాకుంటే కలెక్టర్లకు నామినేషన్ అధికారం
- కొత్తగా 47రీచ్‌లకు అనుమతులు: పెద్దిరెడ్డి

అమరావతి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): నూతన ఇసుక విధానం వల్ల ఏడాదికి సుమారు రూ.1500కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరుతుందని రాష్ట్ర గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 47రీచ్‌లకు పర్యావరణ అనుమతులు వచ్చాయని, వీటిని వెంటనే ప్రారంభించాలన్నారు. టెండర్లు పిలిచినప్పుడు ఎవరూ ముందుకురాకుంటే నామినేషన్ పద్ధతిలో రీచ్‌లను అప్పగించే అధికారం జిల్లా కలెక్టర్‌కు ఇవ్వాలన్నారు. మంత్రి పెద్దిరెడ్డి మంగళవారమిక్కడ సచివాలయంలో ఇసుకపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా శాండ్ అధికారులుగా ఔట్‌సోర్సింగ్ వాళ్లే ఎక్కువమంది ఉన్నారని, వారి స్థానంలో గనుల శాఖ నుంచి డిప్యుటేషన్‌పై నియమించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కృష్ణా జిల్లాలో జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గాల పరిధిలో.. తెలంగాణకు సరిహద్దుగా ఉన్న రీచ్‌ల నుంచి ఇసుక అక్రమ రవాణా జరుగుతోందనే ఆరోపణలున్నాయని, అవసరమైతే ఇలాంటి రీచ్‌లలో తవ్వకాలు నిలిపేస్తామన్నారు. వర్షాకాలంలో ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

ఎక్స్‌ప్రెస్‌వే నుంచి అమరావతి ఔట్!

- చిలకలూరిపేట బైపాస్ వరకే రహదారి పరిమితం
- రాజధానిని తొలగిస్తూ సర్కారు కీలక నిర్ణయం

అమరావతి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతికి మరో షాక్ తగిలింది. ప్రతిష్ఠాత్మకమైన అనంతపురం-అమరావతి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నుంచి అమరావతిని తొలగించడానికి రంగం సిద్ధమైంది. భూసేకరణ భారంగా మారిందని, రహదారిని అమరావతి వరకూ తీసుకెళ్లలేమని, గుంటూరు జిల్లా చిలకలూరిపేట వరకే పరిమితం చేయాలని సర్కారు దాదాపుగా నిర్ణయం తీసుకుంది. అదే జరిగితే, అప్పుడది అనంతపురం-చిలుకలూరిపేట ఎక్స్‌ప్రెస్‌వే అవుతుంది. రాజధానిని ఇంకా అధికారికంగా తరలించకముందే కీలకమైన రహదారి ప్రాజెక్టు నుంచి అమరావతిని తొలగించాలన్న ప్రయత్నాలు తుదిశకు చేరుకున్నాయి. మారిన అలైన్‌మెంట్ ఆధారంగా భూసేకరణకు సంబంధించి 3డీ నోటిఫికేషన్ జారీ చేసేందుకు సర్కారు రంగం సిద్ధం చేస్తోంది. రాజధాని పరిరక్షణ పేరిట రైతాంగం ఉద్యమాన్ని కొనసాగిస్తూ దాన్ని తీవ్రదశకు తీసుకెళ్తున్న తరుణంలో, రహదారి ప్రాజెక్టులో అమరావతి అన్నదే లేకుండా ప్రయత్నాలు జరుగుతుండటం గమనార్హం. రాయలసీమను అమరావతికి అనుసంధానించాలని గత ప్రభుత్వం అనంతపురం-అమరావతి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేను ప్రతిపాదించింది. రూ.25వేల కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును డిజైన్ చేశారు. దీనికి సంబంధించిన రైట్ ఆఫ్ వే(ఆర్‌ఓడబ్ల్యూ)కు కేంద్ర రోడ్డురవాణా, జాతీయ రహదారుల శాఖ(ఎంఓఆర్‌టీహెచ్) అనుమతిచ్చింది. భూసేకరణ వ్యయంలో సగం కేంద్రం, మిగతాది రాష్ట్రం భరించేలా విధివిధానాలు ఖరారయ్యాయి. సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు(డీపీఆర్)ను ఎంఓఆర్‌టీహెచ్ ఆమోదించింది. రహదారి నిర్మాణ బాధ్యతలను ఎన్‌హెచ్‌ఏఐకి అప్పగించింది. భూ సేకరణ పనులు మొదలయ్యాయి. ఇప్పటికే రెండు రకాల నోటిఫికేషన్లు వెలువడ్డాయి.

ప్రాజెక్టుపై సర్కారు సమీక్ష

అనంతపురం-అమరావతి రహదారి ప్రాజెక్టు పురోగతిపై ఉన్నతస్థాయి సమీక్ష సందర్భంగా... గుంటూరు జిల్లాలో భూసేకరణ కష్టంగా ఉందని, ప్రభుత్వంపై మరింత భారం పడుతుందని అధికారులు నివేదించారు. దీంతో అలైన్‌మెంట్ మార్చాలని, చిలకలూరిపేట వరకే రహదారి అనుసంధానం చేయాలని, ఆపై వద్దని స్పష్టంగా ఆదేశించినట్లు తెలిసింది. చిలకలూరిపేట మీదుగా ఎన్‌హెచ్-16 వెళ్తోంది. ప్రతిపాదిత ఎక్స్‌ప్రెస్‌వేను అక్కడ నిర్మిస్తున్న బైపాస్‌కు కలుపాలని ఆదేశించారు. అక్కడినుంచి గుంటూరు, విజయవాడకు హైవే ఉంది కాబట్టి, దానికి సమాంతంగా మరో పెద్ద రహదారి నిర్మించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించినట్లు తెలిసింది. అనంతపురం ఎక్స్‌ప్రెస్‌వేను చిలకలూరిపేట బైపాస్‌కు కలిపితే, సీమ నుంచి వచ్చే వాహనాలు అక్కడినుంచి నేరుగా ఎన్‌హెచ్ 16 ద్వారా విశాఖ వెళ్లవచ్చన్న అంశంపైనా చర్చ సాగినట్లు తెలిసింది. కేంద్రం ఆమోదించిన ఆర్‌ఓడబ్ల్యూ ప్రకారం అనంతపురం జిల్లా మర్రూరు నుంచి చిలకలూరిపేట, ప్రత్తిపాడు, ఫిరంగిపురం ప్రాంతాల నుంచి తాడికొండ మండలం పెద్దపరిమి దాకా రహదారిని ప్రతిపాదించారు. ఇందులో కర్నూలు, కడప నుంచి కలిసే రహదారులను మినహాయిస్తే కొత్తగా నిర్మించేది 394కి.మీ. మూడు పంటలు పండే ప్రాంతాల్లో భూ సేకరణ ఎప్పటికీ సజావుగా సాగదు. ప్రభుత్వం ఖరారు చేసే ధరకు భూములు ఇచ్చేందుకు రైతులు సహజంగానే ముందుకురారు. ఈ అంశాన్ని ప్రాతిపదికగా చూపి, భూసేకరణ ఖర్చు భారీగా పెరిగిపోతుందని సర్కారుకు ఆర్‌అండ్‌బీ నివేదిస్తోంది. దీంతో రహదారి అలైన్‌మెంట్, రైట్ ఆఫ్ వేలో మార్పులు ప్రారంభించిన విషయాన్ని ఆర్‌అండ్‌బీ ముఖ్య కార్యదర్శి కృష్ణబాబు ధ్రువీకరించారు. 'అనంతపురం-అమరావతి ఎక్స్‌ప్రెస్‌వే చిలకలూరిపేట వరకే ఉంటుంది. భూ సేకరణకు త్వరలో 3డీ నోటిఫికేషన్ ఇవ్వనున్నాం. భూసేకరణ ఖర్చు భారీగా ఉంటోంది' అని ఆయన పేర్కొన్నారు. కాగా, అనంత-అమరావతి ఎక్స్‌ప్రెస్‌వేను కుదించడంలో మర్మం ఏమిటని ప్రశ్నలొస్తున్నాయి. రాజధానే ఉండదు కాబట్టి నాలుగు వరసల రహదారి ఎందుకని ప్రభుత్వం భావించిందా... లేక భూసేకరణ వ్యయం నిజంగా భరించలేనంతగా ఉందా అని పలువురు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఒక్కసారి డీపీఆర్ పరిశీలిస్తే అసలు విషయం బోధపడుతుంది. 394 కి.మీ. రహదారికి ముందుగానే ఎంత భూమి అవసరమో అంచనా వేశారు. 28వేల ఎకరాలకు సంబంధించిన అంచనాతో భూసేకరణకు రూ.2,500కోట్ల వ్యయం కానుందని లెక్కవేశారు. ఒకవేళ భూసేకరణ ఖరీదైన ప్రక్రియగా మారితే అదనంగా మరో రూ.200-500కోట్లు అవసరమవుతాయి. రహదారిని ప్రతిపాదించిందే సీమను రాజధానితో అనుసంధానించడానికి. అలాంటిది ఈ ప్రాజెక్టు నుంచి ఆమరావతిని తీసేయాలని నిర్ణయించడంలోని ఆంతర్యం ఏమై ఉంటుందని చర్చ జరుగుతోంది.

జగన్‌కు చాదర్ అందజేస్తున్న ముస్లిం మత పెద్దలు

ఎన్‌పీఆర్‌పై అసెంబ్లీలో తీర్మానిస్తాం

- ట్విటర్‌లో సీఎం జగన్ వ్యాఖ్యలు

అమరావతి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో 2010 నాటి జాతీయ జనాభా పట్టిక(ఎన్‌పీఆర్)నే కొనసాగించాలని కేంద్రాన్ని కోరుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తీర్మానం చేస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం ట్వీట్ చేశారు. 'కొత్త ఎన్‌పీఆర్‌పై కొన్ని ప్రశ్నలు ముస్లింలకు అభద్రతాభావం కల్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మా పార్టీలో విస్తృతంగా చర్చించాం. 2010నాటి పరిస్థితులకు కట్టుబడి ఉండాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించాలని నిర్ణయించాం. దీనికి అనుగుణంగా బడ్జెట్ సమావేశాల్లో తీర్మానం చేస్తాం' అన్నారు.

ఆందోళన వద్దని సీఎం చెప్పారు

- అంజాద్ బాషా, ముస్తఫా వెల్లడి.. జగన్‌తో ముస్లిం ప్రతినిధుల భేటీ

అమరావతి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): తాడేపల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని 13 జిల్లాల నుంచి వచ్చిన ముస్లిం ప్రతినిధులు మంగళవారం కలిశారు. ఎన్‌పీఆర్‌పై తమ ఆందోళనను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా మాట్లాడారు. ఎన్‌సీఆర్, ఎన్‌పీఆర్‌పై ప్రజల్లో ఉన్న ఆందోళనను సీఎంకు చెప్పామని.. తనది మైనారిటీ పక్షపాత ప్రభుత్వమని జగన్ అన్నారని తెలిపారు. ప్రభుత్వం మైనారిటీలకు అన్యాయం జరగనివ్వదని చెప్పారన్నారు. వైఎస్సార్ ముస్లింలకు 4% రిజర్వేషన్ ఇచ్చారని.. ఆ కేసుపై హోలీ సెలవుల తర్వాత విచారణ జరుగుతుందని.. వాదనలకు మంచి సీనియర్ లాయర్‌ను నియమించాలని కోరామని తెలిపారు.

అప్పు చేసైనా బకాయిలు చెల్లిస్తాం

- రైతులకు ఇవ్వాల్సింది 2 వేల కోట్లే: సమీక్షలో సీఎం జగన్

అమరావతి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): కేంద్రం నుంచి రాష్ట్రానికి రూ.4,500 కోట్లు రావాలన్న మాట చంద్రబాబు చెప్పడం లేదు. ఈ విషయాన్ని మీడియా కూడా రాయడం లేదు. గతంలో చంద్రబాబు పెండింగ్‌లో పెట్టిన రూ.960 కోట్లు కూడా మనమే చెల్లించిన విషయాన్ని కూడా మీడియా పట్టించుకోవడంలేదు. రాష్ట్రప్రభుత్వం ఇంతవరకు రూ.8వేల కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేసింది. రైతులకు రూ.6వేల కోట్లు చెల్లించింది. బకాయి కేవలం రూ.2వేల కోట్లే. కేంద్రం నుంచి సొమ్ము రాకున్నా, అప్పు చేసైనా రైతులకు చెల్లించండి' అని సీఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ, అనుబంధ శాఖలపై మంగళవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రైతులకు సొమ్ము చెల్లింపులో జాప్యంపై మీడియాలో జరుగుతున్న ప్రచారంపై ముఖ్యమంత్రి ప్రతిస్పందించారు.

నియోజకవర్గానికో సోలార్ కోల్డ్ స్టోరేజీ

రాష్ట్రంలో సాగవుతున్న పంటల ఆధారంగా ఆహారశుద్ధి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ఫుడ్‌పార్క్, మండలం లేదా నియోజకవర్గం యూనిట్‌గా సోలార్ కోల్డ్‌స్టోరేజీల ఏర్పాటును పరిశీలించాలని సీఎం అధికారులను ఆదేశించారు. అరటి అనుబంధ ఉత్పత్తుల మార్కెటింగ్‌ను పైలట్ ప్రాజెక్టుగా చేపట్టాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల కోసం శాశ్వత సర్టిఫికేషన్ ఏజెన్సీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 'ఏటా ఏదో ఒక పంటకు గిట్టుబాటు ధర అందక రైతులు రోడ్డెక్కుతున్నారు. ఏ పంటకూ మార్కెట్ ఇబ్బందులు రాకుండా రైతులను ఆదుకునే కార్యాచరణపై దృష్టిపెట్టాలి. టమాటా, ఉల్లి, అరటి, చీనీ, మామిడి, కొబ్బరి పంటల మార్కెట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి. కోనసీమలో కొబ్బరి ఫుడ్ ప్రొసెసింగ్ సెంటర్, పులివెందుల ఐజీ కార్ల్‌లో అరటి అనుబంధ ఉత్పత్తులకు ఓ సంస్థను ఏర్పాటు చేయాలి. ఫుడ్ ప్రొసెసింగ్ యూనిట్లు వచ్చేలోగా కోల్డ్ స్టోరేజీల సదుపాయాన్ని పెంచాలి. కొబ్బరి, ఆయిల్‌పామ్ తోటలపై తెల్లదోమ నివారణ మందులు అందుబాటులో ఉంచాలి' అని సీఎం అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు పడే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. వచ్చే ఖరీఫ్‌కు విత్తనాలు, ఎరువులు సిద్ధం చేయాలని, మే నెలలో రైతుభరోసా అమలుకు అన్నీ సిద్ధం చేయాలని ఆదేశించారు.

50% కోటా ఆర్డినెన్సుకు నేడు కేబినెట్ ఆమోదం?

- బడ్జెట్ సమావేశాల తేదీల ఖరారు కూడా

రాష్ట్ర మంత్రివర్గం బుధవారం సమావేశం కానుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను 59 శాతం నుంచి 50 శాతానికి కుదిస్తూ జారీచేయాల్సిన ఆర్డినెన్సును ఈ సందర్భంగా ఆమోదిస్తుందని విశ్వసనీయంగా తెలిసింది. అలాగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల షెడ్యూల్‌ను కూడా ఖరారు చేయనుందని సమాచారం. ప్రతి రెండు, నాలుగో బుధవారాల్లో మంత్రివర్గ సమావేశాన్ని నిర్వహించాలని సీఎం జగన్ నిర్ణయించిన సంగతి తెలిసిందే. గత నెల రెండో బుధవారం కేబినెట్ భేటీ అయింది.

పరిశీలనలో స్థానికంపై హైకోర్టు తీర్పు

అమరావతి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి హైకోర్టు సోమవారం ఇచ్చిన తీర్పును అధికారులు ప్రస్తుతం పరిశీలిస్తున్నారు. దీనిని కూలంకషంగా అధ్యయనం చేశాకే ఎన్నికల నోటిఫికేషన్‌పై నిర్ణయం తీసుకోవాలని వారు భావిస్తున్నారు. బుధవారం కేబినెట్ సమావేశమవుతున్నందున.. ఈలోపు తీర్పు సారాంశం తెలిస్తే ఆ మేరకు ఆర్డినెన్సును ఆమోదించే విషయమై నిర్ణయానికి రావొచ్చని ప్రభుత్వం అనుకుంది. దీంతో అధికారులు తీర్పు ప్రతిని తెప్పించుకుని పరిశీలిస్తున్నట్లు సమాచారం. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి గతంలో ప్రభుత్వం ఇచ్చిన అఫిడవిట్ల ఆధారంగా హైకోర్టు పలు ప్రశ్నలు లేవనెత్తింది. 2011 జనాభా లెక్కల ఆధారంగా బీసీ జనాభాను అంచనా వేసి రిజర్వేషన్లు నిర్ణయిస్తే ఇప్పుడిస్తున్న 34 శాతం కంటే ఎక్కువే దక్కుతాయని అడ్వొకేట్ జనరల్ కోర్టుకు చెప్పారు. జనాభా అంచనా వేయడం కాకుండా లెక్కలు వేశారా.. లెక్కలు వేయకుండా అంచనాల్లో శాస్త్రీయత ఎలా ఉంటుందని ప్రశ్నించింది. దీంతో పాటు కోర్టులో స్థానిక ఎన్నికలకు సంబంధించి వివిధ అంశాలపై పలు రకాల పిటిషన్లు దాఖలయ్యాయి. వీటన్నిటినీ విచారించిన కోర్టు.. అన్ని అంశాలకు తన తీర్పులో సమాధానం చెప్పి ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రెండు మూడు రోజుల్లో రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేస్తామని ప్రభుత్వం ఓ వైపు చెబుతుంటే.. అందుకోసం నెల రోజుల గడువు కోర్టు ఎందుకు ఇచ్చి ఉంటుందన్నది వెయ్యి డాలర్ల ప్రశ్నగా మిగిలింది.

హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టులో సవాల్: వైకే

గుంటూరు, మార్చి 3: ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్‌లు 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గిస్తూ హైకోర్టులో రెండో తేదీన ఇచ్చిన తీర్పుపైన పలు బీసీ సంఘాలు సుప్రీంకోర్టులో సవాల్ చేసేందుకు సిద్ధమైనట్లు సీనియర్ న్యాయవాది, సోషల్ జస్టిస్ సెంటర్ రాష్ట్ర కన్వీనర్ వైకె ఒక ప్రకటనలో తెలిపారు. హైకోర్టులో కూడా ఇప్పటికే ఏపీ బీసీ సంక్షేమ సంఘం, ఇతర బీసీ సంఘాల నేతలు కేసన శంకరరావు, ఉసాంబశివరావు, పాలూరి రామకృష్ణయ్య తదితరులు ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారని, తాను వాదనలు వినిపించినప్పటికీ బీసీలకు న్యాయం జరుగలేదన్నారు. రాజ్యాంగంలోని సామాజిక న్యాయ లక్ష్యానికి విరుద్ధంగా కూడా ఆ తీర్పు ఉందన్నారు. బీసీల సామాజిక ఆర్థిక సర్వే, బీసీ జనగణనలో గత ప్రభుత్వాలు చేయకపోవటమే ఈ నష్టాకరమైన తీర్పునకు కారణమన్నారు. బీసీలపైచిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం, రాజకీయ పార్టీలు సుప్రీంకోర్టుకు వెళ్ళాలన్నారు. బీసీ సంఘాల తరుపున సుప్రీంకోర్టులో అప్పీలు చేసేందుకు ఢిల్లీకి వెళ్ళనున్నట్లు తెలిపారు.

రిజర్వేషన్‌ల పరిరక్షణ బాధ్యత ప్రభుత్వానిదే....: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్‌ల పరిరక్షణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని యాదవ సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతికుమార్ డిమాండ్ చేశారు. అరండల్‌పేటలోని అఖిల భారత యాదవ మహాసభ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెంటనే రాష్ట్ర ప్రభుత్వంసుప్రీంకోర్టులోవాదనలు వినిపించి బీసీల పట్ల చిత్తశుద్ధి చూపుకోవాలన్నారు. బహుజన ప్రజా చైతన్యవేదిక అధ్యక్షుడు దొంతా సురేష్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్‌ల అంశంపై కేబినెట్‌లో చర్చించి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు.

ఇంటిస్థలాలకు నేటి నుంచి లాటరీ

- సర్కారు ఉత్తర్వులు

అమరావతి, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): నవరత్నాలు-పేదలందరికి ఇళ్లు కింద లాటరీ విధానంలో లబ్ధిదారులను ఎంపిక చేయాలని సర్కారు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే గ్రామం, వార్డు వారీగా అర్హులైనవారి జాబితా సిద్ధం చేశారు. బుధవారం నుంచి లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. ఈ నెల 15 నుంచి పేదలకు ఇచ్చే పట్టాల రిజిస్ట్రేషన్ ప్రారంభించాలని రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి వి. ఉషారాణి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ నెల 25 న రిజిస్ట్రేషన్ చేసిన పట్టాలను అందించాలని స్పష్టం చేశారు. కాకినాడ నుంచి ఈ కార్యక్రమం ప్రారంభించేలా రెవెన్యూశాఖ కార్యాచరణ రూపొందిస్తోంది. ఉగాది నాటికి 25 లక్షల మంది ఇంటిస్థలం పట్టాల పంపిణీ చేపట్టాల్సిందేనంటూఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్లు ఏర్పాట్లు చేయాలని ఆమె ఆదేశించారు.

మనం ఎటువైపు?

అధికార పక్షమా లేక ప్రతిపక్షమా?

- అయోమయంలో వైసీపీ ఎంపీలు
- కేంద్రంలో చేరేందుకు నేతల ఆరాటం
- రాజకీయంగా నష్టమని ఎంపీల ఆందోళన
- పరిమళ్ నత్వానీకి పదవిపైనా చర్చ

(న్యూఢిల్లీ - ఆంధ్రజ్యోతి)

జాతీయ స్థాయిలో తాము ఏ పాత్ర పోషించాలో తెలియని అయోమయ స్థితిలో ఉన్నామని పలువురు వైసీపీ ఎంపీలు వాపోతున్నారు. ఢిల్లీ అల్లర్లపై పార్లమెంటు ఉభయ సభల్లో ప్రతిపక్షాలు కేంద్రాన్ని నిలదీస్తుండగా... ఈ అంశంపై తమ వైఖరి ఏమిటో చెప్పలేకపోతున్నామని చెబుతున్నారు. తమకు నాయకత్వం ఒక లైన్ అంటూ ఇవ్వలేదని... పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయి రెడ్డి ఏ విషయమూ చెప్పకుండా బీజేపీ అగ్రనేతలకు సన్నిహితం కావాలని ప్రయత్నిస్తున్నారని వైసీపీ ఎంపీ ఒకరు అన్నారు. ముఖ్యంగా సీఎం జగన్ ఢిల్లీ వచ్చి ప్రధాన మంత్రినీ, హోంమంత్రినీ కలిసి వెళ్లిన తర్వాత తాము అధికార పక్షంలో ఉన్నామో, లేక ప్రతిపక్షంలో ఉన్నామో తేల్చుకోలేకపోతున్నామని వైసీపీ ఎంపీలు అంటున్నారు.

కాగా, ఇలా సందిగ్ధావస్థలో ఉండడంకన్నా కేంద్ర ప్రభుత్వంలో చేరడమే మంచిదని వాదించే వారూ ఉన్నారు. అయితే, ఈ విషయంలో వైసీపీ ఎంపీల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. "కేంద్రంలో చేరి మంత్రి పదవులు తీసుకుంటే రాజకీయంగా నష్టం జరుగుతుంది. ముస్లింలు, క్రైస్తవ మైనారిటీలు పార్టీకి దూరమవుతారు. ఖాళీగా ఉన్న డిప్యూటీ స్పీకర్ పదవి తీసుకున్నా బీజేపీతో చేతులు కలిపామనే అభిప్రాయం ఏర్పడుతుంది" అని ఒక ఎంపీ చెప్పారు. నిజానికి తమను మంత్రివర్గంలో చేర్చుకోవాలన్న ఆత్రుత బీజేపీలో లేదని, తమ నాయకులు కొందరు మంత్రి పదవులు పొందాలని ఉబలాటపడుతున్నారని మరో వైసీపీ ఎంపీ వ్యాఖ్యానించారు. ఒక వేళ మోదీ ఒప్పుకున్నా కేంద్ర మంత్రి పదవులు ఒక వర్గానికే దక్కుతాయని, తమకొచ్చేది ఏమీ లేదని మరో ఎంపీ చెప్పారు.

నత్వానీ ప్రకటనతో...

తనకు రాజ్యసభ సీటు కోరేందుకే జగన్‌ను కలిసినట్లు ముఖేశ్ అంబానీ సన్నిహితుడైన పరిమళ్ నత్వానీ స్పష్టం చేయడంతో వైసీపీ ఎంపీల్లో దీనిపై బాగా చర్చ జరుగుతోంది. నిజానికి, తమంతట తామే ముఖేశ్ కుడి భుజం పరిమళ్ నత్వానీకి పదవి ఇచ్చేందుకు ముందుకు వచ్చామని, ఇది బీజేపీని సన్నిహితం చేసుకోవాలనే ప్రయత్నాల్లో భాగమని వైసీపీ ఎంపీ ఒకరు చెప్పారు. ప్రస్తుతం జార్ఖండ్ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న నత్వానీ... ఈసారి బిహార్, ఒడిసా నుంచి కాకపోతేనే ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపికయ్యేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన చెప్పారు. నత్వానీకి సీటు ఇచ్చినా జనంలో తప్పుడు సంకేతాలు వెళతాయని... గతంలో వైఎస్ మరణంతో ముఖేశ్ అంబానీకి ముడిపెట్టి అల్లర్లు చేయించిన వారు, ఇప్పుడు ఆయన సిఫారసు మేరకు రాజ్యసభ సీటు ఇవ్వడంపై నిలదీస్తారని చెబుతున్నారు. ఏది ఏమైనా తాజా పరిణామాలు ఢిల్లీలో తమ అస్తిత్వానికి పరీక్ష పెడుతున్నాయని వైసీపీ ఎంపీలు అభిప్రాయపడుతున్నారు.

వర్సిటీల్లో ఆన్‌లైన్ సేవలే

- ఈ-ఆఫీసు, బయోమెట్రిక్ హాజరు అమలు
- కంప్యూటరీకరణ ప్రక్రియ వెంటనే పూర్తి
- సీఎఫ్ఎస్ఎస్ ద్వారా ఆన్‌లైన్ వెబ్ ప్లాట్‌ఫాం
- ఉన్నత విద్యాశాఖ ఆదేశాలు

అమరావతి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో పూర్తిస్థాయిలో ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి తెచ్చే దిశగా కసరత్తు జరుగుతోంది. ఈ-ఆఫీసు, బయోమెట్రిక్ హాజరు, కంప్యూటరీకరణ ప్రక్రియను పక్కాగా అమల్లోకి తీసుకురానున్నారు. ప్రైవేట్ వర్సిటీలకు ధీటుగా సేవలు అందించే అంశంపైనా చర్చ జరుగుతోంది. సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ సిస్టమ్స్(సీఎఫ్ఎస్ఎస్) ద్వారా ఆన్‌లైన్ వెబ్ ప్లాట్‌ఫాం తయారుచేసేలా ప్రణాళిక సిద్ధమవుతోంది. ఈ-ఆఫీసు నిర్వహణకు సంబంధించి ఇప్పటికే చర్చలు ప్రారంభమయ్యాయి. ఉన్నత విద్యపై సీఎం జగన్ తాజాగా చేపట్టిన సమీక్ష సందర్భంగా చేసిన సూచన మేరకు ఉన్నత విద్యాశాఖ అన్ని వర్సిటీలకు ఆదేశాలు ఇచ్చింది. వర్సిటీల్లో ఆన్‌లైన్ సర్వీసులు పూర్తిస్థాయిలో ప్రవేశపెట్టాలని, అన్ని విభాగాల్లో ఈ-ఆఫీసు విధానం అమలుపై గతంలోనూ ఉన్నత విద్యాశాఖ సర్క్యులర్ జారీచేసింది. పేపర్ వర్క్ ఎత్తేయాలని, బయోమెట్రిక్ హాజరు అమలు చేయాలని సూచించింది. వీటిని ప్రైవేట్ వర్సిటీలు మాత్రం పక్కాగా అమలుచేస్తున్నా ప్రభుత్వ వర్సిటీలు మాత్రం అమలులో ఎదురవుతున్న సమస్యలను ఏకరువు పెడుతున్నాయి. దీనిపై తాజాగా సీఎం ప్రస్తావించడంతో పాటు కంప్యూటరీకరణ, ఆన్‌లైన్ సేవల దిశగా చర్యలకు ఆదేశాలిచ్చారు. కేంద్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ నుంచి(డీఎస్‌టీ, డీపీటీ) నిధులొచ్చే అవకాశం ఉన్నా రాష్ట్ర వర్సిటీలు ఆశించిన స్థాయిలో రాబట్టలేకపోతున్నాయి. కొత్త వర్సిటీల్లో రెండు దశాబ్దాలుగా ఫ్యాకల్టీ రిక్రూట్‌మెంట్ చేపట్టకపోవడం, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు సిబ్బంది పనిచేయడం వల్ల, ఈ-ఆఫీసు అమలు చేయలేకపోవడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందన్న అభిప్రాయాలు ఉన్నాయి. నిధుల సమస్యతో పరిశోధనలు అంతంత మాత్రమే. ఆర్థిక లావాదేవీలు ఇప్పటికీ పాత పద్ధతిలోనే డీడీలు, నగదు రూపంలో జరుగుతున్నందున అవకతవకలు చోటుచేసుకుంటున్నాయి. ఉన్నత విద్యాశాఖ నియమించిన నిజనిర్ధారణ కమిటీలు కూడా ఇదే విషయాన్ని తేల్చడం గమనార్హం. వర్సిటీల్లో నిరంతర పర్యవేక్షణ యంత్రాంగం లేకపోవడంతో అక్రమాలు, అవకతవకలు జరుగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నిధులు, ఫ్యాకల్టీ నియామకాలు వంటి అంశాల్లో తనవంతు నిర్ణయాలు తీసుకుంటే తప్ప, తమ ఆదేశాల అమలుకు ఒత్తిడి తీసుకువచ్చే అవకాశం ఉండదని అంటున్నారు.

కొత్త వైద్య కాలేజీలు లేనట్టే!

- 15 మెడికల్ కాలేజీల నిర్మాణానికి ప్రతిపాదన
- 12 కాలేజీలకు ఎంసీఐ అనుమతి డౌటే
- మచిలీపట్నం, నంద్యాల, రాజమండ్రిలకే చాన్స్

అమరావతి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కొత్తగా 15 మెడికల్ కాలేజీల నిర్మాణానికి ప్రభుత్వం తీవ్ర కసరత్తు చేస్తోంది. సాధ్యాసాధ్యాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రతిపాదనలు తయారు చేయిస్తోంది. వైసీపీ అధికారంలోకి రాగానే తొలుత 7 కాలేజీలు నిర్మించాలని భావించారు. అనంతరం ఆ సంఖ్యను సీఎం జగన్ అనూహ్యంగా 15కు పెంచారు. ప్రస్తుతం రాష్ట్రంలోని 11 బోధనాసుపత్రుల నిర్వహణే కష్టంగా మారింది. ఇలాంటి తరుణంలో కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణం, నిర్వహణ వంటివి ఆరోగ్యశాఖకు తలకుమించిన భారంగా మారుతాయి. అయినా ఇవేమీ పట్టనట్లు ప్రభుత్వం 15 మెడికల్ కాలేజీల నిర్మాణానికి ముందుకు వెళ్తోంది. వీటిలో ఏడు కాలేజీలకు రూ.2,450 కోట్లు అవసరమవుతాయని అధికారులు సీఎంకు వివరించారు. ఇది కాకుండా ఏటా సిబ్బంది జీతాలకు రూ.900 కోట్ల కేటాయించాల్సి వస్తుందని తెలిపారు. దీంతో కేంద్రం నుంచి నిధుల కోసం ప్రతిపాదనలు పంపాలని సీఎం సూచించారు. అధికారులు కేంద్రానికి ప్రతిపాదనలు పంపించారు.

కేంద్రం ప్రకటన వెనుక..

ఈ ఏడాది వార్షిక బడ్జెట్‌లో నియోజకవర్గానికి ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయనున

గిరిజన బాలికలపై గ్యాంగ్ రేప్

అరకులోయ, మార్చి 3: ఇద్దరు గిరిజన బాలికలపై ఐదు గురు యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితవర్గం, పోలీసుల కథనం ప్రకారం...విశాఖ జిల్లా అరకు లోయ మండలం బొండాం పంచాయతీ పరిధిలోని ఓ గ్రామానికి చెందిన ఇద్దరు గిరిజన బాలికలను.. అదే మండలం రేగ గ్రామానికి చెందిన ఐదుగురు యువకులు జాతరకు వెళ్దామంటూ సోమవారం సాయంత్రం బైక్‌లపై తీసువెళ్లారు. రాత్రి 8గంటల ప్రాంతంలో సుంకరమెట్ట-వర్గా మార్గంలో గల జనంగూడ వద్ద నిర్మానుష్యంగా ఉన్న ప్రదేశానికి తీసుకెళ్లి ఆ ఇద్దరిపై ఐదుగురు యువకులూ అత్యాచారానికి పాల్పడ్డారు. తమ పిల్లలపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితులను అరెస్టు చేసి, తమకు న్యాయం చేయాలంటూ బాలికల తల్లిదండ్రులు మంగళవారం అరకులోయ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తులో భాగంగా నిందితుల్లో ఒకరిని రేగ గ్రామానికి చెందిన గోపిగా గుర్తించారు. మరో నలుగురు ఎవరన్నదీ దర్యాప్తు చేపట్టామని అరకులోయ సీఐ తెలిపారు.

యువతిపై అత్యాచారం

గుడివాడ రూరల్, మార్చి 3: ఓ యువతిని నమ్మించి ఇంటికి పిలిచి మత్తుమందు కలిపిన మజ్జిగ ఇచ్చి అత్యాచారం చేసిన యువకుడిపై గుడివాడ రూరల్ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. వారి కథనం మేరకు.. కృష్ణాజిల్లా అవనిగడ్డ మండలంలోని ఓ గ్రామానికి చెందిన అవివాహిత(22)కు ఆమె ఇంటి సమీపంలోని ఎక్కంటి వెంకటరమణ అనే యువకుడికి చాలాకాలంగా పరిచయముంది. యువతి గుంటూరులోని ఓ ప్రైవేటు విద్యాసంస్థలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోంది. ఈ నేపథ్యంలో మంగళవారం దూరవిద్య డిగ్రీ పరీక్షల హాల్ టికెట్ కోసం వెంకటరమణ ఆమెకు ఫోన్ చేసి గుడివాడ పిలిపించాడు. ఆమె వచ్చిన తర్వాత మాయమాటలు చెప్పి ఓ అపార్టుమెంటుకు తీసుకు వెళ్లాడు. అక్కడ మజ్జిగలో మత్తుమందు కలిపి ఇచ్చి, ఆమె మత్తులోకి జారుకున్నాక అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో వెంకటరమణపై పోలీసులు కేసు నమోదుచేశారు.

వేధింపులకు టెన్త్ విద్యార్థిని బలి

చంద్రగూడెం (మైలవరం రూరల్), మార్చి 3: ఇద్దరు వ్యక్తుల వేధింపులకు అభం శుభం తెలియన పదో తరగతి విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడిన విషాదకర సంఘటన కృష్ణాజిల్లా మైలవరంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మైలవరం మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక చంద్రగూడెంలో టెన్త్ చదువుతోంది. ఇంట్లోని సెల్ ఫోన్ పాడవడంతో రిపేర్ నిమిత్తం బాలిక తాత మైలవరంలోని ఓ సెల్ షాపులో ఇచ్చి రిపేర్ చేయించుకొని ఇంటికి తీసుకెళ్లాడు. ఎప్పట్లుంచో ఆ బాలికపై కన్నేసిన సెల్‌షాపులోని ఇద్దరు వ్యక్తులు అదే అదనుగా ఆ సెల్ నంబరు తెలుసుకుని, ఫోన్ చేసి వేధించడం ప్రారంభించారు. అంతటితో ఆగకుండా ఇటీవల పాఠశాల వద్దకు మోటార్ బైక్‌పై వెళ్లి బాలికను వేధిస్తుండటంతో చుట్టుపక్కల వారు వారిని పట్టుకునే ప్రయత్నం చేశారు. దీంతో అక్కడి నుంచి పరారయ్యారు. విషయం పదిమందికి తెలియడంతో మనస్తాపం చెందిన బాలిక సోమవారం ఇంట్లో ఉన్న గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. కుటుంబ సభ్యులు విజయవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించగా, చికిత్స పొందుతూ అదేరోజు రాత్రి బాలిక మృతి చెందింది. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు మంగళవారం ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఈశ్వరరావు తెలిపారు.

చిత్తూరు సరిహద్దుల్లో గజ బీభత్సం

ఇద్దరు కర్ణాటక వాసుల మృతి

ముగ్గురికి తీవ్ర గాయాలు

కుప్పం, మార్చి 3: ఆంధ్రా-కర్ణాటక సరిహద్దుల్లో నెల రోజులుగా ఏనుగుల గుంపు బీభత్సం సృష్టిస్తోంది. తాజాగా మంగళవారం చిత్తూరు జిల్లా గుడుపల్లెకు సుమారు 30-40 కిలోమీటర్ల దూరంలో.. కర్ణాటక రాష్ట్రం కోలారు జిల్లా మాలూరు సమీపంలో సుమారు 30 ఏనుగుల గుంపు గ్రామాలపై దాడులకు దిగింది. ఆనంద్ (55) అనే రైతు ఏనుగుల దాడికి గురై అక్కడే మృతి చెందాడు. ఏనుగులను అడవుల్లోకి తరమడానికి వచ్చిన అటవీశాఖ ఉద్యోగి మునెప్ప (25) కూడా మరణించారు. పొలాల్లో పనిచేసుకుంటున్న చాలామంది రైతులు, పరిసర గ్రామాల ప్రజలు గాయాలపాలయ్యారు. ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా, వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. గత నెల రోజుల్లో కనీసం నాలుగైదు సార్లు ఇలాంటి దాడులు జరిగినట్లు స్థానికులు తెలిపారు. ప్రాణనష్టమేమీ జరగపోయినా, పంటలు ధ్వంసమై రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు.

రైతులకు 'రిటర్నబుల్' తంటా

- ఆ ప్లాట్లకు వెంటనే రిజిస్ట్రేషన్ లేదంటే వాటిని లాగేసుకొంటాం
- నమోదు కానివే 24,765 ప్లాట్లు
- పేదల స్థలాల స్వాధీనానికి ఎత్తు

అమరావతి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): మూడు రాజధానుల నిర్ణయంతో రెండున్నర నెలలకు పైగా అమరావతి రైతులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం... వారిపై త్వరలోనే మరొక బండ వేయబోతోందని సమాచారం! అమరావతి కోసం ల్యాండ్ పూలింగ్ చేపట్టినప్పుడు భూములిస్తామని రాజధాని రైతులంతా దాదాపు అంగీకరించారు. ఈ ప్రక్రియ మొదలయ్యాక మాత్రం వారిలో కొంతమందే తమ భూములిచ్చి బదులుగా రిటర్నబుల్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయించుకొన్నారు. మిగతావారు మాత్రం తమ భూములను సీఆర్డీయేకు దఖలు పరచలేదు. ఆ భూములు వారు ఇప్పటికీ సొంతంగా సాగుచేసుకొంటున్నారు. ఉగాదినాటికి పేదలకు స్థలాల సేకరణకు ఆపసోపాలు పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం కన్ను ఇప్పుడు ఈ భూములపై పడింది. వాటిని వెంటనే వారు రిజిస్టర్ చేయించుకునేలా ఒత్తిడి తేనున్నట్టు సమాచారం. 'చేయించుకొంటే ఉన్నపళాన భూములు అప్పగించి, రిటర్నబుల్ ప్లాట్లు తీసుకొని రిజిస్ట్రేషన్‌కు వెళ్లండి.. లేదంటే మీ భూములు పేదల స్థలాలకు కేటాయించేస్తాం' అంటూ రైతులకు దిక్కుతోచని పరిస్థితిని కల్పించే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నదని తెలుస్తోంది. నిజానికి, సీఆర్డీయేకు రైతులు తమ భూములు దఖలుపరిస్తేనే.. వాటిలో ప్రభుత్వ కార్యకలాపాలకు వీలు ఉంటుంది. భూముల కొరత దరిమిలా వాటిని స్థలాలుగా మార్చి పంపిణీ చేసేందుకు దారి పడుతుంది. విజయవాడ, తాడేపల్లి, మంగళగిరి, దుగ్గిరాల, పెదకాకాని తదితర ప్రాంతాలకు చెందిన వేలాదిమంది పేదలకు రాజధానిలో ఇప్పటికే సెంటు చొప్పున కేటాయించిన ప్రభుత్వం.. మరికొందరికి కూడా అక్కడే ఇవ్వడానికి ఈ ఎత్తు వేసినట్టు సమాచారం. నేడో రేపో ఈ విషయమై ఆదేశాలు జారీ కానున్నాయని తెలుస్తోంది. వాస్తవానికి రాజధాని రైతులకు 29 గ్రామాల్లో కలిపి సీఆర్డీయే ఇవ్వాల్సిన రిటర్నబుల్ ప్లాట్ల సంఖ్య 64,709. ఇందులో తమ పేరిట రైతులు కేవలం 39,944 ప్లాట్లకు (61.73 శాతం) రిజిస్ట్రేషన్ చేయించుకొన్నారు. ఇప్పటికీ 24,765 ప్లాట్లు (38.27 శాతం) అసలు నమోదేకాలేదు. ఈ ప్రక్రియ నాలుగేళ్లయినా రిజిస్ట్రేషన్‌కు రైతులు మొగ్గుచూపక పోవడానికి ప్రభుత్వం, సీఆర్డీయేపై అపనమ్మకమే కారణమని చెబుతున్నారు. ల్యాండ్ పూలింగ్ స్కీమ్ నియమ నిబంధనల ప్రకారం రిటర్నబుల్ ప్లాట్లను వాటి రిజిస్ట్రేషన్లు జరిగిన నాటి నుంచి మూడు సంవత్సరాల్లోగా పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచాల్సి ఉంటుంది. అయితే వివిధ కారణాలతో ఇది జరగలేదు. దీనిపై అమరావతికి భూములిచ్చిన రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అమరావతి బ్రహ్మాండంగా అభివృద్ధి చెందితే తాము ఇచ్చిన ఎకరం పొలానికి ఇచ్చే ప్లాట్లకు డిమాండ్ ఎంతో పెరిగి, తమ దశ మారిపోతుందని ఆశించిన వీరు.. ఆ ప్లాట్లు ఇప్పటికీ బీళ్లుగా ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితినంతటినీ గమనించిన పలువురు రాజధాని రైతులు తమ భూములను (పూలింగ్ కింద వాటిని ఇచ్చేందుకు తొలుత అంగీకరించినప్పటికీ) సీఆర్డీయేకు రిజిస్టర్ చేయకుండా ఉండిపోయారు. ఇంతలోనే రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి రావడంతో.. పది నెలలుగా అసలు ఆ ప్రక్రియే నిలిచిపోయింది. 'నవరత్నాల్లో' భాగంగా పేదలకు స్థలాల వేట క్రమంలో ఈ అంశాలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయి. ఇలాంటి రైతుల వైఖరి సేకరణ ప్రక్రియకు అవరోధంగా ఉన్నట్టు గుర్తించింది. రిటర్నబుల్ ప్లాట్లను వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటూ వారిపై ఒత్తిడి తేబోతున్నట్టు సమాచారం.

'అసైన్డ్' కొనుగోలు కేసులో హైకోర్టు స్టే

- నిర్దిష్ట ఆరోపణలు లేకుండా కేసు నమోదా?
- తదుపరి చర్యలు నిలిపివేయాలంటూ ఉత్తర్వులు

అమరావతి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): అసైన్డ్ భూములు కొనుగోలు చేశారంటూ సీఐడీ పోలీసులు నమోదు చేసిన కేసులో హైకోర్టు స్టే ఉత్తర్వులు జారీ చేసింది. జస్టిస్ సీహెచ్ మానవేంద్రనాథ్‌రాయ్ మంగళవారం ఈమేరకు మధ్యంతర ఆదేశాలు జారీ చేశారు. రాజధాని పరిధిలో పేదలకు సంబంధించిన అసైన్డ్ భూములను కొంతమంది కొనుగోలు చేసి పలువురిని మోసగించారంటూ గుంటూరు జిల్లా పెదపాలేనికి చెందిన ఎల్లమాటి ప్రసాద్‌కుమార్ ఇటీవల ఫిర్యాదు చేశారు. ఆమేరకు సీఐడీ పోలీసులు కృష్ణాజిల్లా కంచికచర్లకు చెందిన ఎన్.సీతారామరాజు, ఎన్.కృష్ణమూర్తిపై కేసు నమోదు చేశారు. దీనిని సవాల్ చేస్తూ సీతారామరాజు, కృష్ణమూర్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై మంగళవారం విచారణ జరిగింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. పిటిషనర్లపై సరైన ఆరోపణలు లేనప్పటికీ సీఐడీ పోలీసులు ఇష్టానుసారంగా సంబంధం లేని సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారన్నారు. పిటిషనర్లు ఎలాంటి అసైన్డ్ భూమీ కొనుగోలు చేయలేదని వివరించారు. ఫిర్యాదు చేయడంలో జాప్యం నెలకొన్నా, పోలీసులు వాస్తవాలను నిర్ధారించుకోకుండా కేసు నమోదు చేశారని, ఇది సుప్రీంకోర్టు నిబంధనలకు పూర్తి విరుద్ధమని పేర్కొన్నారు. అందువల్ల అక్రమంగా బనాయించిన కేసులను కొట్టివేయాలని అభ్యర్థించారు. దీనిపై స్పందించిన న్యాయమూర్తి.. పిటిషనర్లపై నిర్దిష్టమైన ఆరోపణలు లేకుండా ఎలా కేసు నమోదు చేశారని పోలీసులను ప్రశ్నించారు. అసైన్డ్ భూములు కొనుగోలు చేసినట్లు మూడో వ్యక్తి చేసిన ఆరోపణల ఆధారంగా కేసు నమోదు చేయడం సరికాదని వ్యాఖ్యానించారు. పిటిషనర్ అరెస్టుతోపాటు తదుపరి చర్యలను నిలుపుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను నాలుగు వారాలకు వాయిదా వేశారు.

తుది ఉత్తర్వులిచ్చే ముందు..
మా వాదనలూ వినండి!

రాజధానిలో 'ఇళ్ల స్థలాల'పై భారీగా పిటిషన్లు

అమరావతి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): రాజధాని ప్రాంతంలో బయటి వారికి ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు ప్రభుత్వం గత నెల 25న జారీ చేసిన 107 జీవో వ్యవహారంలో తుది ఉత్తర్వులిచ్చే ముందు తమ వాదనలూ వినాలని మంగళగిరి, తాడేపల్లి ప్రాంతాలకు చెందిన సుమారు 450 మంది హైకోర్టును అభ్యర్థించారు. ఈమేరకు మంగళవారం వారంతా పిటిషన్లు దాఖలు చేశారు. తమకెవ్వరికీ శాశ్వత గృహాలు లేవని తెలిపారు. నిడమర్రు పంచాయతీలోని 250.48 ఎకరాల్లో 10,247 మందికి, నవులూరులోని 215 ఎకరాలు, కృష్ణాయపాలెంలోని 37 ఎకరాల్లో 11,300 మందికి ఇళ్ల స్థలాలిచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. రాజధాని ప్రాంతంలో 5 శాతం భూమిని పేదలకు ఇచ్చే అధికారం ప్రభుత్వానికి ఉందన్నారు.

సారాపై పీడీ కేసులు

- రేటు పెరిగితే బాబుకేం నష్టం?:నారాయణస్వామి

అమరావతి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది మరో 25 శాతం మద్యం దుకాణాలను తగ్గిస్తామని ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి తెలిపారు. సారా తయారీ వెనకున్న సూత్రధారులపై పీడీ యాక్ట్ పెడతామన్నారు. మద్య నిషేధంపై టీడీపీ బురద రాజకీయం చేస్తోందని ఆరోపించారు. సాయంత్రానికి మద్యం దొరకడం లేదంటూ కూలీలతో చంద్రబాబు వ్యాఖ్యానించడం అత్యంత దారుణమన్నారు. సాయంత్రం పెగ్గులు వేసుకోవాలని చెప్పే చంద్రబాబు ఏపీ సీఎంగా చేశారో? తాగుబోతుల సంఘానికి అధ్యక్షుడిగా చేశారో? అర్థం కావడం లేదన్నారు. మద్యం రేట్లు పెంచితే చంద్రబాబు, లోకేశ్‌లకు నష్టం ఏంటని ప్రశ్నించారు. మద్యం బాటిళ్లతో బోండా ఉమ మీడియా భేటీ నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు.

నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

- కేంద్రాలకు వెళ్లేందుకు 'సెంటర్ లొకేషన్ యాప్'

ఇంటర్మీడియట్ పబ్లిక్ (థియరీ) పరీక్షలు బుధవారం ప్రారంభం కానున్నాయి. ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 10, 65,156 మంది హాజరుకానున్నారు. ఇందులో 5,46,368 మంది ఫస్టియర్, 5,18,788 మంది సెకండియర్ విద్యార్థులున్నారు. మొత్తం 1411 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాలు తెలుసుకునేందుకు 'సెంటర్ లొకేషన్ యాప్'ను సిద్ధం చేశారు. పరీక్షా కేంద్రానికి రాకముందే యాప్‌లో హాల్‌టికెట్ నంబర్, పుట్టినతేదీని ఎంటర్‌చేస్తే విద్యార్థి కూర్చునే సీటు వివరాలతోసహా తెలిసేలా ఏర్పాట్లు చేశారు.

ప్రతిభ పరీక్షల్లో మున్సిపల్ పాఠశాలల ఘనత!

జాతీయ స్థాయిలో నిర్వహించే 'నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్' ప్రతిభా పరీక్షల్లో రాష్ట్రంలోని మున్సిపల్ పాఠశాలల విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధించారు. ఈ పరీక్షలో ప్రతి జిల్లాలోని తొలి 10 ర్యాంకుల్లో చాలావాటిని మున్సిపల్ పాఠశాలల విద్యార్థులే పొందినట్లు సమాచారం. మొత్తం 548 మంది ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. ఇది గతేడాది కంటే 13 శాతం అధికమిది. తూర్పు గోదావరి, అనంతపురం జిల్లాల్లో అత్యధికంగా విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. వీరికి ఏడాదికి రూ.12,000 చొప్పున నాలుగేళ్ల పాటు మొత్తం రూ.48,000లను స్కాలర్‌షిప్‌గా అందనుంది. ధర్మవరంలోని మున్సిపల్ పాఠశాలల నుంచి ఏకంగా 63 మంది ఉత్తీర్ణులయ్యారు.

'పోలవరం' బకాయిలు విడుదల చేయండి

- పనులు జాప్యంకాకుండా రివాల్వింగ్ ఫండ్ ఏర్పాటు
- కేంద్ర ఆర్థిక మంత్రికి రాష్ట్ర మంత్రి బుగ్గన వినతి

న్యూఢిల్లీ, మార్చి 3(ఆంధ్రజ్యోతి): పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిన నిధులను తక్షణమే విడుదల చేయాలని ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో మంగళవారం భేటీ అయిన ఆయన రాష్ట్ర అర్థిక పరిస్థితిపై సుదీర్ఘంగా చర్చించారు. పోలవరం పనులు జాప్యం కాకుండా ప్రత్యేకంగా రివాల్వింగ్ ఫండ్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. అనంతరం బుగ్గన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర అర్థిక ఇబ్బందులను పరిష్కరించే విషయంలో కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. రామాయపట్నం పోర్టు, కడప స్టీల్‌ప్లాంట్‌కు నిధులు కోరినట్లు తెలిపారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని విజ్ఞప్తి చేశామన్నారు. రాష్ట్ర బడ్జెట్ నేపథ్యంలో కేంద్రం నుంచి గ్రాంట్లు కోరామన్నారు. అంతకుముందు ఆయన నీతిఆయోగ్ సలహాదారు అవినాశ్ మిశ్రాతో భేటీ అయ్యారు. కేంద్ర వినియోగ వ్యవహారాలు, ప్రజాపంపిణీ శాఖమంత్రి రామ్‌విలాస్ పాసవాన్‌తో భేటీ సందర్భంగా బుగ్గన మాట్లాడుతూ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ పేరుతో గత ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులుచేసి, ఆ నిధులు ఇతర పనులకు వినియోగించిందని, దీంతో కార్పొరేషన్‌కు మార్కెట్ నుంచి డబ్బులు సమకూరే పరిస్థితి లేకుండాపోయిందని ఆరోపించారు. ఆర్థికాభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ మైనస్‌లో లేదని, 8శాతం వృద్ధిలో ఉందని మంత్రి పేర్కొన్నారు.

తుఫాను సాయంగా ఏపీకి 2337 కోట్లు

తుఫాను సహాయక చర్యల కోసం ఆంధ్రప్రదేశ్‌కు మొత్తం రూ.2337 కోట్లు ఇచ్చినట్టు కేంద్రప్రభుత్వం స్పష్టంచేసింది. నేషనల్ సైక్లోన్ రిస్క్ మిటిగేషన్ ప్రాజెక్టు కింద రూ.1,339.44 కోట్లు, తిత్లీ తఫాను సహాయక చర్యల కింద రూ.539.52 కోట్లు, రాష్ట్ర విపత్తు నిధికి రూ.458.1 కోట్లు విడుదల చేసినట్టు తెలిపింది. ఈ మొత్తంలో 219షెల్టర్లు, 698కిలోమీటర్ల రోడ్లు, 34 వంతెనలు, 29.9 కిలోమీటర్ల మేర ఆనకట్టలను నిర్మించడంతో పాటు ముందస్తు తుఫాను హెచ్చరిక వ్యవస్థను ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసినట్టు వివరించింది. ఈ మేరకు లోక్‌సభలో వైసీపీ ఎంపీ వంగా గీత అడిగిన ప్రశ్నకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ మంగళవారం లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు.

ఏపీకి జీఎస్టీ బాకీ లేదు: కేంద్రం

- కాదు, ఒక క్వార్టర్ బకాయి ఉంది: బుగ్గన

జీఎస్టీ, ఐజీఎస్టీ రాబడిలో కేంద్రం నుంచి ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెల్లించాల్సిన బకాయిలు పూర్తిగాచెల్లించినట్టు కేంద్రం తెలిపింది. ఈ రెండు రాష్ట్రాలకు బకాయిలేవీ పెండింగ్ లేవని పేర్కొంది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి అనురాగ్‌సింగ్ ఠాకూర్ మంగళవారం రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు కేవీపీ రామచంద్రరావు అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వక జవాబిచ్చారు. కాగా, ఏపీకి ఒక క్వార్టర్ జీఎస్టీ బకాయిలు కేంద్రం నుంచి రావలసి ఉందని ఇదేరోజు ఏపీ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఢిల్లీలో మీడియాకు చెప్పడం విశేషం.

ఏప్రిల్ 30న ఏపీ ఈసెట్

- ఈ నెల 5 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

జేఎన్‌టీయూ(అనంతపురం), మార్చి 3: ఏపీఈసెట్-2020 నోటిఫికేషన్‌ను అనంతపురం జేఎన్‌టీయూ మంగళవారం విడుదల చేసింది. ఏప్రిల్ 30వ తేదీన జరిగే పరీక్షకు ఈ నెల 5 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. డిప్లమో అనంతరం ఇంజనీరింగ్ రెండో సంవత్సరంలో ప్రవేశాల కోసం ఏపీఈసెట్ పరీక్ష నిర్వహిస్తారు. జేఎన్‌టీయూఏ ఈ పరీక్షను ఆరోసారి నిర్వహిస్తోంది. ఆన్‌లైన్ నెట్ బ్యాంకింగ్‌లో దరఖాస్తు రుసుం రూ.550 చెల్లించాలి. అపరాధ రుసుం రూ.1000తో ఏప్రిల్ 2 వరకూ దరఖాస్తు చేసుకోవచ్చు. హాల్‌టికెట్లు ఏప్రిల్ 23 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. https://sche.ap.gov.in/ecet వెబ్‌సైట్‌లో సిలబస్, మాక్ టెస్టు పేపర్లు విద్యార్థులకు అందుబాటులో ఉంటాయి. ఈ ఏడాది తొలిసారిగా అగ్రికల్చర్ ఇంజనీరింగ్ స్ట్రీమ్ ప్రవేశపెట్టనున్నారు. డిప్లమో అగ్రికల్చర్ ఇంజనీరింగ్ చేసిన వారు దీనికి అర్హులు.

జీఎస్ఎల్వీ రిహార్సల్ సక్సెస్

- రేపు నింగిలోకి గీశాట్-1 ఉపగ్రహం
- నేడు ఎంఆర్ఆర్ ల్యాబ్ సమావేశాలు
- మధ్యాహ్నం 3.43 గంటలకు కౌంట్‌డౌన్

శ్రీహరికోట (సూళ్లూరుపేట), మార్చి 3: ఈ ఏడాది స్వదేశం నుంచి తొలి రాకెట్ ప్రయోగానికి ఇస్రో సిద్ధమైంది. భూ పరిశీలన కోసం అత్యాధునిక జియో ఇమేజింగ్ ఉపగ్రహం గీశాట్-1ను రోదసీలోకి పంపేందుకు తుది ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 5న నెల్లూరు జిల్లాలోని షార్ కేంద్రం నుంచి జీఎస్ఎల్వీ-ఎఫ్10 రాకెట్ ద్వారా గీశాట్‌ను ప్రయోగించనుంది. దీనికోసం రెండవ ప్రయోగ వైదికపై సిద్ధం చేసిన జీఎస్ఎల్వీ-ఎఫ్10 రాకెట్ రిహార్సల్స్‌ను ఇస్రో శాస్త్రవేత్తలు మంగళవారం విజయవంతంగా నిర్వహించారు. బుధవారం మిషన్ రెడీనెస్ రివ్యూ (ఎంఆర్ఆర్), లాంచ్ ఆథరైజేషన్ బోర్డు సమావేశాలు నిర్వహించి రాకెట్ ప్రయోగానికి గ్రీన్‌సిగ్నల్ ఇవ్వనున్నారు. అనంతరం మధ్యాహ్నం 3.43 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభిస్తారు. 26 గంటలపాటు కొనసాగే ఈ కౌంట్‌డౌన్ గురువారం సాయంత్రం 5.43 గంటలకు ముగియగానే రాకెట్ నింగిలోకి దూసుకెళ్లనుంది.

నాటీబాయ్ 14వ సారి..

ఇస్రో శాస్త్రవేత్తలు నాటీబాయ్ (కొంటె కుర్రోడు) అంటూ ముద్దుగా పిలుచుకొనే జీఎస్ఎల్వీ రాకెట్‌ను 14వ సారి ప్రయోగిస్తున్నారు. స్వదేశీ క్రయోజనిక్ ఇంజన్‌తో జరిగే 8వ జీఎస్ఎల్వీ ప్రయోగమిది. ఇప్పటికి ఇస్రో 13 జీఎస్ఎల్వీ రాకెట్లను ప్రయోగించగా 8 విజయవంతమయ్యాయి. రష్యా క్రయోజనిక్ ఇంజన్‌తో 6, స్వదేశీ క్రయోజనిక్ ఇంజన్‌తో 7 జీఎస్ఎల్వీలను ప్రయోగించారు. రష్యా ఇంజన్‌తో ప్రయోగించిన 6 రాకెట్లలో రెండు మాత్రమే విజయవంతమయ్యాయి. రెండు పాక్షిక విజయాలతో సరిపెట్టుకున్నాయి. అయితే స్వదేశీ క్రయోజనిక్ ఇంజన్‌తో ఇప్పటికి 7 ప్రయోగించగా తొలి ప్రయోగం మినహా మిగిలినవి గురితప్పలేదు. ప్రస్తుతం స్వదేశీ క్రయోజనిక్‌తో 8వ జీఎస్ఎల్వీ (జీఎస్ఎల్వీ-ఎఫ్10) ను ఇస్రో ప్రయోగిస్తోంది.

గీశాట్ ఇదే తొలిసారి..

గీశాట్ భారత ఉపఖండాన్ని నిరంతరం పరిశీలిస్తూ అత్యంత స్పష్టమైన చిత్రాలతో పాటు నిజమైన సమయాన్ని సైతం తెలియజేయనుంది. ప్రకృతి విపత్తుల సమాచారాన్ని ముందుగా అందజేయనుంది. దేశంలో వ్యవసాయ, అటవీ, ఖనిజ సంపద, మంచు పర్వతాలు, సముద్ర జలాలను పరిశీలిస్తూ వాటి సమాచారాన్ని తెలియజేస్తుంది. దేశ రక్షణరంగానికి కూడా సేవలందించనుంది. ఇస్రో ఇప్పటి వరకు భూ పరిశీలన ఉపగ్రహాలను సూర్యానువర్తన కక్ష్యలోకి చేరవేసుకొని ఉపయోగిస్తుంది. అయితే భూపరిశీలన కోసం తొలిసారి జియో స్టేషనరీ కక్ష్యలోకి గీశాట్‌ను ప్రయోగిస్తుండటం విశేషం.

ఇక నాబార్డు.. ఏడీబీల దయ!

- సాగు ప్రాజెక్టులకు వాటి రుణాలే దిక్కు
- ప్రాధాన్య ప్రాజెక్టులకు 24,000 కోట్ల రుణం
- రాయలసీమ దుర్భిక్ష నివారణకు 18,000 కోట్లు
- ఆర్థిక శాఖతో జలవనరులశాఖ సమావేశం

అమరావతి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ముందుకు సాగాలంటే.. ఆర్థిక సంస్థలు దయచూపాల్సిన పరిస్థితి నెలకొంది. సీఎం జగన్ ఇటీవల నిర్వహించిన సమీక్షా సమావేశంలో ప్రాధాన్య ప్రాజెక్టులకు రూ.24 వేలకోట్లు, ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి రూ.7,500కోట్లు, రాయలసీమ దుర్భిక్ష నివారణ పథకానికి రూ.18,000 కోట్లు (మొత్తం రూ.49,500కోట్లు) రుణం తీసుకోవాలని జలవనరుల శాఖను ఆదేశించారు. ఆ మేరకు సచివాలయంలో కేపీఎంజీ కన్సల్టెన్సీ సంస్థ ప్రతినిధులతో కలసి ఆర్థికశాఖతో ఆ శాఖ సమావేశమైంది. రూ.49,500కోట్ల రుణాలు పొందేందుకు జల వనరుల శాఖకు ఆర్థిక శాఖ ఆమోదాన్ని ఇచ్చింది. రాయలసీమ దుర్భిక్ష నివారణ పథకం కోసం ఇప్పటికే నాబార్డుతో సంప్రదింపులు జరిపిన జల వనరుల శాఖ.. ప్రాధాన్య ప్రాజెక్టులు, ఉత్తరాంధ్ర సజల స్రవంతి కోసం ఆసియా అభివృద్ధి బ్యాంకు నుంచి రుణం తీసుకునేందుకు కూడా సిద్ధమైంది. ఈ మేరకు ప్రాజెక్టు తుది అంచనాలు, సాంకేతిక కారణాలు, పాలనానుమతులు తదితర వివరాలను ఆర్థిక సంస్థలకు సమర్పించేందుకు జల వనరుల శాఖ సిద్ధమైంది.

రాష్ట్ర బడ్జెట్ 2.6 లక్షల కోట్లు!

- వాస్తవిక ఆదాయం 1.8 లక్షల కోట్లు
- 'జంబో' బడ్జెట్‌కే సర్కారు మొగ్గు... సిద్ధమవుతున్న 2020-21 పద్దు

అమరావతి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): అరకొర ఆదాయం, అంతులేని అప్పులు, రాజీలేని ఖర్చులతో నెట్టుకొస్తున్న ఆర్థికశాఖ మరోసారి జంబో బడ్జెట్ సిద్ధం చేసింది. గత బడ్జెట్ అంచనాలు, వాస్తవిక సంఖ్యలు ఓవైపు ఇబ్బంది పెడుతున్నా మళ్లీ అదే అంకెల గారడీతో 2020-21వార్షిక బడ్జెట్‌ను రూ.2.6లక్షల కోట్లుగా ఖరారు చేసినట్టు సమాచారం. చివరి వరకు బడ్జెట్ వడపోతలు పూర్తయితే మరో

న్యూస్‌మేకర్

'ఆదిత్య రశ్మీ ఉద్ధవ్ ఠాక్రే' అనే నేను... ఇది ఎమ్మెల్యేగా ప్రమాణం చేసిన యువకుడు తల్లికి ఇచ్చిన గౌరవం మాత్రమే కాదు.. ఆ తల్లి అతడిపై చూపిన ప్రభావానికి నిదర్శనం కూడా. మహారాష్ట్రను కనుసన్నలతో శాసించే కుటుంబాన్ని ప్రత్యక్ష ఎన్నికల్లోకి దింపి... భర్తను, కుమారుడిని అధికార సోపానాలు ఎక్కించడం వెనుక ఉన్న ఆమె... రశ్మీ ఠాక్రే. ఇప్పుడు శివసేన అధికార పత్రిక 'సామ్నా' సంపాదకురాలుగా రాష్ట్ర రాజకీయాల మీద తనదైన ముద్ర వేయడానికి ఆమె సిద్ధమయ్యారు.

వారి వెనుక మహా శక్తి!

మహారాష్ట్ర రాజకీయాల్లో ప్రస్తుతం కింగ్‌మేకర్ ఎవరంటే రక్కున వినిపించే పేరు రశ్మీ ఠాక్రే. పార్టీ శ్రేణులు ఆమెను 'వాహినీ సాహెబ్'గా పిలుచుకుంటాయి. 1966లో బాల్ ఠాక్రే శివసేన పార్టీని స్థాపించిన నాటి నుంచీ ఆ పార్టీ తరపున మహారాష్ట్ర ముఖ్యమంత్రులుగా ఇద్దరు నేతలు - మనోహర్ జోషీ, నారాయణ్ రాణే పనిచేశారు. కానీ ఠాక్రే కుటుంబం ఎన్నడూ ప్రత్యక్ష ఎన్నికలలో పోటీ చేయలేదు. బాల్ ఠాక్రే చిన్న కుమారుడు ఉద్ధవ్‌కు ఆ ఆలోచన కూడా లేదు. పార్టీ వ్యవహారాలలో రశ్మి కల్పించుకోవడం మొదలుపెట్టిన తరువాత పరిస్థితులు క్రమంగా మారడం మొదలయింది. ఉద్ధవ్-రశ్మిల పెద్ద కుమారుడు ఆదిత్య గత ఏడాది జరిగిన శాసనసభ ఎన్నికల్లో వర్లీ స్థానం నుంచి పోటీ చేయడం చర్చనీయాంశమయింది. అతణ్ణి ముఖ్యమంత్రిగా చూడడమే ధ్యేయంగా రశ్మి పావులు కదిపారన్న కథనాలు కూడా వినవచ్చాయి. అయితే ఎన్నికల తరువాత ఉత్కంఠ కలిగించే 'నాయకీయత' మధ్య ఉద్ధవ్ ముఖ్యమంత్రి అయ్యారు. ఆదిత్య మంత్రిగా ప్రమాణం చేశారు. 'ఈ పరిణామాలు అన్నిటి వెనుకా ఉన్న శక్తి 'రశ్మి' అంటారు రాజకీయ పరిశీలకులు.

కాంట్రాక్ట్ ఉద్యోగినిగా మొదలై...

ముంబయిలోని దంబ్వీల్ ప్రాంతంలో, ఒక మధ్యతరగతి కుటుంబంలో రశ్మి జన్మించారు. ఆమె తండ్రి మాధవ్ పటాంకర్ వ్యాపారి. తల్లి మీనాతాయ్ గృహిణి. రశ్మి ముంబయి జెజె స్కూల్ ఆఫ్ ఆర్ట్స్‌లో పట్టభద్రురాలు. 1987లో ఎల్ఐసి '180 రోజుల పథకం' పేరిట కాంట్రాక్ట్ ఉద్యోగుల కోసం ఒక పథకాన్ని ప్రవేశపెట్టింది. రశ్మి అందులో చేరారు. అక్కడే బాల్ ఠాకరే తమ్ముడి కొడుకు, ప్రస్తుత మహారాష్ట్ర నిర్మాణ సేన అధినేత రాజ్ ఠాక్రే సోదరి జయవంతితో ఆమెకు స్నేహం ఏర్పడింది. రశ్మికి ఉద్ధవ్‌ను జయవంతి పరిచయం చేశారు. ఆయనకూ, రశ్మికీ మధ్య ప్రేమ చిగురించింది. 1989లో వారు వివాహం చేసుకున్నారు.

రాజకీయ ఆకాంక్షలు ఎక్కువే!

మొదట్లో ఉద్ధవ్ వైల్డ్ ఫోటోగ్రఫీని వృత్తిగా ఎంచుకున్నారు. ఒక యాడ్ ఏజెన్సీ కూడా నడిపారు. అది సక్సెస్ కాలేదు. రాజకీయాలంటే ఉద్ధవ్‌కు మొదటి నుంచీ పెద్దగా ఆసక్తి లేదు. కానీ అధికారానికి ఉన్న శక్తి రశ్మికి బాగా తెలుసు. "రశ్మి పెద్దగా మాట్లాడదు. కానీ ఆమె పట్టుదల ఉన్న మనిషి. ఎప్పుడూ తనను తాను బిజీగా ఉంచుకుంటుంది. తల్లితండ్రులతో, అత్తమామలతో ఆమెకు మంచి అనుబంధం ఉంది. బలమైన కుటుంబ బంధాలే పిల్లల్లో మంచి విలువలు పెంచుతాయని ఆమె గట్టిగా నమ్ముతుంది. అధికారం, పేరుప్రతిష్ఠలు ఆమె తలకు ఎక్కకపోవడానికి కారణం" అదే అని ఆమె మేనమామ దిలీప్ చెబుతారు. బాల్ ఠాక్రే అస్వస్థతకు గురైనప్పుడు- ఆయన ఆరోగ్యం గురించి వాకబు చేయడానికి 'మాతోశ్రీ'కి వచ్చే శివసైనికులకు ఆతిథ్యం ఇచ్చే బాధ్యతలను రశ్మి స్వీకరించారు. ఉద్ధవ్, రాజ్‌లలో బాల్ ఠాక్రే తరువాత శివసేన అధినేత ఎవరనే ప్రశ్న వచ్చినప్పుడు... ఉద్ధవ్ వైపు బాల్ ఠాక్రే మొగ్గుచూపేలా చేసింది ఆమేనని ఆ కుటుంబ ఆంతరంగిక వర్గాల కథనం. ఈ పరిణామంతో 2006లో శివసేన నుంచి రాజ్ ఠాక్రే బైటికి వెళ్ళి సొంత పార్టీ పెట్టుకున్నారు. అదే సంవత్సరం పార్టీ పత్రిక 'సామ్నా' సంపాదకుడిగా ఉద్ధవ్ బాధ్యతలు తీసుకున్నారు. రాజకీయాలంటే విముఖంగా ఉంటూ, తండ్రి కోరిక మేరకు ప్రచార కార్యక్రమాలకు మొక్కుబడిగా వెళ్ళి వచ్చే ఉద్ధవ్‌లో రాజకీయమైన ఆకాంక్షలు పెరగడానికి 'సామ్నా' దోహదం చేసింది. బాల్ ఠాక్రే మరణం తరువాత పార్టీని నడిపించడంలో ఉద్ధవ్‌కు రశ్మి అందించిన అండదండలు కలిసి వచ్చాయి. శివసేన మహిళా విభాగం నాయకత్వాన్ని రశ్మి తన చేతుల్లోకి తీసుకున్నారు. భర్త మాదిరిగా కాకుండా కుమారుడు ఆదిత్యను పంతొమ్మిదేళ్ళకే రాజకీయాల్లోకి వచ్చేలా ప్రోత్సహించారు. పార్టీ యువజన విభాగం అధ్యక్షుడయ్యేలా చూశారు.

భర్త, కుమారులతో...

అధికార కేంద్రంగా...

బాల్ ఠాక్రే జీవించి ఉన్నంత వరకూ మహారాష్ట్ర రాజకీయాలను శాసించారు. అయితే ఎన్నికల్లో పోటీ చేసే ఆలోచన ఎవరూ చేయలేదు. అలాంటిది ఆ కుటుంబం ఎన్నికల రాజకీయాల్లోకి రావడానికీ, ముఖ్యంగా ఉద్ధవ్‌ను ఒప్పించడానికీ, ఆదిత్య ఠాక్రే మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో నిలబడడానికీ రశ్మి ప్రోత్సాహమే కారణం. మొత్తానికి ఉద్ధవ్ ఠాక్రే సీఎం అయ్యారు. ఆదిత్య ఠాక్రే మంత్రి పదవి అలంకరించారు. దీంతో ఇప్పుడు శివసేనలో రశ్మి కీలక అధికార కేంద్రంగా మారారు. బాల్ ఠాక్రే, తరువాత ఉద్ధవ్ ఠాక్రే నిర్వహించిన 'సామ్నా' సంపాదక బాధ్యతలను రశ్మి అందుకోవడం దేనికి సంకేతమనేది కాలమే చెబుతుంది!

మూగ బొమ్మ కాదు!

రశ్మికి సంగీతం అంటే ఇష్టం. ఉస్తాద్ గులాం అలీ గజల్స్‌కు ఆమె వీరాభిమాని. ఆమె గొంతు చాలా శ్రావ్యంగా ఉంటుంది. శాస్త్రీయ సంగీతంలో శిక్షణ తీసుకోకపోయినా పాటలు బాగా పాడతారు. ఉద్ధవ్-రశ్మిల చిన్న కుమారుడు తేజస్ విదేశాల్లో చదువుతున్నారు. కుటుంబ నిర్వహణ, పార్టీ వ్యవహారాలు, ఎన్నికల వ్యూహాల్లో రశ్మి మాటే చెల్లుబాటు అవుతుంది. ఆమె క్రియాశీలక రాజకీయాల్లోకి రావడానికి 'సామ్నా' బాధ్యతలు మొదటి అడుగు కావచ్చన్నది రాజకీయ విశ్లేషకుడు ప్రతాప్ అస్సే అభిప్రాయం. "సామ్నా బాధ్యతలను కేవలం అలంకారప్రాయంగా పరిగణించకూడదు. రశ్మి పోషించబోయే పాత్ర చాలా శక్తిమంతంగా ఉంటుంది. ఆమెది దేన్నయినా పేరుకు మాత్రమే స్వీకరించే స్వభావం కాదు. కేవలం మూగ బొమ్మగా ఉండపోవడానికి ఆమె ఇష్టపడరు" అని శివసేన రాజ్యసభ మాజీ సభ్యుడు భరత్ కుమార్ స్పష్టం చేస్తున్నారు. అయితే జర్నలిజంలో కనీస అనుభవం లేని రశ్మికి 'సామ్నా' సంపాదక బాధ్యతలు అప్పగించడం ... పార్టీ పత్రిక కుటుంబ పత్రికగా మారిపోయిందనడానికి నిదర్శనం అనీ, అది తప్పుడు నిర్ణయమనీ ప్రకాశ్ అకోల్కర్ లాంటి రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

సంకల్పం

అమ్మ చేతి గోరుముద్దలు తినలేదు. నాన్న భుజాలపై ఆడుకోలేదు. పుట్టుకతోనే కళ్లు లేకపోయినా ఈ సమాజం ఆదరించలేదని అధైర్యపడలేదు. ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఎదురుచూడకుండా... తనలాంటి ఎందరో అనాథలకు చుక్కాని కావాలనుకుంది. తెగిన గాలిపటం లాంటి వారి బతుకు బాగు కోసం పరిశోధిస్తూ... పరితపిస్తోంది. ముంబయి ఐఐటీలో రీసెర్చ్ స్కాలర్ సావిత్రి కథ ఇది. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన 'అంతర్జాతీయ అనాథల సదస్సు'లో పాల్గొన్న సావిత్రి స్ఫూర్తి గాథ ఆమె మాటల్లోనే...

'చీకటి'లో వెలుగు పువ్వు

"విధి ఆడిన ఆటలో కీలు బొమ్మను నేను. పెద్ద పెద్ద భవంతులు... ఆ పక్కనే ఉన్న బస్తీ... ముంబయిలోని ఘట్కోపర్ మాది. అక్కడే పుట్టానని బస్తీవాళ్లు చెబితేనే తెలిసింది. నేను కడుపులో ఉన్నప్పుడే నాన్న రామచంద్ర గుప్తా మరణించారు. నాకు మూడేళ్లు వచ్చే సరికి మా అమ్మ నంద ఈ లోకం వదిలి వెళ్లిపోయింది. 'అమ్మా... నాన్నా'... అని పిలవకుండానే వాళ్లిద్దరూ నాకు దూరమయ్యారు. ఇక పుట్టుకతోనే నా రెండు కళ్లూ పోయాయి. ఈ ప్రపంచం ఎలా ఉంటుందో చూడలేని దుస్థితి. మా తాతవాళ్లు నన్ను అక్కడి మిషనరీ పాఠశాలలో చేర్పించారు. అప్పుడప్పుడూ వచ్చి చూసివెళ్లేవారు. క్రమంగా వారూ రావడం మానేశారు. చివరకు అనాథగా మిగిలిపోయాను. స్కూలు చర్చిలో ఫాదర్లు, తోటి విద్యార్థులు... నాకు అన్నీ వాళ్లే! ఇంటర్ తరువాత 'నిర్మలా నికేతన్'లో బీఎస్‌డబ్ల్యూ డిగ్రీ, 'టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్'లో ఎంఎస్‌డబ్ల్యూ పూర్తి చేశాను. సామాజిక సేవా దృక్పథంతోనే ఈ కోర్సులు చేశాను. నాలాగా మరే అనాథా బాధపడకుండా చూడాలనేది నా ఉద్దేశం.

అన్నీ బాధలే...

అనుకున్నట్టుగానే పీజీ అవ్వగానే సేవా కార్యక్రమాల్లో మరింత చురుకైన పాత్ర పోషించడం మొదలుపెట్టాను. ఒకసారి నాగపూర్‌లో క్యాంపు కోసం రైల్లో బయలుదేరాను. నాగపూర్‌లో రైల్వే స్టేషన్‌లో పట్టు తప్పి, ప్లాట్‌ఫామ్ మీద నుంచి పట్టాలపై పడ్డాను. కాళ్లకు బలమైన దెబ్బలు తగిలాయి. దీంతో సర్జరీ చేయించుకున్నా. దానివల్ల ఆ తరువాత నాకు ఆరోగ్య సమస్యలు తలెత్తాయి. అప్పుడప్పుడూ ఫిట్స్ వస్తుంటాయి. రోజూ మందులు వేసుకోవాలి. లేదంటే కదలడమే కష్టం. అయినా నా సంకల్పం ముందు ఇవేవీ పెద్ద సమస్యలుగా అనిపించలేదు.

అవహేళనలు కొత్తకాదు...

మహిళను... ఏ దిక్కూ లేనిదాన్ని. కళ్లు లేనిదాన్ని. అయినా ఈ సమాజం నన్ను గుండెల్లో పెట్టుకోలేదు. కనీసం కనికరం కూడా చూపలేదు. పైగా గుడ్డిదానివంటూ అవహేళన చేశారు. చదువుకొంటానంటే... 'నీవల్ల ఏమవుతుంద'ని అవమానించారు. రోజూ కడుపు నిండినా నిండకపోయినా... బాధతో కన్నీటి ధారలు మాత్రం ఆగేవి కావు. కానీ ఎవరికి చెప్పుకోవాలి? ఈ బాధను ఎలా దిగమింగాలి? ఏడవని రోజు లేదు. పడని కష్టం లేదు. ఎవరి కోసం బతకాలి? దీనికన్నా చనిపోవడమే మేలనిపించిన సందర్భాలూ ఉన్నాయి. అంతలోనే నాకు నేను ధైర్యం చెప్పుకొనే దాన్ని. 'నేను బతకాలి. నాలాంటి మరో పదిమంది అనాథలనైనా బతికించాలి' అని ఓ రోజు దృఢంగా నిశ్చయించుకున్నా. కొందరు మంచి స్నేహితుల సహకారం తోడవ్వడంతో ఈ సవాళ్లను ఎదుర్కొని నిలబడగలుగుతున్నా.

> ఏ సమస్యకైనా మూలాలు తెలుసుకొంటేనే దాన్ని సంపూర్ణంగా పరిష్కరించగలుగుతాం. అనాథల స్థితిగతులు తెలుసుకునేందుకు ప్రస్తుతం ఐఐటీ- ముంబయిలో 'వల్నరబిలిటీ ఆఫ్ ఆర్ఫన్ ఇన్ ద కంటెస్ట్ ఆఫ్ సిటిజన్‌షిప్' అంశంపై పరిశోధన చేస్తున్నా. అనాథల హక్కుల కోసం పోరాడేందుకు ఈ పరిశోధన ఉపయోగపడుతుంది.

వారి కోసం పరిశోధన...

ఒక పక్క సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూనే మరోవైపు అనాథల స్థితిగతులు తెలుసుకొనే ప్రయత్నం చేస్తున్నా. ఎందుకంటే ఏ సమస్యనైనా మూలాలు తెలుసుకొంటేనే సంపూర్ణంగా పరిష్కరించగలుగుతాం. అందుకోసం ప్రస్తుతం ఐఐటీ- ముంబయిలో 'వల్నరబిలిటీ ఆఫ్ ఆర్ఫన్ ఇన్ ద కంటెస్ట్ ఆఫ్ సిటిజన్‌షిప్' అంశంపై పరిశోధన చేస్తున్నా. అనాథల హక్కుల కోసం పోరాడేందుకు ఈ పరిశోధన ఉపయోగపడుతుంది.

పరిశోధనలో భాగంగా వివిధ ప్రాంతాల్లోని అనాథలను కలుస్తున్నాను. ఈ సందర్భంగా నా దృష్టికి వచ్చిన ప్రధాన సమస్య... వారికి ఎలాంటి గుర్తింపు పత్రాలూ లేకపోవడం! ఇది నిజంగా బాధాకరం. 2016లో నాకు ఆధార్ కార్డు వచ్చింది. కానీ వివిధ మిషనరీలు, హాస్టళ్లలో ఉంటుండడం వల్ల శాశ్వత చిరునామా లేదు. ఇప్పుడు నాకు 34 సంవత్సరాలు. అయినా ఓటు హక్కు రాలేదు. నా ఒక్కదానిదే కాదు... అనాథలందరిదీ ఇదే పరిస్థితి.

అందరికీ 'గుర్తింపు' ఉండాలి...

ప్రస్తుతం నా నినాదం ఒక్కటే... 18 ఏళ్లు నిండిన ప్రతి అనాథకూ ప్రభుత్వం గుర్తింపు కార్డునివ్వాలి. వసతి గృహాలు, ఆశ్రమాల్లో ఉండేవారందరినీ గుర్తించాలి. రాజ్యాంగంలో అన్ని వర్గాలవారి గురించీ ఉంది కానీ... అనాథల ప్రస్తావన లేదు. తండ్రెవరో... తల్లెవరో... ఎక్కడ పుట్టామో తెలియకుండా... ఏ గుర్తింపూ లేకుండా బతుకుతున్నాం. భారతీయులమన్న భావన తప్ప ఈ దేశ పౌరులమని చెప్పుకొనేందుకు మాకు ఏ ఆధారమూ లేదు. దీనివల్ల పలు ప్రభుత్వ పథకాలకు కూడా నోచుకోని దుస్థితి మాది.

ఆ బాధ్యత ప్రభుత్వానిదే...

ఏ దిక్కూ లేని మాలాంటివాళ్లకు ప్రభుత్వమే పెద్ద దిక్కవ్వాలి. అనాథలను అక్కున చేర్చుకోవాల్సిన బాధ్యత దానిదే. రోడ్లపై బతుకీడుస్తున్న అభాగ్యుల్లో చాలామంది నేరాల వైపు వెళుతున్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటుపడుతున్నారు. తమకెవ్వరూ లేరన్న నిర్వేదంలో... ఆలనా పాలనా లేక గతి తప్పి ప్రవర్తిస్తున్నారు. వారిని సరైన మార్గంలో నడిపించి, ప్రయోజకులను చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి. అనాథల వివరాలు సేకరించి, వారందరికీ గుర్తింపు కార్డులివ్వాలి. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలి. ఇవన్నీ సాధించేవరకూ నా పోరాటం ఆగదు."

• బయ్యదామోదర్

ఫొటోలు: పాదం నర్సింగ్

విశేషం

స్టూడెంట్.. జిల్లా కలెక్టర్!

బాగా చదివి కలెక్టర్ కావాలనే కోరిక చాలామంది విద్యార్థులకు ఉంటుంది. అయితే పాఠశాలలో విద్యార్థిగా ఉన్నప్పుడే ఆ కల నిజమైతే అంతకన్నా ఆనందం ఉండదు. ఈ ఏడాది మహిళా దినోత్సవం బాలికలకు అలాంటి ఓ చక్కని అవకాశం కల్పించింది. మహారాష్ట్రలోని బుల్ఢానా జిల్లా కలెక్టర్ సుమన్ రావత్ చంద్ర బాలికల్లో ఆత్మవిశ్వాసం పెంచడానికి మహిళా దినోత్సవం ముంగిట వారం రోజుల పాటు 'ఒక్కరోజు కలెక్టర్' పేరుతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

చదువులో మెరికల్లా ఉన్న విద్యార్థినులను ఎంపికచేసి వారం రోజుల పాటు రోజుకొకరు చొప్పున కలెక్టర్‌గా విధులు నిర్వహించే అరుదైన అవకాశం కల్పించారు. దాన్ని అందిపుచ్చుకొని జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన పూనమ్ దేశ్‌ముఖ్ అనే విద్యార్థిని మొదటి రోజు కలెక్టర్‌గా పనిచేసింది. ఆమె కలెక్టర్ సీట్లో కూర్చొని శ్రద్ధగా ఫైళ్లను తిరగేస్తున్న ఫొటోలను మహారాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం ట్విట్టర్ ఖాతాలో ఉంచింది. ఆ ఫోటోలు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. 'పూనమ్ కలెక్టర్‌గా తన విధులను చాలా చక్కగా నెరవేర్చింది, ఈ అవకాశం ఆమెలో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది' అని కలెక్టర్ సుమన్ రావత్ చంద్ర ట్వీట్ చేశారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంచి కార్యాక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ ప్రజల మనసులు గెలుచుకున్నారు.

పేరెంటచ్

కళ్లు అలసిపోకుండా...

పరీక్షల వేళ... ఎక్కువ గంటలు చదవడం అన్నది ఏ విద్యార్థికైనా తప్పదు. అస్తమానం పుస్తకంలోనే తలదూర్చడం వల్ల కళ్లు అలసిపోతాయి. నిజానికి దగ్గరి వస్తువుల్ని, దూరపు వస్తువుల్ని మార్చి మార్చి చూడటం అనేది సహజంగా జరగాలి. ఇది కంటి ఆరోగ్యానికి మంచిది. కళ్ల అలసటను అరికట్టాలంటే పాటించాల్సిన నియమాలివి...

- చదవడానికి కూర్చునే చోటు ఎలా ఉండాలంటే... వెలుతురు ధారాళంగా పడాలి. దాంతోపాటే మధ్యలో దూర ప్రదేశాలను చూడటానికి వీలుగా ఉండాలి. అందుకోసం కారిడార్‌లోనో లేదా కిటికీ పక్కనో కూర్చోవాలి. ఒకవేళ ఉన్న గదిలో అలాంటి వెసులుబాటు లేకపోతే, ఎదురుగా పెద్ద అద్దమైనా అమర్చుకోవాలి. అద్దంలోంచి చూడటం ద్వారా కూడా కంటి ఒత్తిడి కొంత తగ్గుతుంది.
- ఇంట్లో గదులు చిన్నగా ఉంటే... చదవడం మొదలెట్టిన ప్రతి 40 నిమిషాలకు ఒకసారి కుర్చీలోంచి లేచి గది వెలుపల 5 నిమిషాల పాటు అటూఇటూ తిరగాలి.
- పరీక్షల దృష్టితో చూస్తే, ఎంత చదివాం అనేదాని కన్నా, ఎంత జ్ఞాపకం పెట్టుకున్నాం అన్నదే ముఖ్యం! రాత్రి అయ్యే సరికి సహజంగానే కళ్లు అలసిపోయి ఉంటాయి. ఆ సమయంలో ఎంత చదివినా, విషయాన్ని గ్రహించడంగానీ, జ్ఞాపకం పెట్టుకోవడంగానీ తక్కువగానే ఉంటుంది. అందువల్ల రాత్రివేళ కన్నా, పొద్దున్నే చదవడం వల్ల ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. ఒకవేళ రాత్రివేళ చదవడం తప్పనిసరైతే, మసక వెలుగు కాకుండా, సరిపడా వెలుగు ఉండే ఏర్పాట్లు చేసుకోవాలి.
- ఎక్కువ గంటలు చదువుతున్నప్పుడు సహజంగానే కంటి రెప్పలు కొట్టుకోవడం తగ్గిపోతుంది. దానివల్ల కళ్లు పొడిబారడం గానీ, మసకబారడం గానీ జరుగుతుంది. కొందరికైతే కళ్లు మండుతాయి కూడా. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని మధ్య మధ్య తరచూ కళ్లను టపటపలాడించాలి. దీనివల్ల కళ్లు తేమగా ఉండి, చదవడంలో ఇబ్బంది అనిపించదు.

బెటర్ లైఫ్

ఎటువైపు వెళ్లాలి?

నేను ఎం.బీ.ఏ పూర్తి చేసి మూడేళ్లవుతోంది. మొదటి నుంచీ ఏదో ఒక వ్యాపారం చేయాలే తప్ప, ఉద్యోగం చేయకూడదనుకున్నా. కార్పొరేట్ వ్యవస్థలను చూస్తుంటే భయమేస్తోంది. అన్ని రంగాల్లోకి ఈ వ్యవస్థలు చొరబడుతున్నాయి. ఈ స్థితిలో నాలాంటి ఒక సామాన్యురాలు వ్యాపార రంగంలోకి ప్రవేశించడం గానీ, అందులో నిలదొక్కుకోవడం గానీ సాధ్యమయ్యే పనేనా? ఏదో అనుకోవడమే తప్ప వ్యాపారపరంగా ఏమీ చేయలేనేమోనన్న ఆత్మన్యూనత క్రమక్రమంగా నాలో గూడుకట్టుకుంటోంది. దిగులూ, ఆందోళన పెరుగుతున్నాయి. ప్రస్తుతం ఒక రకమైన స్తబ్దత నన్ను ఆవరించింది. ఎంతకూ కొలిక్కిరాని అంతర్మథనంతో ఏళ్లు గడిచిపోతున్నాయి. పైగా ఇంటా బయటా నెగెటివ్ వ్యాఖ్యలు చేస్తున్నారు. నాలోని స్తబ్దతకు కారణమేమిటో, నేను వెళ్లాల్సిన మార్గమేమిటో మీరే సూచించండి.

- జి. సారిక, వైజాగ్

మీరన్నట్లు కార్పొరేట్ వ్యవస్థలు దూకుడుగా అన్ని రంగాల్లోకీ చొచ్చుకు వస్తున్నాయి. కాకపోతే వాటికి తమదైన ఒక ఆలోచనా విధానం ఉంటుంది. అయితే ఎక్కువ మంది తక్కువ ఉత్పత్తి చేసే రంగాల్లోకి గానీ, ఎక్కువ శ్రమతో తక్కువ లాభం వచ్చే రంగాల్లోకి గానీ కార్పొరేట్ సంస్థలు వెళ్లవు. వెళ్లలేవు కూడా. ఉదాహరణకు చేనేత వస్త్రాల పనిలోకి అవి ఎప్పుడూ వెళ్లవు. ఎందుకంటే అక్కడ ఎక్కువ శ్రమ... తక్కువ ఉత్పత్తి, తక్కువ లాభం ఉంటాయి. అలాగే సృజనాత్మకతే ప్రధాన స్థానంలో ఉండే రంగాల్లోకి కూడా వెళ్లవు. వాటిల్లోకి వెళితే పెద్దగా లాభాలు ఉండవనీ, ఆ మాటకొస్తే నష్టాల పాలయ్యే అవకాశాలే ఎక్కువనీ వాటికి బాగా తెలుసు.

అయితే కార్పొరేట్ వ్యవస్థలు దూరంగా ఉంచే అలాంటి రంగాల్లోకి ప్రవేశించడంలోనే సామాన్యుల వివేకం ఉంది. భారీ లాభాలు ఆశించకపోవడమే కాదు, సాధారణ జీవనం లభించినా చాలనుకోవడం వల్ల వీరు ఇక్కడ నిలబడతారు. తక్కువ ఉత్పత్తి, తక్కువ లాభాలు వచ్చినా సరిపెట్టుకుంటారు. ఆ తత్వమే ఈ రంగాల్లో నిలదొక్కుకునేలా చేస్తుంది. అందువల్ల కార్పొరేట్ రంగాలు దూసుకు వచ్చేస్తున్నాయని కంగారు పడకుండా, తమకు అందుబాటులో ఉన్న రంగాల్లో అడుగుమోపాలి. మీరు ఏ రకమైన వ్యాపారం చేయాలనుకుంటున్నారో స్పష్టత ఉందా? ఒకవేళ మీకు స్పష్టత ఉంటే, ఆ రంగంలో కొంత అనుభవం సంపాదించడం ముఖ్యం. ఆ అనుభవం కోసమైనా, అదే తరహా వ్యాపారం చేసే ఏదైనా ఒక కంపెనీలో కొంతకాలం ఉద్యోగం చేయక తప్పదు మరి!!

- డాక్టర్ ప్రవీణ్‌కుమార్ చింతపంటి
కన్సల్టెంట్ సైకియాట్రిస్ట్, హైదరాబాద్

ఆంధ్రజ్యోతి

జాబ్ కార్నర్

ఫీల్డ్ ఇంజనీర్

ఖాళీలు 36

పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. వివరాలు...

- పోస్టుల వారీగా ఖాళీలు: ఫీల్డ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్, సివిల్) - 20, ఫీల్డ్ సూపర్‌వైజర్ (ఎలక్ట్రికల్, సివిల్) - 16
- అర్హత: సంబంధిత సబ్జెక్టుల్లో ఇంజనీరింగ్ డిప్లొమా, ఇంజనీరింగ్ డిగ్రీ, అనుభవం.
- వయసు: 29 ఏళ్లు (మార్చి 6 నాటికి)
- ఎంపిక: స్క్రీనింగ్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్.
- దరఖాస్తుకు చివరి తేదీ: మార్చి 6, 2020.
- వెబ్‌సైట్: www.powergridindia.com

సివిల్ ఇంజనీర్

ఖాళీలు 35

రైట్స్ లిమిటెడ్ సివిల్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. వివరాలు...

- అర్హత: సివిల్ సబ్జెక్టుతో బీఈ / బీటెక్ / బీఎస్సీ, అనుభవం.
- ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్.
- దరఖాస్తుకు చివరితేదీ: మార్చి 23, 2020.
- వెబ్‌సైట్: https://rites.com/

ఇంజనీర్

ఖాళీలు 90

కోల్ ఇండియా లిమిటెడ్, ఎన్‌టీపీసీ, ఐఓసీఎల్, ఎఫ్‌సీఐఎల్ అనుబంధ సంస్థ అయిన హిందుస్థాన్ ఉర్వరక్ అండ్ రసాయన్ లిమిటెడ్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- విభాగాలు: కెమికల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్
- అర్హత: సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ / బీటెక్ / బీఎస్సీ, గేట్-2019 స్కోర్.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్.
- దరఖాస్తుకు చివరి తేదీ: మార్చి 15, 2020.
- వెబ్‌సైట్: https://hurl.net.in/

డిప్యూటీ ఇంజనీర్

ఖాళీలు 20

హెచ్ఎంటీ మెషీన్ టూల్స్ లిమిటెడ్ (బెంగళూరు) సేల్స్ - సర్వీసింగ్ - ప్రొడక్షన్ విభాగంలో డిప్యూటీ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- అర్హత: సంబంధిత సబ్జెక్టుల్లో ఇంజనీరింగ్ డిగ్రీ, అనుభవం.
- దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్.
- దరఖాస్తుకు చివరి తేదీ: మార్చి 20, 2020.
- వెబ్‌సైట్: www.hmtindia.com

భారత్ ఎలక్ట్రానిక్స్

ఖాళీలు 24

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్) - బెంగళూరు, ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన డిప్యూటీ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- అర్హత: బీఈ / బీటెక్ (కంప్యూటర్ సైన్స్), అనుభవం.
- ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
- దరఖాస్తుకు చివరి తేదీ: మార్చి 21, 2020.
- వెబ్‌సైట్: www.belindia.in

సైంటిస్ట్

ఖాళీలు 150

దేశంలో బంగారు నగలు సహా వివిధ పదార్థాలకు నాణ్యత ప్రమాణాలు నిర్దేశించే చట్టబద్ధమైన సంస్థ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) సైంటిస్ట్ - బి పోస్టుల భర్తీ కోసం దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టులు - ఖాళీలు.. మెకానికల్ ఇంజనీరింగ్ - 48, మెటలర్జీకల్ - 25, సివిల్ ఇంజనీరింగ్ - 7, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ - 19, ఈసీఈ - 5, కంప్యూటర్ ఇంజనీరింగ్ - 11, ఫుడ్ టెక్నాలజీ - 14, కెమికల్ ఇంజనీరింగ్ - 16, బయో మెడికల్ ఇంజనీరింగ్ - 3, బయోటెక్నాలజీ - 1, పెట్రో కెమికల్ ఇంజనీరింగ్ - 1.
- అర్హత: 60 శాతం (50 శాతం ఎస్సీ / ఎస్టీలకు) మార్కులతో సంబంధిత బ్రాంచ్‌లలో ఇంజనీరింగ్ డిగ్రీ, 2018/19/20 గేట్ స్కోర్.
- వయసు: 30 ఏళ్లు (మార్చి 31, 2020 నాటికి)
- ఎంపిక విధానం: వచ్చిన దరఖాస్తులను 2018/19/20 గేట్ స్కోర్ ఆధారంగా షార్ట్‌లిస్ట్ చేస్తారు. వీరికి ఢిల్లీలో ఇంటర్వ్యూ నిర్వహిస్తారు. ఈ ప్రక్రియలో గేట్ స్కోర్‌కు 85 శాతం, ఇంటర్వ్యూకు 15 శాతం వెయిటేజీ ఉంటుంది.
- దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
- దరఖాస్తుకు చివరి తేదీ: మార్చి 31, 2020
- వెబ్‌సైట్: https://bis.gov.in/

ప్రాజెక్ట్ సైంటిస్ట్

ఖాళీలు 36

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియోరాలజీ (ఐఐటీఎం) -పుణే ఒప్పంద ప్రాతిపదికన పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టుల వారీగా ఖాళీలు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ - 1, ప్రాజెక్ట్ సైంటిస్ట్ - 34, కంప్యూటర్ అప్లికేషన్ సపోర్ట్ సైంటిస్ట్ - 1.
- అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్స్ డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ, అనుభవం.
- ఎంపిక: రాతపరీక్ష / ఇంటర్వ్యూ ఆధారంగా.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్
- దరఖాస్తుకు చివరితేదీ: మార్చి 29, 2020.
- వెబ్‌సైట్: www.tropmet.res.in

మేనేజ్‌మెంట్ ట్రెయినీ

ఖాళీలు 42

సింగరేణి కాలరీస్ లిమిటెడ్ - కొత్తగూడెం, మేనేజ్‌మెంట్ ట్రెయినీ పోస్టుల భర్తీ కోసం దరఖాస్తులు కోరుతోంది. వివరాలు..

- దరఖాస్తు: ఆన్‌లైన్
- దరఖాస్తు ప్రక్రియ ప్రారంభ తేదీ: మార్చి 4, 2020
- వెబ్‌సైట్: https://scclmines.com

టీచింగ్ పోస్టులు

ఖాళీలు 50

మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ - హైదరాబాద్.. పలు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- భర్తీ చేసే పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, హెచ్ఓడీ, సెక్షన్ ఆఫీసర్, ఎల్‌డీసీ, లైబ్రరీ అసిస్టెంట్.
- సబ్జెక్టులు: ఎడ్యుకేషన్, పొలిటికల్ సైన్స్, సోషల్ వర్క్, కెమిస్ట్రీ, ఆటోమొబైల్ ఇంజనీరింగ్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ తదితరాలు.
- దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా
- దరఖాస్తుకు చివరి తేదీ: మార్చి 27, 2020.
- వెబ్‌సైట్: http://manuu.edu.in/

మోటార్ డ్రైవర్ కమ్ మెకానిక్

ఖాళీలు 14

సర్వే ఆఫ్ ఇండియా, మోటార్ డ్రైవర్ కమ్ మెకానిక్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- అర్హత: పదో తరగతి, హిందీ / ఇంగ్లీష్ భాషా నైపుణ్యం, సంబంధిత వాహనాల డ్రైవింగ్ లైసెన్స్.
- ఎంపిక విధానం: రాత పరీక్ష, స్కిల్ / ప్రాక్టికల్ టెస్ట్ ఆధారంగా.
- దరఖాస్తుకు చివరి తేదీ: మార్చి 31, 2020
- వెబ్‌సైట్: www.surveyofindia.gov.in

జూనియర్ రిసెర్చ్ ఫెలో

ఖాళీలు 18

డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీఓ)కి చెందిన సాలిడ్ స్టేట్ ఫిజిక్స్ ల్యాబొరేటరీ (ఎస్ఎస్‌పీఎల్) - న్యూఢిల్లీ, జూనియర్ రిసెర్చ్ ఫెలో (జేఆర్ఎఫ్) ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- అర్హత: సంబంధిత సబ్జెక్టుల్లో మాస్టర్స్ డిగ్రీ.
- దరఖాస్తు విధానం: ఈమెయిల్ ద్వారా.
- వెబ్‌సైట్: www.drdo.gov.in

విద్య

వినూత్నం

రబ్బరు బ్యాండ్‌లతో డ్రెస్

నూలుతో తయారుచేసిన బట్టలు చూసుంటారు. పట్టుతో తయారుచేసిన వస్త్రాల గురించి తెలిసే ఉంటుంది. కానీ రబ్బరు బ్యాండ్లతో తయారుచేసిన దుస్తులను ఎప్పుడైనా చూశారా? జపాన్‌లో ఓ విద్యార్థిని పూర్తిగా రబ్బరు బ్యాండ్లతో ప్రత్యేకమైన దుస్తులు తయారుచేసి అందరి దృష్టిని ఆకర్షించింది. టామా ఆర్ట్ యూనివర్సిటీలో చదువుతున్న రీ సకామోటో అనే విద్యార్థిని ప్రాజెక్టులో భాగంగా అందరికన్నా ప్రత్యేకంగా దుస్తులు తయారుచేయాలనుకుంది. ఇందుకోసం కాటన్ బదులు రబ్బరు బ్యాండులను ఎంచుకుంది. రబ్బరు బ్యాండులను సేకరించింది. ఇంటివద్ద ఓపికగా ఒక్కో రబ్బరు బ్యాండును అల్లుతూ డ్రెస్ తయారుచేసింది. ఇందుకోసం కొన్ని వేల రబ్బరు బ్యాండులను ఉపయోగించింది. సకామోటో తయారుచేసిన డ్రెస్‌ను చూసిన వారందరూ ఆమె వినూత్నమైన ఆలోచనకు హ్యాట్సాఫ్ చెబుతున్నారు.

చుక్కలు కలిపి రంగులు వేయండి

కనిపెట్టండి చూద్దాం!

ఈ బొమ్మలో కొన్ని తప్పులున్నాయి. వాటిని కనిపెట్టండి.



జవాబు: 1. అమ్మాయి తలపై 2. బుట్టపై కర్టెన్ ఉన్నట్లు 3. ఇంటిలో 4. ఇంటిలో అమ్మాయి తలపైన ఉంటుంది 5. పాప కుడిచేతి బొటనవ్రేళ్ళకు ఉన్నట్లు 6. పాప గౌను ఒక చిత్రపటం లోనిది.

డైలీ సుడోకు-297

5		3						1
	9		7		8	2		
6							8	
		7	1					
	3			5			7	
					7	3		
	6							8
		4	2		9		3	
8						4		7

సుడోకు - 296 సమాధానం

5	2	9	8	7	4	1	3	6
4	8	1	3	6	5	7	9	2
7	6	3	9	2	1	5	4	8
1	3	2	5	8	6	4	7	9
6	5	7	1	4	9	8	2	3
9	4	8	7	3	2	6	1	5
2	9	6	4	1	8	3	5	7
8	7	4	2	5	3	9	6	1
3	1	5	6	9	7	2	8	4

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.

సీఎంఏ ర్యాంకర్లలో తెలుగు తేజాలు

సర్వీస్ రంగం నుంచి సాఫ్ట్‌వేర్ ఉత్పత్తుల సంస్థల వరకు ప్రతి కంపెనీకి అవసరం ఉన్న విభాగం కాస్ట్ మేనేజ్‌మెంట్ అకౌంటెన్సీ (సీఎంఏ). ఈ కోర్సులో మూడు దశలు ఉంటాయి. అవి.. ఫౌండేషన్, ఇంటర్మీడియెట్, ఫైనల్. ఇటీవల విడుదలైన సీఎంఏ ఇంటర్ ఫలితాల్లో తెలుగు విద్యార్థులు జాతీయ స్థాయిలో 1, 9, 29, 44 ర్యాంకులను సొంతం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఉత్తమ ర్యాంకుల సాధన వెనుక వారి కృషి, చేసిన సన్నాహాలను దిక్సూచితో పంచుకున్నారు. ఆ వివరాలు..

ఏ రోజు పాఠం ఆరోజే చదవాలి

సత్యసాయి ఆహ్లాదిత
29వ ర్యాంక్

మాది తూర్పుగోదావరి జిల్లా తుని. నాన్న ఎన్ఎస్‌జీఆర్ శర్మ ఎల్ఐసీ ఉద్యోగి. అమ్మ భారతీదేవి టీచర్. 10వ తరగతిలో 10 గ్రేడ్ పాయింట్లు వచ్చాయి. కజిన్స్ అందరూ ఇంజనీరింగ్ చేస్తుండటంతో భిన్నంగా ఉండాలనే ఉద్దేశంలో సీఏలో చేరాను. అయితే సీఏతోపాటు సీఎంఏ కూడా సమాంతరంగా చదువుతున్నాను. ఇంటర్మీడియెట్‌లో ఎంఈసీ గ్రూప్‌లో 951 మార్కులు సాధించాను. సీఏ సీపీటీలో 169 మార్కులు, ఫౌండేషన్‌లో 296 మార్కులు లభించాయి. సీఎంఏ ఇంటర్‌లో జాతీయ స్థాయిలో 29వ ర్యాంక్ వచ్చింది. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఈ అండ్ వైలో ఆర్టికల్ అసిస్టెంట్‌గా చేరాల్సి ఉంది. సీఎంఏ కోర్సులో చేరాలనుకునే వారికి కష్టపడే స్వభావం ఉండాలి. ఏ రోజు పాఠం ఆరోజే చదవాలి. రివిజన్ ఎగ్జామ్స్ తప్పకుండా రాయాలి.

వెయిటేజీని అనుసరించి..

దీపక్ జైన్ కాంకరియా
1వ ర్యాంక్

నేపథ్యం

మాది స్వస్థలం గుంటూరు. నాన్న మహావీర్ జైన్ సీఏగా ప్రాక్టీస్ చేస్తున్నారు. అమ్మ రతన్ దేవి గృహిణి. 10వ తరగతి వరకు ఐసీఎస్ఈ విధానంలో లయోలా పబ్లిక్ స్కూల్‌లో చదివాను. 10వ తరగతిలో 600లకుగాను 556 మార్కులు వచ్చాయి. సీఏ చేయాలనే కోరిక మొదటి నుంచే ఉండేది. సీఏ కోర్సుకు ఎంఈసీ గ్రూప్ ద్వారా రావడం మంచిదని నా అభిప్రాయం. అయితే అప్పట్లో అవగాహన లేక ఇంటర్‌లో ఎంపీసీ గ్రూప్ తీసుకున్నాను. ఇంటర్‌లో 975 మార్కులు సాధించాను.

సీఏతోపాటు సీఎంఏ

సీఏతోపాటు సమాంతరంగా సీఎంఏ కూడా చదివాను. ఇందుకోసం మాస్టర్‌మైండ్స్‌లో చేరాను. సీఏ సీపీటీలో 200లకుగాను 191 మార్కులను సాధించాను. సీఏ ఇంటర్‌లో నాది జాతీయ స్థాయిలో 21వ ర్యాంక్. సీఎంఏ ఇంటర్‌లో జాతీయ స్థాయిలో మొదటి ర్యాంక్ వచ్చింది. చదివినంత సేపు ఏకాగ్రతతో ఉండేవాణ్ని. ఏ టైమ్‌లో ఏమి చదవాలి అని ఒక ప్రణాళిక రూపొందించుకున్నా. దాన్ని అనుసరించా. ఇదే నా విజయానికి కారణం.

పరీక్షలకు సిద్ధమయ్యేటప్పుడు

సీఎంఏ పరీక్షలకు సిద్ధమయ్యేటప్పుడు ఎటువంటి ప్రశ్నలు, ఏయే అంశాల నుంచి అడుగుతున్నారో పరిశీలించాలి. సిలబస్ వెయిటేజీని కూడా దృష్టిలో పెట్టుకోవాలి. ప్రతి చాప్టర్‌కు ఎంత వెయిటేజీ ఉందో ముందే తెలుసుకోవాలి. ఎందుకంటే సీఎంఏ ఇన్‌స్టిట్యూట్ వారు వెయిటేజీ కచ్చితంగా పాటించి ప్రశ్నపత్రాన్ని రూపొందిస్తారు. మొత్తం సిలబస్ చదవడం పూర్తయ్యాక మరోసారి రివిజన్ చేసుకోవడం మంచిది. ప్రిపరేషన్‌లో మొదటి నుంచే ఏ పుస్తకం చదువుతున్నారో దాన్నే చివరి వరకు కొనసాగించాలి. సీఎంఏ చదవాలనుకునే వారు ముందుగా సీఏలో చేరాలి. అక్కడ అవగాహన వచ్చాక సీఎంఏను సులువుగానే పూర్తి చేయవచ్చు. కష్టపడే తత్వం ఉంటే ఈ కోర్సులో రాణించవచ్చు.

రివిజన్ ఎగ్జామ్స్‌తో ఉపయోగం

రవితేజ
44వ ర్యాంక్

మాది విజయనగరం జిల్లా చినరావుపల్లి గ్రామం. నాన్న నారాయణరావు, అమ్మ పద్మావతి. నన్ను సీఏ లేదా కాస్ట్ అకౌంటెంట్‌గా చూడాలని నాన్నకు కోరిక. దాంతో ఇంటర్ తరవాత సీఏలో చేరాను. దానికి సమాంతరంగా సీఎంఏ కూడా చదువుతున్నాను. సీఏ సీపీటీ, ఫౌండేషన్ దశల తరవాత సీఎంఏ ఇంటర్‌లోని రెండు గ్రూప్‌లను ఒకేసారి పూర్తి చేశాను.

సీఎంఏ ఇంటర్‌లో 512 మార్కులు వచ్చాయి. జాతీయ స్థాయిలో 44వ ర్యాంక్. ఇందుకు రివిజన్ ఎగ్జామ్స్ ఎంతగానో ఉపయోగపడ్డాయి. ప్రస్తుతం విశాఖపట్నంలోని ఒక సంస్థలో ఆర్టికల్స్ పూర్తి చేసి సీఏ ఫైనల్ ఫస్ట్ గ్రూప్ కూడా రాశాను. సీఏతోపాటు సీఎంఏ కూడా ఏకకాలంలోనే చదవొచ్చు. ఎందుకంటే రెండు కోర్సుల్లోనూ కొన్ని సబ్జెక్ట్‌లు కామన్‌గా ఉంటాయి.

కష్టపడేతత్వం, క్రమశిక్షణ ఉండాలి

సయ్యద్ ఆసిఫ్
9వ ర్యాంక్

మాది ప్రకాశం జిల్లా వేటపాలెం. నాన్న సయ్యద్ ఫిరోజ్, అమ్మ రిజ్వానా. 10వ తరగతిలో 7.8 గ్రేడ్ పాయింట్లు, ఇంటర్మీడియెట్ ఎంఈసీలో 954 మార్కులు వచ్చాయి. నాన్నకు నన్ను సీఏ చదివించాలని కోరిక. దీంతో సీఏలో చేరాను. అయితే సీఏతోపాటు సీఎంఏ కూడా సమాంతరంగా చదువుతున్నాను. సీఏ సీపీటీలో 175 మార్కులు, ఫౌండేషన్‌లో 287 మార్కులు, ఇంటర్‌లో 800లకుగాను 532 మార్కులను సాధించాను. సీఎంఏ ఇంటర్‌లో 800లకుగాను 564 మార్కులతో జాతీయ స్థాయిలో 9వ ర్యాంకు లభించింది. ఇందుకు కోచింగ్ ఇన్‌స్టిట్యూట్ వారు రూపొందించిన అకడమిక్ ప్రోగ్రామింగ్, రివిజన్ ఎగ్జామ్స్ ఎంతగానో ఉపయోగపడ్డాయి. కష్టపడేతత్వం, క్రమశిక్షణతో ఉంటే సీఏ, సీఎంఏ కోర్సుల్లో రాణించవచ్చు.

అఖిల్

మనసారా... బ్రతిమాలా...

అఖిల్ అక్కినేని హీరోగా తెరకెక్కుతున్న 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్' మొదటి పాటను ఇటీవల విడుదల చేశారు. సురేందర్ కృష్ణ సాహిత్యం, గోపీ సుందర్ స్వరాలు అందించగా సిద్ శ్రీరామ్ ఆలపించిన 'మనసా.... మనసా... మనసారా... బ్రతిమాలా' పాట డిజిటల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉండి, 3 మిలియన్ల మార్క్‌కి చేరనుంది. అల్లు అరవింద్ సమర్పణలో జీఏ2 పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రానికి బొమ్మరిల్లు భాస్కర్ దర్శకుడు. "గీత గోవిందం' ఆడియో ఓ సంచలనం. ఆ మ్యూజిక్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ ఆల్బమ్ కూడా అదే స్థాయి విజయాన్ని అందుకుంటుందనే నమ్మకం ఉంది" అని నిర్మాతలు బన్నీ వాసు, వాసువర్మ తెలిపారు. ఈ చిత్రంలో పూజాహెగ్డే కథానాయిక.

రెజీనాలో కొత్త యాంగిల్

రెజీనా

రెజీనా కథానాయికగా తెలుగు, తమిళ భాషల్లో రూపొందుతున్న చిత్రం 'నేనే.. నా'. 'కార్తీక్ రాజు దర్శకుడు. యాపిల్ ట్రీ స్టూడియోస్ బ్యానర్‌పై రాజశేఖర్ వర్మ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో రెజీనా ఫస్ట్ లుక్‌ను వరుణ్ తేజ్ మంగళవారం విడుదల చేశారు. నిర్మాత మాట్లాడుతూ "మిస్టరీ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న చిత్రమిది. రెజీనా లుక్‌కు మంచి స్పందన వస్తోంది. ఇందులో ఆమె ఆర్కియాలజిస్ట్‌గా కనపడతారు. నటిగా రెజీనాలోని కొత్త యాంగిల్‌ని ఆవిష్కరించే చిత్రమిది. ప్రత్యేక శిక్షణ తీసుకుని ఆమె యాక్షన్ సన్నివేశాలు చేస్తున్నారు" అని అన్నారు.

రక్షిత్ ప్రాణం పెట్టి 'పలాస' చేశాడు!

- తమ్మారెడ్డి భరద్వాజ

"కరుణకుమార్ ఓసారి కథ చెప్పాడు. బావుంది. కానీ, ఎవరు తీస్తారో అనుకున్నా. ప్రసాద్‌గారితో 'ఈ కథ చేస్తే రక్షిత్ రెగ్యులర్ హీరోగా కంటే... డిఫరెంట్ జానర్‌లో వచ్చే ఆర్టిస్ట్ అవుతాడు. బావుంటుంది' అన్నాను. ఆయన కథ విని, వెంటనే సినిమా మొదలుపెట్టారు. సమర్పకుడిగా నా పేరు వేశారు. నాకేమో టెన్షన్. డబ్బులు పోతే... సినిమా తీయించినందుకు, రక్షిత్ కెరీర్ గురించి తిడతారని! కరుణ కుమార్ చిత్రాన్ని అద్భుతంగా తీశాడు. రక్షిత్ చాలా బాగా చేశాడు. తనతో పాటు ప్రతి ఒక్కరూ ప్రాణం పెట్టి సినిమా చేశారు. నా 40 ఏళ్ల కెరీర్‌లో, నేను చేసిన సినిమాల్లో ఇది బెస్ట్ ఫిల్మ్. నేను పూర్తిగా సంతృప్తి చెందిన చిత్రమిది. సమర్పకుడిగా నా పేరు వేసినందుకు తొలుత భయపడినా... ఇప్పుడు గర్వపడుతున్నా" అని

రక్షిత్, నాగశౌర్య, శ్రీవిష్ణు, నక్షత్ర

తమ్మారెడ్డి భరద్వాజ అన్నారు. రక్షిత్ హీరోగా నటించిన తాజా చిత్రం 'పలాస 1978'. కరుణకుమార్ దర్శకుడు. ధ్యాన్ అట్లూరి నిర్మాత. శుక్రవారం సురేశ్ ప్రొడక్షన్స్ ద్వారా విడుదలవుతోంది. ఈ సందర్భంగా సోమవారం రాత్రి హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఫంక్షన్ నిర్వహించారు. బిగ్ టికెట్‌ను హీరోలు శ్రీవిష్ణు, నాగశౌర్య ఆవిష్కరించారు. నాగశౌర్య మాట్లాడుతూ "నేను ఈ సినిమా చూశా. థియేటర్లలో ఉన్నంతసేపూ 1978లో ఉన్నట్టు ఉంటుంది. అలా కూర్చోబెట్టారు. శ్రీకాకుళం యాస నాకు తెలియదు. కానీ, ప్రతి పదం అర్థమైంది. రక్షిత్ నెలల చిన్నారిగా ఉన్నప్పట్నుంచీ నాకు తెలుసు. వాడు ఇటువంటి పాత్ర చేస్తాడని ఊహించలేదు. తనను చూస్తే గర్వంగా ఉంది" అన్నాడు. రక్షిత్ మాట్లాడుతూ "సినిమాలో 'మీది కడుపు నిండిపోయినోళ్ల జాతి. మాది కడుపు మండిపోయినోళ్ల జాతి' అని డైలాగ్ ఉంది. నిజంగా, కరుణకుమార్ కథ చెప్పేవరకూ కడుపు మండిపోయినోళ్ల జాతి నాకు తెలియదు. వాళ్ల గురించి చెప్పి నాతో ఎంతో గొప్పగా చేయించారు. నా రెండో చిత్రానికి ఇంత గొప్ప కథ దొరకడం అదృష్టంగా భావిస్తున్నా" అన్నారు. "ఇటువంటి చిత్రం ఎలా ఉంటే బావుంటుందని అనుకుంటామో... అంతకంటే కరుణకుమార్ ఎక్కువే తీశాడు. ప్రతి దర్శకుడికీ ఇలాంటిది తీయాలనిపించేంత గొప్ప చిత్రం! పాత్ర తప్ప హీరో కనిపించని విధంగా రక్షిత్ గొప్పగా నటించాడు. ప్రేక్షకులందరూ తప్పకుండా చూడండి" అని మారుతి అన్నారు. "రఘు కుంచె నటిస్తున్నారన్న ఉత్సుకతతో టీజర్ చూశా. తొలిసారి చూసినప్పుడు 'ముత్యాల ముగ్గు'లో రావుగోపాలరావుగారు గుర్తొచ్చారు. అంత మంచి విలన్ తెలుగు చిత్రసీమకు దొరికారన్న భావన కలిగింది" అని కల్యాణీ మాలిక్ అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాతలు రాజ్ కందుకూరి, మధుర శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్రోహశక్తుల పాలిట సింహస్వప్నం..

నివేదా పేతురాజ్, ప్రభుదేవా

ప్రభుదేవా హీరోగా నటించిన 'పొన్ మానికవల్' చిత్రం 'కృష్ణ మనోహర్ ఐపీఎస్' పేరుతో తెలుగులో అనువాదమవుతోంది. నివేదా పేతురాజ్ కథానాయిక. ముఖిల్ చెల్లప్పన్ దర్శకుడు. యనమల సుధాకర్ నాయుడు సమర్పణలో ఆర్. సీతారామరాజు ఈ నెల 6న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. నిర్మాత మాట్లాడుతూ "ప్రభుదేవా తొలిసారి డేర్ డెవిల్ పోలీస్ ఆఫీసర్‌గా నటించారు. సంఘ విద్రోహశక్తుల పాలిట సింహస్వప్నంగా నిలిచే పవర్ ఫుల్ పోలీస్‌గా ఆయన పాత్ర అద్భుతంగా ఉంటుంది. పక్కా యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది" అని తెలిపారు. ఈ చిత్రానికి మాటలు: రాజేశ్, పాటలు: భువనచంద్ర, సంగీతం: డి.ఇమ్మాన్.

అమృతా అయ్యర్, ప్రదీప్

30 రోజుల ప్రేమ

ప్రదీప్ మాచిరాజు హీరోగా పరిచయమవుతున్న చిత్రం '30 రోజుల్లో ప్రేమించటం ఎలా?'. ఎస్వీ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి మున్నా దర్శకుడు. అమృతా అయ్యర్ నాయిక. ఇటీవల సెన్సార్ పూర్తయింది. నిర్మాత మాట్లాడుతూ "30 రోజుల్లో ప్రేమించడం సాధ్యమా? కాదా అన్న కాన్సెప్ట్‌తో తెరకెక్కిన క్యూట్ లవ్‌స్టోరీ ఇది. ప్రదీప్ రెండు డిఫరెంట్ గెటప్పుల్లో కనిపిస్తారు. హీరో హీరోయిన్ల మధ్య ఎమోషనల్‌గా సాగే సన్నివేశాలు అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి. అనూప్ రూబెన్స్ సంగీతం, చంద్రబోస్ సాహిత్యం, దాశరథి శివేంద్ర కెమెరా పనితనం ప్రధాన ఆకర్షణ అవుతాయి. దర్శకుడు ఒక దృశ్య కావ్యంలా తీర్చిదిద్దారు. సెన్సార్‌బోర్డ్ సభ్యులు కూడా అదే చెప్పారు. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం" అని అన్నారు.

ఇటువంటి స్క్రీన్‌ప్లేతో సినిమా రాలేదు!

- విశ్వంత్

"నేను నటించిన ప్రతి చిత్రం నాకు గౌరవం తెచ్చింది. చెత్త సినిమా చేస్తే బాధపడాలి. కమర్షియల్ విజయం మన చేతుల్లో ఉండదు కదా! మంచి చిత్రాలు చేశాననే సంతృప్తి నాకుంది. ఈ ప్రయాణంలో నేను వెనకడుగు వేయడం లేదని నాకు అర్థమైంది" అని విశ్వంత్ దుద్దుంపూడి అన్నారు. ఆయన హీరోగా నటించిన చిత్రం 'ఓ... పిట్టకథ'. సంజయ్‌రావు మరో హీరో. నిత్యాశెట్టి నాయిక. చెందు ముద్దు దర్శకుడు. భవ్య క్రియేషన్స్ పతాకంపై వి. ఆనందప్రసాద్ నిర్మించిన ఈ సినిమా శుక్రవారం ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా విశ్వంత్ మాట్లాడుతూ "మా గురువుగారు చంద్రశేఖర్ ఏలేటి ఫోన్ చేసి 'చెందు అని ఓ కుర్రాడు మంచి కథ చెప్పాడు. స్క్రీన్‌ప్లే బావుంది. చేస్తావా?' అన్నారు. ఆయనకు నచ్చిందని కథ వినకుండా చేస్తానని చెప్పా. 'ఓ... పిట్టకథ'లో నాకు మరీ ముఖ్యంగా నచ్చింది స్క్రీన్‌ప్లేనే. తెలుగులో ఇటువంటి స్క్రీన్‌ప్లేతో సినిమా రాలేదు. పల్లెటూరి నేపథ్యంలో చేశాం కాబట్టి చిన్నగా కనపడుతుంది కానీ, మోడ్రన్‌గా చేస్తే పెద్ద కాన్వాస్ సినిమా అవుతుంది. ఓ కథను వివిధ కోణాల్లో చూపించాడు. ఇది పూర్తిగా దర్శకుడి సినిమా. ఉత్కంఠతో కూడిన ముక్కోణపు ప్రేమకథా చిత్రమిది. ఇందులో చైనా నుండి వచ్చిన క్రిష్ అనే కుర్రాడిగా, డిఫరెంట్ వేరియేషన్స్‌లో కనిపిస్తా. సంజయ్‌కి తొలి చిత్రమైనా... అనుభవమున్న నటుడిగా చేశాడు. పలువురు దర్శకులు, సినీ ప్రముఖులను సినిమా ఆకట్టుకుంది. ప్రేక్షకులకూ నచ్చుతుందని ఆశిస్తున్నా. ప్రస్తుతం నేను నటిస్తున్న 'కాదల్' చిత్రీకరణ పూర్తయింది. 'బాయ్‌ఫ్రెండ్ ఫర్ హైర్' అని మరో చిత్రం సెట్స్ మీద ఉంది" అన్నారు.

నా పేరు వచ్చేలా టైటిల్...

- సముద్ర

భానుశ్రీ, రమాకాంత్

"నేనంటే రమాకాంత్‌కు చాలా అభిమానం. నా చిత్రాలన్నిటిలో నటించాడు. కానీ, నా పేరు వచ్చేలా టైటిల్ పెడతాడని అనుకోలేదు. ఈ చిత్రం విజయం సాధించాలి" అని సముద్ర అన్నారు. రమాకాంత్, భానుశ్రీ, అవంతిక నటించిన చిత్రం 'సముద్రుడు'. నగేశ్ నారదాసి దర్శకుడు. బదావత్ కిషన్, శ్రీరామోజు జ్ఞానేశ్వర్, సోములు నిర్మాతలు. రమాకాంత్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం సినిమా ట్రైలర్‌ను సముద్ర విడుదల చేశారు. "చేపలు పట్టేవారి జీవనశైలిపై తీసిన చిత్రమిది" అని రమాకాంత్ అన్నారు. "రమ్యకృష్ణగారు 'నరసింహ'లో చేసిన నీలాంబరి తరహాలో నా పాత్ర ఉంటుంది" అని భానుశ్రీ అన్నారు. మే నెలాఖరున చిత్రాన్ని విడుదల చేయాలనుకుంటున్నామని నిర్మాతలు తెలిపారు.

సెన్సెక్స్	నిఫ్టీ	బంగారం (ముంబై 10 గ్రాములు (99.9 శాతం స్వచ్ఛత))	వెండి (కిలో)	రూపాయి (ఒక డాలర్‌కు)	ముడి చమురు
38,623.70 ↑ 479.68	11,303.30 ↑ 170.55	42,446 ↑ 126	44,980 ↓ 100	73.19 ↓ (43 పైసలు)	52.96 ↑

మెర్సిడెస్ నుంచి జీఎల్‌సీ కూపే

ధర రూ.62.70-రూ.63.70 లక్షలు

ముంబై: లగ్జరీ కార్ల దిగ్గజం మెర్సిడెస్ బెంజ్ ఇండియా మార్కెట్లోకి సరికొత్త జీఎల్‌సీ కూపేను విడుదల చేసింది. బీఎస్-6 ఇంజన్లతో కూడిన 300డీ 4 మాటిక్ డీజిల్, 300 4మాటిక్ పెట్రోల్ వేరియంట్లలో ఈ కొత్త జీఎల్‌సీ కూపేను తీసుకువచ్చినట్లు మెర్సిడెస్ తెలిపింది. ఈ కూపే ధరలు రూ.62.70 లక్షలు, రూ.63.70 లక్షలుగా ఉన్నాయి. ఈ కొత్త కారుతో లగ్జరీ విభాగంలో మొత్తం 8 మోడళ్లను అందించినట్లవుతుందని మెర్సిడెస్ బెంజ్ ఇండియా ఎండీ, సీఈఓ మార్టిన్ షువెంక్ తెలిపారు. పుణె అసెంబ్లింగ్ లైన్ నుంచి ఉత్పత్తి చేసిన పదో మోడల్ జీఎల్‌పీ కూపే అని ఆయన పేర్కొన్నారు. జీఎల్‌సీ 300 డీ కూపే కేవలం 6.6 సెకన్లలో వంద కిలోమీటర్ల వేగాన్ని అందుకోనుండగా జీఎల్‌సీ 300 కూపే పెట్రోల్ ఇంజన్ 6.3 సెకన్లలో వంద కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుందని మెర్సిడెస్ తెలిపింది.



మార్కెట్లోకి జీప్ రాంగ్లర్ రూబీకాన్

ధర రూ.68.94 లక్షలు

న్యూఢిల్లీ : ఎఫ్‌సీఏ ఇండియా.. దేశీ మార్కెట్లోకి సరికొత్త ఎస్‌యూవీ జీప్ రాంగ్లర్ రూబీకాన్‌ను తీసుకువచ్చింది. ఈ ఎస్‌యూవీ ధర రూ.68.94 లక్షలు. ఫోర్ వీల్ డ్రైవ్, ఫైవ్ డోర్ ఎస్‌యూవీ అయిన రూబీకాన్ డెలివరీలను ఈ నెల 15 నుంచి ప్రారంభించనున్నట్లు సంస్థ ప్రెసిడెంట్, ఎండీ పార్థా దత్తా తెలిపారు. ఫోర్ సిలిండర్, టర్బో చార్జ్‌డ్ 2 లీటర్ పెట్రోల్ ఇంజన్, 8 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌తో రాంగ్లర్ రూబీకాన్‌ను తీసుకువచ్చినట్లు ఆయన చెప్పారు. వినియోగదారుల నుంచి ఇప్పటికే జీప్ రాంగ్లర్ ఎస్‌యూవీకి అద్భుతమైన స్పందన లభించిందని, భారత్‌లో ఇది ఫ్లాగ్‌షిప్ మోడల్‌గా మారిందని, తాజాగా రూబీకాన్‌తో మరింత పట్టును చేజిక్కించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. 2016లో కంప్లీట్లీ బిల్ట్ యూనిట్ (సీబీయూ)గా జీప్ రాంగ్లర్‌ను తీసుకురాగా మొత్తం కంపెనీ విక్రయాల్లో దీని వాటా 67 శాతంగా ఉందని దత్తా తెలిపారు.

అక్రమార్కులకు అడ్డాగా విదేశీ వాణిజ్యం

మిస్ ఇన్వాయిసింగ్‌లో భారత్‌కు మూడో స్థానం

ఏటా రూ.6.10 లక్షల కోట్ల తరలింపు

న్యూఢిల్లీ : అక్రమార్కులు విదేశీ వాణిజ్యాన్ని వదలడం లేదు. తప్పుడు ఇన్వాయిస్‌లతో పెద్ద మొత్తంలో నిధులను అక్రమంగా దేశ సరిహద్దులు దాటిస్తున్నారు. ఈ విషయంలో ప్రపంచంలో చైనా, మెక్సికోల తర్వాత భారత్ మూడో స్థానంలో ఉంది. మిస్ ఇన్వాయిసింగ్ ద్వారా భారత్ నుంచి తరలిపోయే నిధుల మొత్తం ఏటా ఎంత లేదన్నా 8,350 కోట్ల డాలర్లు (సుమారు రూ.6.19 లక్షల కోట్లు) ఉంటుందని అంచనా. గ్లోబల్ ఫైనాన్షియల్ ఇంటిగ్రిటీ (జీఎఫ్ఐ) అనే అమెరికా మేధో సంస్థ రూపొందించిన నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. అక్రమార్కులు చేపడుతున్న ఈ తరహా లావాదేవీలతో ప్రభుత్వ పన్నుల వసూళ్లకూ భారీగా గండి పడుతోంది. 2008-17 మధ్య కాలానికి మొత్తం 135 వర్ధమాన దేశాల ద్వారా జరిగిన అక్రమ లావాదేవీలను పరిశీలించి జీఎఫ్ఐ ఈ నివేదికను రూపొందించింది. 2008-17 మధ్య కాలాన్ని పరిగణనలోకి తీసుకుంటే 136 వర్ధమాన దేశాలు, 36 సంపన్న దేశాల మధ్య జరిగిన వాణిజ్యంలో అక్రమ నిధుల లావాదేవీల విలువ ఎంత లేదన్నా ఏటా 8.8 లక్షల కోట్ల డాలర్ల వరకు ఉంటుందని తెలిపింది. భారత్ విషయానికి వస్తే ఈ పదేళ్ల కాలంలో ఏటా సగటున 7,790 కోట్ల డాలర్ల నిధులు అక్రమంగా విదేశాలకు తరలిపోయాయని జీఎఫ్ఐ అంచనా. ఇక చైనా నుంచి 2017లో ఈ తరహా ఇన్వాయిస్‌ల ద్వారా 45,770 కోట్ల డాలర్లు సరిహద్దులు దాటిపోగా మెక్సికో నుంచి 8,530 కోట్ల డాలర్లు తరలిపోయాయి. కాగా నాలుగు, ఐదు స్థానాల్లో రష్యా, పోలండ్ నిలిచాయి.

నిధుల మళ్లింపు మార్గాలివే..

మిస్ ఇన్వాయిసింగ్ ద్వారా అక్రమార్కులు నిధులను ఎలా సరిహద్దులు దాటిస్తున్నారు? ఆ నిధులు ఎలా సంపాదిస్తున్నారనే విషయాన్నీ జీఎఫ్ఐ బయటపెట్టింది. వాణిజ్య పన్నుల ఎగవేత, అవినీతి, అంతర్జాతీయ నేరాల ద్వారా ఈ మురాలు పెద్ద ఎత్తున సంపాదిస్తున్నాయి. అక్రమంగా సంపాదించిన ఆ నిధులను సరిహద్దులు దాటించి, వినియోగించడాన్ని ఈ సంస్థ అక్రమ నిధుల ప్రవాహంగా పేర్కొంది. మాదక ద్రవ్యాల ముఠాల నిధుల బదిలీని జీఎఫ్ఐ ఇందుకు ఉదాహరణగా పేర్కొంది. వాటి అమ్మకం ద్వారా సంపాదించిన అక్రమ సంపాదనను ఈ ముఠాలు ఏదో ఒక ఎగుమతి, దిగుమతి సంస్థ తప్పుడు ఇన్వాయిస్‌ల ద్వారా ముందు సరిహద్దులు దాటిస్తాయి. తర్వాత ఆ నిధులతో పాత కార్లను కొని, మాదక ద్రవ్యాలు సరఫరా చేసే దేశాలకు సరఫరా చేసి, అక్కడ ఆ కార్లను అమ్మేస్తున్నట్టు తెలిపింది.

'ఫెడ్' రేటు 0.50% తగ్గింపు

కరోనా కట్టడికి అమెరికా సెంట్రల్ బ్యాంక్ ఆకస్మిక నిర్ణయం

వాషింగ్టన్: కరోనా వైరస్ ధాటికి డీలా పడుతున్న ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేందుకు అమెరికా ఫెడరల్ రిజర్వ్ కీలక వడ్డీ రేట్లను ఏకంగా అర (0.50) శాతం తగ్గించింది. ఫెడ్ పాలసీ కమిటీ తీసుకున్న ఈ ఏకగ్రీవ నిర్ణయం ప్రపంచ మార్కెట్ వర్గాలందరినీ ఆశ్చర్యపర్చింది. తాజా తగ్గింపుతో ఫెడ్ రేట్ల శ్రేణి 1.0-1.25 శాతానికి జారుకుంది. ఫెడ్ తదుపరి పరపతి సమీక్ష ఈ నెల 17-18 తేదీల్లో జరగాల్సి ఉంది. కానీ, సమీక్ష సమావేశానికి ముందే వడ్డీ రేట్లను తగ్గిస్తూ నిర్ణయం తీసుకోడం గమనార్హం. సమీక్ష సమావేశానికి ముందే ఫెడ్ రేట్లను తగ్గించడం 2008 ఆర్థిక మాంద్యం తర్వాత మళ్లీ ఇదే మొదటిసారి. అంతేకాదు, అతిపెద్ద వడ్డీ తగ్గింపు కూడా. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి జారుకోకుండా అడ్డుకట్ట వేసేందుకే ఫెడ్ ఈ అత్యవసర నిర్ణయం తీసుకుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. "కరోనా వైరస్ ఆర్థిక కార్యకలాపాలకు ముప్పుగా పరిణమిస్తోంది. ప్రస్తుత పరిణామాలను, ఆర్థిక వ్యవస్థపై వైరస్ ప్రభావాన్ని నిశితంగా పర్యవేక్షిస్తున్నాం" అని ఫెడ్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్ పేర్కొన్నారు. కరోనా ప్రభావాన్ని తట్టుకునేలా ఆర్థిక వ్యవస్థకు ఉద్దీపనమివ్వాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈమధ్య ఫెడరల్ రిజర్వ్‌ను కోరారు.

చర్యలకు రెడీ: జీ7

కరోనా వైరస్ సంక్షోభంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు నష్టం వాటిల్లకుండా విధానపరంగా అన్ని రకాల సాధనాలను ప్రయోగించాలని జీ7 దేశాల ఉన్నతాధికారులు సంకల్పించారు. అయితే, ప్రస్తుతానికి నిర్దిష్టమైన ఊరట చర్యలను మాత్రం ప్రకటించలేదు. కరోనా వైరస్ ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించేందుకు మంగళవారం జీ7 దేశాల ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్‌ల సారథులు టెలీ కాన్ఫరెన్స్ ద్వారా చర్చించారు.

ఎల్ఐసీ పటిష్ఠంగా ఉంది

న్యూఢిల్లీ (ఆంధ్రజ్యోతి): భారత జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) ఆర్థికంగా పటిష్ఠంగా ఉందని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి అనురాగ్ ఠాకూర్ స్పష్టం చేశారు. మంగళవారం రాజ్యసభలో వైసీపీ నేత వి విజయసాయిరెడ్డి అడిగిన ఒక ప్రశ్నకు మంత్రి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఎల్ఐసీ ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందంటూ సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను మంత్రి ఖండించారు. బీమా అభివృద్ధి నియంత్రణ మండలి (ఐఆర్‌డీఏఐ) నిర్దేశిత సాల్వెన్సీ మార్జిన్ (1.50)కంటే ఎల్ఐసీ సాల్వెన్సీ మార్జిన్ (1.60) అధికంగా ఉందన్నారు. పాలసీల సంఖ్య, తొలి ఏడాది ప్రీమియం చెల్లింపుల్లో అత్యధిక మార్కెట్ వాటా కూడా ఎల్ఐసీదేనని ఠాకూర్ తెలిపారు. కాగా నీతిఆయోగ్ ఎంపిక చేసిన ఆశావహ జిల్లా కడపలో బ్యాంకు శాఖలను తగ్గించలేదని విజయ సాయిరెడ్డి అడిగిన మరో ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. ఆశావహ జిల్లాలలో ప్రజలకు పలురకాల బ్యాంకు సేవలను అందుబాటులోకి తేవడమే దీని ఉద్దేశమని తెలిపారు.

బడ్జెట్‌లో రూ.6,100 కోటాయించండి

ఆర్థిక మంత్రికి ఏపీ చాంబర్స్ లేఖ

విజయవాడ (ఆంధ్రజ్యోతి): త్వరలో ప్రవేశపెట్టేబోయే రాష్ట్ర బడ్జెట్‌లో పారిశ్రామిక, పర్యాటక, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర రంగాలకు రూ.6100 కోట్ల కేటాయింపులు చేపట్టి ఆదుకోవాలని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ (ఏపీ చాంబర్స్) కోరింది. ఈ మేరకు మంత్రికి లేఖ రాసింది. అలాగే పారిశ్రామిక పెట్టుబడులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ. 3000 కోట్లను విడుదల చేయాలని చాంబర్స్ అధ్యక్షుడు కేవీఎస్ ప్రకాశ రావు విజ్ఞప్తి చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను ఉధృత స్థాయిలో నిర్వహించాలని, రవాణా, లాజిస్టిక్స్ రంగాలకు కూడా బడ్జెట్ సపోర్టు కల్పించాల్సిందిగా విజ్ఞప్తి చేసినట్టు ప్రకాశ రావు తెలిపారు.

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)

3వ తేదీకి..			
హైదరాబాద్	295	విజయవాడ	310
4వ తేదీకి..			
చిత్తూరు	343	విశాఖపట్నం	350
గోదావరి	310	వరంగల్	298
		డజను గుడ్లు రూ.	54

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	57	విజయవాడ	59
వరంగల్	57	గుంటూరు	59
మహబూబ్‌నగర్	57	ఒంగోలు	59
కరీంనగర్	57	చిత్తూరు	65
కర్నూలు	57	నెల్లూరు	65
విశాఖపట్నం	54	అనంతపురం	66
గోదావరి	48		

బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	42,020	---	43,740	42,550	42,260
క్రితం ముగింపు	41,860	42,530	43,680	42,500	42,050
22 క్యారెట్లు	40,030	---	40,240	39,450	40,250
క్రితం ముగింపు	39,900	39,400	40,180	39,450	40,050
వెండి (కిలో)	45,200	---	46,600	46,400	48,500
క్రితం ముగింపు	44,600	46,600	46,300	46,500	48,600

టెల్కోలకు డాట్ మళ్లీ లేఖలు

మరో రూ.6,408 కోట్ల చెల్లింపు

స్పెక్ట్రమ్ ఫీజు వాయిదాల కింద మంగళవారం నాడు టెల్కోలు రూ.6,408 కోట్లు డాట్‌కు చెల్లించాయి. ఇందులో వొడాఫోన్ ఐడియా రూ.3,043 కోట్లు, ఎయిర్‌టెల్ రూ.1,950 కోట్లు, రిలయన్స్ జియో రూ.1,053 కోట్లు చెల్లించాయి. టాటా టెలీ సర్వీసెస్ మరో రూ.2,000 కోట్ల మొత్తాన్ని డిపాజిట్ చేసినట్టు పేర్కొంది. ఏజీఆర్ బకాయిల చెల్లింపు పూర్తయిందని ప్రకటించాయి. అయితే డాట్ ఈ లెక్కలతో విభేదిస్తోంది. తమ లెక్కలకు, కంపెనీల లెక్కలకు భారీగా తేడా ఉండడంతో ఏ ప్రాతిపదికన మీరు ఏజీఆర్ బకాయిలు చెల్లించారో లెక్కలు చెప్పండని కంపెనీలకు త్వరలో లేఖలు రాయబోతోంది. ఈ నెల 17న సుప్రీంకోర్టు మరోసారి ఏజీఆర్ బకాయిల చెల్లింపులపై విచారణ జరపనుంది. ఈ లోపే కంపెనీలకు లేఖలు రాసి.. వివరాలు రాబట్టాలని డాట్ భావిస్తోంది.

ఏజీఆర్ తేడాలపై వివరాల సేకరణ

న్యూఢిల్లీ : టెలికాం సంస్థల కష్టాలు ఇప్పట్లో తీరే సూచనలు కనిపించడం లేదు. ఏజీఆర్ బకాయిలపై కంపెనీల సొంత లెక్కలపై టెలికాం శాఖ (డాట్) అనుమానాలు వ్యక్తం చేస్తోంది. దీనిపై త్వరలో కంపెనీలను వివరణ కోరుతూ లేఖలు రాయబోతోంది. డాట్ లెక్కల ప్రకారం వొడాఫోన్ ఐడియా రూ. 53,000 కోట్లు, ఎయిర్‌టెల్ రూ.35,000 కోట్లు, టాటా టెలిసర్వీసెస్ రూ.14,000 కోట్లు ఏజీఆర్ బకాయిల కింద చెల్లించాలి. ఇప్పటి వరకు ఎయిర్‌టెల్ రూ. 18,000 కోట్లు, టాటా టెలిసర్వీసెస్ రూ.2,197 కోట్లు, వొడాఫోన్ ఐడియా రూ. 3,500 కోట్లు చెల్లించాయి. ఇందులో వొడాఫోన్ ఐడియా తప్ప మిగతా రెండు కంపెనీలు మా

కోవిడ్ 19పై సమరానికి సిద్ధం!

దేశీయ, అంతర్జాతీయ పరిణామాలను గమనిస్తున్నాం

భారత రిజర్వ్ బ్యాంక్ ప్రకటన

ముంబై: కరోనా (కోవిడ్-19) వైరస్ వ్యాప్తిపై ఫైనాన్షియల్ మార్కెట్ వర్గాల్లో నెలకొన్న ఆందోళనలు తగ్గించేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) రంగంలోకి దిగింది. అంతర్జాతీయ, దేశీ మార్కెట్లలో చోటు చేసుకుంటున్న పరిణామాలను నిశితంగా, నిరంతరం గమనిస్తున్నామని పేర్కొంది. ఆర్థిక మార్కెట్ కార్యకలాపాలను మళ్లీ గాడిలో పెట్టేందుకు తగిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమంటోంది. కరోనా వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా మార్కెట్లు తీవ్ర ఊగిసలాటలకు లోనవుతున్నాయని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆర్‌బీఐ పేర్కొంది. దాంతో ఇన్వెస్టర్లు రిస్క్ తగ్గించుకునే పనిలో ఉన్నారని, తత్ఫలితంగా పెట్టుబడులు భద్రమైన సాధనాల్లోకి మళ్లుతున్నాయంటోంది. "భారత ఆర్థిక మార్కెట్లపై కరోనా ప్రభావాన్ని చాలా వరకు కట్టడి చేయడం జరిగింది. సమన్విత విధానపరమైన చర్యలపై ఆశలతో నేడు మార్కెట్లో సెంటిమెంట్ మెరుగుపడింది"ని ఆర్‌బీఐ తన ప్రకటనలో పేర్కొంది.

బ్యాంకులు సిద్ధంగా ఉండాలి: దాస్

కరోనా వైరస్‌తో పుట్టుకొచ్చే సవాళ్లను ఎదుర్కొనేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉండాలని ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ సూచించారు. ప్రపంచ ఆర్థిక వృద్ధి కుంటుపడటంతో భారత కంపెనీల వ్యాపారాలపై ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉందన్నారు. గత నెల 24న జరిగిన బ్యాంకింగ్ సదస్సులో దాస్ ప్రసంగిస్తూ.."ప్రపంచ ఆర్థిక వృద్ధిపై కరోనా ప్రభావాన్ని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) విశ్లేషిస్తోంది. ఇప్పటికే ప్రపంచ వృద్ధి రేటు మందకొడిగా సాగుతోంది. కరోనా ప్రభావంతో మరింత క్షీణిస్తే బ్యాంకుల ఆస్తుల నాణ్యతపై ప్రభావం పడవచ్చు. ఎందుకంటే, వృద్ధి మరింత తగ్గితే కార్పొరేట్ల వ్యాపారాలపై ఒత్తిడి పెరగనుంది. ప్రస్తుత వాతావరణంలో బ్యాంకులు రుణాలిచ్చే విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాల"ని దాస్ అన్నారు.

కరోనాకు కవరేజీ ఉందా?

బీమా ధీమా కోరుతున్న భారతీయులు

ఇన్సూరెన్స్ కంపెనీలకు పెరిగిన ఎంక్వైరీలు

భారతీయులను కరోనా కలవరపెడుతోంది. దేశంలో మరిన్ని కరోనా కేసులు నమోదు కావడంతో మనోళ్లలో గుబులు మరింత పెరిగింది. ఒక వేళ మాకూ ఈ వైరస్ సోకితే పరిస్థితేంటని బెంగ పెరిగింది. దీంతో కరోనాకు బీమా ధీమా కోరుకునే వారు పెరిగారని, గడిచిన కొన్ని నెలల్లో ఈ వైరస్‌కు కవరేజీ కల్పించే పాలసీల గురించి ఎంక్వైరీలు పెరిగాయని ఇన్సూరెన్స్ రంగ ప్రతినిధులు తెలిపారు. సాధారణంగానే, ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికం (జనవరి-మార్చి)లో బీమా పథకాలు, ముఖ్యంగా హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీల విక్రయాలు గణనీయంగా పెరుగుతాయి. ఐటీ చట్టం, సెక్షన్ 80సీ ప్రకారంగా ఆదాయ పన్ను మినహాయింపుల కోసం వేతన జీవులు ఈ కాలంలో, మరీ ముఖ్యంగా మార్చిలో బీమా పాలసీలు ఎక్కువగా కొనుగోలు చేస్తుంటారు. కరోనా ముప్పుతో ఈ ఏడాది పాలసీలు తీసుకునేవారి సంఖ్య గణనీయంగా పెరిగిందట. కరోనాకూ కవరేజీ కల్పించే హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ కొనుగోలు చేయడం లేదా ప్రస్తుతమున్న పాలసీ ఈ వైరస్‌కు కవరేజీ కల్పిస్తుందా అని తెలుసుకునేందుకు వస్తున్న కస్టమర్లు పెరిగారని హెచ్ డీఎఫ్‌సీ ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ చీఫ్ అండర్‌రైటింగ్ ఆఫీసర్ అనురాగ్ రస్తోగీ తెలిపారు.

7 రోజుల నష్టాలకు తెర

సెన్సెక్స్ 478 పాయింట్లు అప్

ముంబై : స్టాక్ మార్కెట్ ఏడు రోజుల వరుస నష్టాలకు తెర దించింది. కరోనా వైరస్ కారణంగా ఆర్థిక వ్యవస్థలపై పడుతున్న ప్రభావాన్ని తట్టుకునేందుకు అవసరమైన కొన్ని విధానపరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్టు ఆర్‌బీఐ సహా పలు దేశాల కేంద్రీయ బ్యాంకులు ప్రకటించడం మార్కెట్‌లో సెంటిమెంట్ బలపడేందుకు దోహదపడింది. అందుకు దీటుగానే అమెరికన్ ఫెడరల్ వడ్డీ రేట్లను కూడా తగ్గించి మార్గదర్శకంగా నిలిచింది. తుది వార్తలందే సమయానికి అమెరికన్ మార్కెట్లు మంచి ర్యాలీలో ట్రేడవుతున్నాయి. కాగా తీవ్రమైన ఆటుపోట్లతో సాగిన సెషన్‌లో సెన్సెక్స్ 479.68 పాయింట్లు లాభపడి 38623.70 వద్ద ముగియగా నిఫ్టీ 170.55 పాయింట్ల వద్ద క్లోజయింది. కాగా, మంగళవారం ఫారెక్స్ మార్కెట్లో రూపాయి 43 పైసల నష్టంతో 73.19 వద్ద ముగిసింది. ఇది 16 నెలల కనిష్ఠ స్థాయి.

మూడు ఐపీఓలకు సెబీ అనుమతి

ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) : పబ్లిక్ ఇష్యూ జారీ చేయడానికి అనుమతి కోరుతూ ఐఆర్ఎఫ్‌సీ పెట్టుకున్న దరఖాస్తుకు సెబీ ఆమోదముద్ర వేసింది. ప్రభుత్వం చేతిలో ఉన్న మొత్తం 93.8 కోట్ల షేర్లను ఇష్యూలో భాగంగా విక్రయానికి పెడతారు. అందులో 46.9 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ బాటలో విక్రయిస్తారు. ఈ దరఖాస్తుపై సెబీ గత నెల 25వ తేదీన అబ్జర్వేషన్ లేఖ జారీ చేసింది. షేర్లు బీఎస్ఈ, ఎన్ఎస్ఈ రెండింటిలోనూ లిస్టింగ్ అవుతాయి.

హోమ్ ఫస్ట్ : మార్‌గేజ్ ఫైనాన్స్ కంపెనీ హోమ్ ఫస్ట్ పబ్లిక్ ఇష్యూకి సెబీ ఆమోద ముద్ర వేసింది. ఈ ఇష్యూ ద్వారా రూ.1500 కోట్ల సమీకరణ లక్ష్యంగా హోమ్ ఫస్ట్ ప్రకటించింది. ఇందులో రూ.400 కోట్ల విలువ గల షేర్లను తాజా ఇష్యూగా విడుదల చేసి రూ.1100 విలువ గల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ బాటలో విక్రయిస్తారు. ఈ షేర్లు బీఎస్ఎఈ, ఎన్ఎస్ఈ రెండింటిలోనూ లిస్టింగ్ అవుతాయి.

ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ : పేమెంట్ బ్యాంక్‌గా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ పబ్లిక్ ఇష్యూకు సెబీ ఆమోదం లభించింది. ఇష్యూలో భాగంగా రూ.550 కోట్ల విలువ గల షేర్లను తాజా ఈక్విటీ వాటాలుగా జారీ చేసి రూ.8 కోట్ల విలువ గల షేర్లను ఆఫర్ ఫర్ సేల్‌గా విక్రయిస్తారు. ఈ షేర్లు బీఎస్ఈ, ఎన్ఎస్ఈ రెండింటిలోనూ లిస్టింగ్ అవుతాయి.

ఆర్థిక శాఖ కార్యదర్శిగా ఏబీ పాండే

న్యూఢిల్లీ : కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శిగా అజయ్ భూషణ్ పాండే నియమితులయ్యారు. ఇప్పటి వరకు రెవెన్యూ కార్యదర్శిగా ఉన్న ఈయనను ఆర్థిక శాఖ కార్యదర్శిగా నియమిస్తూ వ్యక్తిగత వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఆర్థిక సర్వీసుల కార్యదర్శిగా వ్యవహరించిన రాజీవ్ కుమార్ గత నెలలో పదవీ విరమణ చేయటంతో ఆయన స్థానంలో పాండేను నియమించారు.

షామీ, రియల్‌మీ కొత్త మొబైళ్ల విడుదల రద్దు

కొత్త స్మార్ట్‌ఫోన్ల విడుదలపైనా కరోనా ప్రభావం చూపుతోంది. భారత్‌లో కరోనా భయాలు పెరిగిన నేపథ్యంలో చైనా మొబైల్ కంపెనీలైన షామీ, రియల్‌మీ కొత్త మోడళ్ల విడుదల కార్యక్రమాలను రద్దు చేసుకున్నాయి. ఈనెల 5న రియల్‌మీ 6సిరీస్ స్మార్ట్‌ఫోన్‌ను, 12న షామీ రెడ్‌మీ నోట్ సిరీస్‌ను భారత మార్కెట్లోకి విడుదల చేయాలనుకున్నాయి. ఈనెల 16న మోటో రేజర్‌ను ఇండియాలో విడుదల చేయనున్నట్లు మోటరోలా ప్రకటించింది. మరి ఈ కంపెనీ కూడా కార్యక్రమాన్ని వాయిదా వేసుకుంటుందా..? అన్న విషయంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

అలీఏ్‌కార్ సీటీవోగా శివ సోమయాజుల

మౌంటేన్ వ్యూ (కాలిఫోర్నియా): అమెరికాలో మరో ప్రవాస భారతీయుడికి అరుదైన అవకాశం దక్కింది. కాలిఫోర్నియాకు చెందిన అలీఏ్‌కార్ అనే బహుళ జాతి సంస్థ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ (సీటీవో)గా శివ రామకుమార్ సోమయాజులను నియమించింది. ఈసీజీ టెక్నాలజీకి సంబంధించి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌లో అలీఏ్‌కార్ సంస్థ ఆరితేరింది. సోమయాజుల అమెజాన్ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్‌లో సాఫ్ట్‌వేర్, సర్వీసెస్ ప్రొడక్ట్స్ విభాగంలో డైరెక్టర్‌గా పదేళ్లకు పైగా పని చేశారు. అలీఏ్‌కార్ సీటీవోగా సోమయాజుల హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఇంజనీరింగ్, ఈసీజీ రంగాలను పర్యవేక్షిస్తారు.

మళ్లీ రూ.1,000 నోట్లు పుకారే

న్యూఢిల్లీ: ఆర్‌బీఐ మళ్లీ రూ.1,000 నోట్లు తీసుకొస్తోందన్న వార్తలను ప్రభుత్వం తోసిపుచ్చింది. దీనికి సంబంధించి సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో ఏ మాత్రం నిజం లేదని పేర్కొంది. ఆర్‌బీఐ దీనికి సంబంధించి ఎలాంటి ఇమేజీగానీ, నోటిఫికేషన్‌గానీ జారీ చేయలేదని స్పష్టం చేసింది. .

నిరోధం 11350

టెక్ వ్యూ

బుధవారం స్థాయిలివే...

నిరోధం : 11350 మద్దతు : 11280

నిఫ్టీ ప్రారంభంలోనే బలమైన ర్యాలీ సాధించి రోజంతా అప్‌ట్రెండ్‌ను కొనసాగించింది. ప్రధాన నిరోధం 11350 వరకు వెళ్లిన తర్వాత మైనర్ కరెక్షన్ సాధించినా చివరికి 170 పాయింట్ల లాభంతో బలంగానే క్లోజయింది. ఈ బలమైన రికవరీతో కనిష్ఠ స్థాయిని తాకే దశ ముగిసిందని భావించవచ్చు. తక్షణ డౌన్‌ట్రెండ్ ముప్పు నుంచి కూడా బయటపడింది. కాని ఇంకా బలమైన అప్‌ట్రెండ్‌లో ప్రవేశించాల్సి ఉంది. ఇందుకు మరింత బలాన్ని పుంజుకోవడం అవసరం.

- మరింత రికవరీలో పడితే మైనర్ ఇంట్రాడే నిరోధం 11350 వద్ద పరీక్ష ఎదుర్కొనవచ్చు. ఆ పైన ముగిసినప్పుడే మరింత అప్‌ట్రెండ్‌కు ఆస్కారం ఉంటుంది. మరో ప్రధాన నిరోధం 11500.
- 11350 వద్ద విఫలమైతే మరింత బలహీనతలో ప్రవేశించే మప్పు తప్పదు. మైనర్ మద్దతు స్థాయి 11280 కన్నా దిగజారితే మైనర్ బలహీనతగా భావించాలి. ప్రధాన మద్దతు స్థాయి 11200.

■ వి.సుందర్ రాజా

ప్రారంభ సెషన్ మెరుగు

ఆస్ట్రో వ్యూ

తిథి : ఫాల్గుణ శుక్ల నవమి
నక్షత్రం : మృగశిర/ఆర్ద్ర
అప్రమత్తం : పుష్యమి, అనూరాధ, ఉత్తరాభాద్ర/ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి నక్షత్ర జాతకులు, కర్కాటక, వృశ్చిక రాశుల వారు అప్రమత్తంగా ఉండాలి.

ట్రెండ్ మార్పు వేళలు : 11.22

ధోరణి : నిఫ్టీ ఫ్యూచర్స్ నిలకడ/మెరుగ్గా ప్రారంభమై 10.50 వరకు అదే ధోరణిలో ట్రేడ్ కావచ్చు. ఆ తర్వ

అంతర్జాతీయ కోర్టులో 'అమరావతి'

▸▸ పిటిషన్ దాఖలు చేసిన ప్రవాసాంధ్రులు

అమరావతి, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి వివాదం అంతర్జాతీయ నేర న్యాయస్థానాన్ని (ఐసీసీ) చేరింది. రాజధానిని తరలిస్తూ రైతులకు చేస్తున్న అన్యాయం, నిర్బంధం, ఆంక్షలపై నెదర్లాండ్స్‌లోని హేగ్‌లో ఉన్న ఐసీసీలో ప్రవాసాంధ్రులు పిటిషన్ దాఖలు చేశారు. రైతులు, మహిళలపై దమనకాండ జరుగుతోందని తెలిపారు. అమెరికాకు చెందిన శ్రీనివాస్ కావేటి అనే ప్రవాసాంధ్రుడు ఈ ఫిర్యాదు చేశారు. హక్కుల ఉల్లంఘన జరుగుతోందంటూ వీడియో ఆధారాలు కూడా సమర్పించారు. ఈ ఫిర్యాదును అంతర్జాతీయ న్యాయస్థానం పరిగణలోకి తీసుకుంది. అయితే... ఫిర్యాదును స్వీకరించినంత మాత్రాన విచారణ ప్రారంభించినట్లు కాదని... దానిపై అంతర్జాతీయ ఒప్పందాలకు లోబడి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ అంశం ఐసీసీ పరిధిలోకి రాదని కొందరు న్యాయ నిపుణులు చెబుతున్నారు. ఇవన్నీ పక్కనపెడితే... ఏపీకు సంబంధించిన వివాదం మరోసారి అంతర్జాతీయ వేదికను చేరడం చర్చనీయాంశమైంది.

సింహాచలం దేవస్థానంలోని కప్పస్తంభం వద్ద మంత్రులు సుభాష్ చంద్రబోస్, శ్రీరంగనాథరాజు

అమరావతి రాజధాని కాదని మేం ప్రకటించలేదు

▸▸ ఉత్తరాంధ్ర అభివృద్ధికే విశాఖలో పాలనా రాజధాని

▸▸ ఆ 20 గ్రామాల్లోనే ఆందోళనలు: బోస్

సింహాచలం, మార్చి 3: ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి రాజధాని కాదని తమ ప్రభుత్వం ప్రకటించలేదని ఉపముఖ్యమంత్రి పిల్లి సుభాష్‌చంద్రబోస్ చెప్పారు. వెనుకబడిన ఉత్తరాంధ్రను అభివృద్ధి చేసేందుకే విశాఖను పరిపాలనా రాజధానిగా చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. మంగళవారం బోస్ గృహనిర్మాణ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజుతో కలిసి సింహాచలం వరాహలక్ష్మీనృసింహస్వామిని దర్శించుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. రాజధాని విషయంలో అమరావతి ప్రాంతంలోని 20 గ్రామాలవారే ఆందోళన చేస్తున్నారు తప్ప.. ఇతర ప్రాంతాల్లో ఆందోళనలు లేవని చెప్పారు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ చెప్పినట్లు హైదరాబాద్ భవిష్యత్‌లో దేశానికి రెండో రాజధానిగా మారే అవకాశం లేకపోలేదన్నారు. విశాఖ విమానాశ్రయంలో మాజీ సీఎం చంద్రబాబును అడ్డుకోవడాన్ని ప్రస్తావించగా.. ప్రజల నుంచే నిరసన వ్యక్తమైందని బదులిచ్చారు.

ఇళ్ల స్థలాల పంపిణీలో రికార్డు సృష్టించబోతున్నాం

పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీలో తమ ప్రభుత్వం ప్రపంచ రికార్డు సృష్టించబోతోందని బోస్ అన్నారు. గతంలో ఇందిరాగాంధీ పాలనలో అధిక సంఖ్యలో ఇళ్ల స్థలాల పంపిణీ జరిగిందని, అంతకుమించి తమ ప్రభుత్వ హయాంలో ఉగాది నాడు రాష్ట్రంలోని 25 లక్షల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. నిబంధనలకు లోబడే భూ సేకరణ, సమీకరణ చేస్తున్నామని తెలిపారు.

రిజర్వేషన్ల కుదింపు ఘనత చంద్రబాబుదే: మంత్రి పెద్దిరెడ్డి

బాబువి ఓటుబ్యాంకు రాజకీయాలు: మంత్రి మోపిదేవి

అమరావతి, రేపల్లె, మార్చి 3(ఆంధ్రజ్యోతి): "రాష్ట్రంలో బీసీ జనాభా అత్యధికంగా ఉన్న నేపథ్యంలో 59 శాతం రిజర్వేషన్లు ఉండాలనుకున్నాం. దీనివల్ల బీసీలకు న్యాయం జరుగుతుందని మా ప్రభుత్వం భావించింది. బీసీలకు రిజర్వేషన్ల వల్ల మేలు జరగటాన్ని చంద్రబాబు సహించలేకపోయారు. దీంతో తమ పార్టీకి చెందిన బిర్రు ప్రతాపరెడ్డితో సుప్రీంకోర్టులో పిటిషన్ వేయించారు. 59 శాతం నుంచి 50 శాతానికి రిజర్వేషన్లు కుదింపు ఘనత చంద్రబాబుదే" అని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం అమరావతి సచివాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బిర్రు ప్రతాపరెడ్డి, చంద్రబాబుతోపాటు లోకేశ్, ఎమ్మెల్సీ బాబూ రాజేంద్రప్రసాద్‌లకు అత్యంత సన్నిహితుడని వారితో దిగిన ఫోటోలను మంత్రి మీడియా ముందు ప్రదర్శించారు. తాము ఆధారాలతో చూపుతున్నా ప్రతాపరెడ్డి వైసీపీ కార్యకర్త అంటూ ఆరోపించడం దారుణమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు టీడీపీకి బుద్ధి చెప్పాలన్నారు. అసెంబ్లీ సమావేశాలపై ఇప్పటి వరకూ ఎలాంటి నిర్ణయం జరగలేదన్నారు. ఇంటర్, 10వ తరగతి పరీక్షలకు, స్థానిక సంస్థల ఎన్నికలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు. ఇదే అంశంపై మంత్రి మోపిదేవి వెంకటరమణారావు రేపల్లెలో మాట్లాడారు. బీసీల అభ్యున్నతికి పరోక్షంగా చంద్రబాబు అడ్డుపడుతున్నారని విమర్శించారు. బీసీలను ఓటు బ్యాంక్‌గా వాడుకునేందుకు టీడీపీ అధినేత పరోక్షంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

తాగుబోతుల సంఘం అధ్యక్షుడిగా చంద్రబాబు: రోజా

అమరావతి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు తాగుబోతుల సంఘం అధ్యక్షుడిలా వ్యవహరిస్తున్నారు. టీడీపీ నాయకులకు అధికారం పోయాక పిచ్చెక్కింది. బార్ సేల్స్‌మెన్‌ల బొండా ఉమా మాట్లాడుతున్నారు" అని ఏపీఐఐసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆర్.కె.రోజా ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. టీడీపీ పార్టీ కార్యాలయమా? బెల్ట్ షాపా? అన్నట్లు మారిందన్నారు. డీ అడిక్షన్ సెంటర్‌కు తీసుకువెళ్లి వారిని క్యూర్ చేయాలని సూచించారు.

మా గోడు వినపడుతోందా?

సీఎం జగన్‌కు రైతుల ప్రశ్న

▸▸ 'వినికిడి దినోత్సవం' నాడు హోరెత్తిన 'జై అమరావతి' నినాదాలు

▸▸ కృష్ణమ్మకు సారె సమర్పణ

▸▸ పోలీసు దిగ్బంధంలో మందడం

▸▸ 77వ రోజు కొనసాగిన ఆందోళనలు

గుంటూరు/విజయవాడ/తుళ్లూరు, మార్చి 3(ఆంధ్రజ్యోతి): "మా గోడు వినిపిస్తోందా సీఎం సార్!" అంటూ రాజధాని రైతులు, మహిళలు ఒక్కపెట్టున నినదించారు. వినికిడి దినోత్సవాన్ని పురస్కరించుకుని వినూత్న రీతిలో నినాదాలు చేస్తూ తమ నిరసనను కొనసాగించారు. రాజధానిగా అమరావతినే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు, రిలే నిరాహార దీక్షలు 77వ రోజు మంగళవారం కొనసాగాయి. ఎన్నికల సమయంలో అమరావతిని అభివృద్ధి చేస్తామని హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చాక 3 రాజధానులంటూ మమ్మల్ని నట్టేట ముంచారంటూ రాయపూడి రైతులు కృష్ణానదిలో పికల్లోతు నీళ్లలో నిలబడి నిరసన తెలిపారు. పెదపరమి దీక్షా శిబిరంలో మహిళలు హనుమాన్ చాలీసా పఠించారు. కాగా, మంగళవారం ఉదయం సీఎం జగన్ సచివాలయానికి వస్తున్నారంటూ మందడంలో భారీ సంఖ్యలో పోలీసులు మోహరించారు. ప్రతి ఇంటి వద్ద పోలీసులు వలలు పట్టుకొని నిలబడ్డారు.

మందడంలో రైతుల దీక్షా శిబిరాన్ని ఖాళీ చేయిస్తున్న పోలీసులు

- 3 రాజధానుల నిర్ణయం వెనక్కి తీసుకోవాలంటూ తుళ్లూరులో రైతులు బుధవారం గరిటెతో పళ్లెం మోగిస్తూ నిరసన తెలపాలని నిర్ణయించారు.
- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఆధ్వర్యంలో నారాకోడూరు రైతులు 30 క్వింటాల కూరగాయలను నిరసన శిబిరాలకు అందించారు. మంగళగిరికి చెందిన ఫిరమిడ్ ధ్యానకేంద్రం ప్రతినిధులు సంఘీభావం తెలిపారు. పెనుమాకలో మహిళలు 'సోది' చెప్పించుకుని నిరసన తెలిపారు.
- తాడికొండ, తుళ్లూరులో సీపీఐ నేత ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ, రాజధాని పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. మహిళలు మాస్కులు ధరించి నిరసనలు వ్యక్తం చేశారు.
- స్థానిక ఎన్నికల్లో జగన్‌కు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీడీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు అన్నారు. కలక్టరేట్ ఎదుట జరుగుతున్న దీక్షలకు సంఘీభావం ప్రకటించారు. మాజీ మంత్రులు పుల్లారావు, నక్కా ఆనంద్‌బాబు సంఘీభావం తెలిపారు.
- ఎంపీ నందిగం సురేశ్ కారుపై గత నెల 23న దాడి చేశారంటూ రాజధాని ప్రాంత రైతులపై పెట్టిన కేసులో నిందితులకు మంగళవారం బాపట్ల డీఎస్పీ కార్యాలయంలో బెయిల్ ఇచ్చారు.
- రాజధాని అమరావతి దళితుల నియోజకవర్గంలో ఉండకూడదని కుట్రలు చేస్తున్నారని, ఈ పరిస్థితుల్లో తమ పోరాటానికి అండగా ఉండాలని ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను రాజధాని దళిత జేఏసీ నేతలు కోరారు. ఏలూరులో ఆయనకు వినతిపత్రాలు ఇచ్చారు.

అమానుషాలను అడ్డుకోండి

మానవహక్కులు, మహిళా కమిషన్‌లకు అమరావతి మహిళా జేఏసీ ఫిర్యాదు

న్యూఢిల్లీ, మార్చి 3(ఆంధ్రజ్యోతి): "రాజధానిగా అమరావతినే కొనసాగించాలని, 3 రాజధానుల ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని కోరుతూ గత రెండున్నర నెలలుగా అహింసా మార్గంలో నిరసన వ్యక్తం చేస్తున్న మాపై పోలీసులు అమానుషంగా వ్యవహరిస్తున్నారు. రైతులు, మహిళలని కూడా చూడకుండా దాడులు చేస్తున్నారు. అర్ధరాత్రి వేళ ఇళ్లకు వచ్చి అరెస్టులు చేస్తున్నారు. ఇలాంటి పోలీసులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి" అని అమరావతి నుంచి తరలి వచ్చిన మహిళా రైతు ప్రతినిధులు జాతీయ మానవహక్కుల కమిషన్(ఎన్‌హెచ్‌ఆర్‌సీ), జాతీయ మహిళా కమిషన్‌లకు ఫిర్యాదు చేశారు. మంగళవారం ఎన్‌హెచ్‌ఆర్‌సీ చైర్మన్ హెచ్ఎల్ దత్, సభ్యులు జస్టిస్ పీసీ పంత్, మహిళా కమిషన్ సభ్యురాలు ఎస్.కుందార్‌లతో రైతు ప్రతినిధులు డాక్టర్ శైలజ, పద్మలత, జమ్ముల శైలజలతో పాటు అమరావతి పరిరక్షణ సమితి జేఏసీ ప్రతినిధులు జీవీఆర్ స్వామి, ఆర్‌వీ స్వామి ప్రొఫెసర్ కె. శ్రీనివాసరావు భేటీ అయ్యారు. త్వరలోనే కమిషన్ తరఫున ప్రతినిధులను పంపించి, విచారణ జరిపిస్తామని కమిషన్ సభ్యురాలు ఎస్. కుందార్ హామీ ఇచ్చారు.

ఎంపీలు కేశినేని, సుజనాలతో భేటీ

జేఏసీ ప్రతినిధులు, మహిళా రైతు ప్రతినిధులు టీడీపీ ఎంపీ కేశినేని నాని, బీజేపీ ఎంపీ సుజనాచౌదరితో విడివిడిగా భేటీ అయ్యారు.

ఉద్యమానికి రక్షణ కల్పించండి: గవర్నర్‌కు వినతి

విజయవాడ, మార్చి 3(ఆంధ్రజ్యోతి): రాజధాని పరిరక్షణ కోసం ఉద్యమిస్తున్న మహిళలపై పోలీసులు అక్రమ కేసులు పెడుతున్నారని, వైసీపీ నేతలు భౌతికదాడులకు పాల్పడుతున్నారని అమరావతి పరిరక్షణ సమితి(జేఏసీ) మహిళా ప్రతినిధులు గవర్నర్ విశ్వభూషణ్‌కు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర ప్రయోజనాలు, భావితరాల భవిష్యత్తు కోసం ఉద్యమంలో పాల్గొంటున్న మహిళలకు రక్షణ కల్పించాలని విన్నవించారు. ఈ మేరకు జేఏసీ మహిళా విభాగం ఆధ్వర్యంలో ప్రతిపక్ష పార్టీల మహిళా నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు మంగళవారం రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్‌ను కలిశారు.

గవర్నర్‌కు వినతిపత్రం ఇస్తున్న జేఏసీ మహిళలు

పాతికేళ్ల లబ్ధికి పాతర

(మొదటి పేజీ తరువాయి)

సుప్రీంకోర్టుకు అప్పీలుకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారమిక్కడ మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో చంద్రబాబు విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుత రిజర్వేషన్లను కుదించడం వల్ల బీసీలకు సుమారుగా పది శాతం రిజర్వేషన్లు తగ్గిపోతున్నాయని, స్థానిక సంస్థల్లో 16 వేల పదవులను వారు కోల్పోయే పరిస్థితి వచ్చిందని చెప్పారు. 'తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే బీసీలకు మొదటిసారి రాజకీయంగా గుర్తింపు, ప్రాధాన్యం వచ్చింది. 1987లో మొదటిసారి బీసీలకు టీడీపీ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో 27 శాతం రిజర్వేషన్లు కల్పించింది. 1994లో 34 శాతానికి పెంచింది. ఆ తర్వాత వచ్చిన ప్రతి ఎన్నికలో బీసీలు ఈ రిజర్వేషన్‌ను అనుభవించారు. కిరణ్ కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మొత్తం రిజర్వేషన్లను 60 శాతంగా నిర్ధారించి స్థానిక ఎన్నికలు పెట్టాలని జీవో ఇచ్చారు. రిజర్వేషన్లు ఏభై శాతం దాటకూడదని హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు ఇచ్చింది. దానిపై కిరణ్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లి బలంగా వాదనలు వినిపించింది. దీనితో అరవై శాతం రిజర్వేషన్లకు అంగీకరిస్తూ సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది" అని గుర్తుచేశారు. జగన్‌కు ముందున్న ప్రభుత్వాలన్నీ బీసీల రిజర్వేషన్లను కాపాడాయని టీడీపీ అధినేత చెప్పారు. 'మరి ఈ ప్రభుత్వం ఆ పని ఎందుకు చేయలేకపోతోంది? హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు అప్పీలు చేయకుండా రిజర్వేషన్లను తగ్గించి ఎన్నికలకు వెళ్లాలని ఎందుకు హడావుడి పడుతోంది? ఇది బీసీ వర్గాల పట్ల ద్రోహపూరితంగా వ్యవహరించడం కాదా? ఈ ప్రభుత్వం బీసీ వ్యతిరేక ధోరణితో వ్యవహరించడం లేదా' అని ప్రశ్నించారు.

గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి చెందిన శ్రీధర్ టీడీపీ కార్యకర్త. పార్టీపై అభిమానంతో పసుపు రంగు బుల్లెట్‌ను కొత్తగా కొనుగోలు చేశారు. దానిని తొలుత చంద్రబాబే నడపాలని కోరారు. బాబు సరేనంటూ బుల్లెట్ ఎక్కి ముందుకు నడిపారు.

ఏదో ఒక తీర్పు ఇచ్చేయాలని అడిగారు..

బీసీ రిజర్వేషన్లు తగ్గకుండా చూడటానికి హైకోర్టులో బలంగా వాదనలు వినిపించే బదులు ఏదో ఒక తీర్పు ఇచ్చేయండని ప్రభుత్వం తరపు న్యాయవాదులు కోర్టును అభ్యర్థించారని చంద్రబాబు ఆక్షేపించారు. అమరావతి విషయంలో రైతులు వేసిన కేసును ఎదుర్కోవడానికి కోట్ల రూపాయలు వెచ్చించి ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుంచి పెద్ద పెద్ద లాయర్లను తెచ్చారని, బీసీ రిజర్వేషన్లు కాపాడేందుకు అలాంటి ప్రయత్నం ఎందుకు చేయలేదని నిలదీశారు. 'ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెట్టకపోతే కేంద్రం నుంచి వచ్చే నిధులు ఆగిపోతాయన్నది ఒక వంక. తొమ్మిది నెలల నుంచీ ఏం చేశారు? ఇన్ని రోజులూ కాలక్షేపం చేసి ఇప్పుడు నిధులు వంక చెబుతున్నారు' అని చంద్రబాబు మండిపడ్డారు. "ఏభై శాతానికి పైగా ఉన్న బీసీలకు ఇప్పటిదాకా ఉన్న ప్రయోజనాలు పోయే ప్రమాదం ఏర్పడినప్పుడు ఆ సంఘాల వారితో.. పార్టీలతో కనీసం చర్చించే సంస్కారం కూడా లేదా? ఎందుకీ గర్వం? సుప్రీంకోర్టుకు వెళ్లడానికి ఎందుకు భయం" అని ప్రశ్నించారు. ప్రభుత్వం కచ్చితంగా వెంటనే సుప్రీంకోర్టుకు అప్పీలుకు వెళ్లాలని డిమాండ్ చేశారు. లేదంటే తామే వెళ్తామని, కానీ తమకు కొన్ని పరిమితులు ఉంటాయని... ప్రభుత్వం వెళ్తేనే దానికి మరింత విలువ వస్తుందని చెప్పారు. రిజర్వేషన్లు 50 శాతానికి దాటడానికి వీలు లేదని కోర్టుకు వెళ్లింది వైసీపీ నేతలేనని చంద్రబాబు స్పష్టం చేశారు. 'బోయ రామాంజనేయులు అనంతపురం జిల్లా రాప్తాడు మండల వైసీపీ కన్వీనర్. రెండో వ్యక్తి బిర్రు ప్రతాపరెడ్డి.. రెడ్డి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి. ఆయన వైఎస్ రాజశేఖరరెడ్డితో, జగన్‌లతో ఫొటోలు దిగారు' అని చెప్పారు.

మళ్లీ రెచ్చిపోయిన వైసీపీ

▸▸ లోకేశ్‌ను అడ్డుకోవడానికి వీరంగం

▸▸ సీతానగరం వెళ్తుండగా దాడులు

▸▸ టీడీపీ కార్యకర్తలపై దాడి

రాజమహేంద్రవరం, మార్చి 3(ఆంధ్రజ్యోతి): గత వారం టీడీపీ అధినేత చంద్రబాబు విశాఖ పర్యటనను అడ్డుకున్న వైసీపీ కార్యకర్తలు.. తాజాగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్‌ను అడ్డుకోవడానికి విశ్వప్రయత్నాలు చేశారు. పోలీసులను కూడా లెక్కచేయకుండా వీరంగం వేశారు. మహిళా కానిస్టేబుళ్ల ను కూడా తోసివేసి టీడీపీ కార్యకర్తలపై దాడికి దిగారు. తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి లోకేశ్ మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు వచ్చారు. తొర్రే డు కాలువ వద్ద టీడీపీ శ్రేణులు స్వాగతం పలికాయి. కొంత దూరంలో మునికూడలి గ్రామం వద్ద మధ్యాహ్నం నుంచి 100 మంది వైసీపీ కార్యకర్తలు టెంట్ వేసి రోడ్డు కు అడ్డంగా బైఠాయించి.. 'పప్పూ గో బ్యాక్' అంటూ ప్లకార్డులతో నినాదాలు చేశారు. ఆ సమయంలో లోకేశ్ కా న్వాయ్ అక్కడకు ప్రవేశించింది. కాన్వాయ్‌కు ముందు టీడీపీ కార్యకర్తలు మోటార్ సైకిళ్లపై వెళ్లారు. లోకేశ్ వాహనం 100 మీటర్ల దూరంలో ఉన్న సమయంలో వైసీపీ కార్యకర్తలు రెచ్చిపోయారు. పోలీసులు వారిని వె నక్కి నెట్టే ప్రయత్నం చేసినా సాధ్యం కాలేదు. వైసీపీ కా ర్యకర్తలు మహిళా పోలీసులను కూడా తోసేసి కాన్వాయ్ కు అడ్డుగా వచ్చే ప్రయత్నం చేశారు. ఈ దశలో టీడీపీ కార్యకర్తల్లో కొందరు వాదనకు దిగారు. ఇది ఘర్షణగా మారింది. ముష్టి యుద్ధం జరిగింది. ఇరువర్గాలూ కుర్చీలతో కొట్టుకున్నా యి. పోలీసులతో పా టు పలువురికి గా యాలయ్యాయి. చివరకు పోలీసులు వైసీపీ కార్యకర్తలను బలవంతంగా గెంటేశారు. లోకేశ్, మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేశ్, జడ్పీ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్, బాలయోగి కుమారుడు హరీశ్ తదితరులు అప్పటికే కాన్వాయ్‌తో ముందుకు వెళ్లారు. ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ చేసి లోకేశ్ తిరిగి వచ్చేటప్పుడు కూడా ఆయన్ను అడ్డుకోవడానికి వైసీపీ శ్రేణులు మళ్లీ ప్రయత్నించాయి.

సీతానగరం మండలం మునికూడలిలో ఘర్షణకు దిగిన వైసీపీ, టీడీపీ కార్యకర్తలను అదుపుచేస్తున్న పోలీసులు

మేం తలచుకుంటే లోకేశ్‌ను బట్టలూడదీసి తన్నేవాళ్లం: జక్కంపూడి

టీడీపీ పాలనలో అన్యాయానికి గురైన పురుషోత్తపట్నం రైతులు ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన వ్యక్తం చేస్తుంటే లోకేశ్, పెందుర్తి వెంకటేశ్ అనుయాయులు రౌడీలు, గుండాల్లా వారిపై దాడి చేశారని కాపు కార్పొరేషన్ చైర్మన్, రాజానగరం వైసీపీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆరోపించారు. తాము తలచుకుని ఉంటే లోకేశ్‌ను బట్టలూడదీసి తన్నేవాళ్లమని చెప్పారు. ఆయన ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకు వెళ్లేవారు కాదన్నారు.

ఒళ్లు దగ్గరెట్టుకోకపోతే.. తన్ని తరిమికొడతాం

▸▸ ఇది పులివెందుల, ఇడుపులపాయ కాదు: లోకేశ్

'రాజకీయ పార్టీలు ప్రచారం చేసుకోవడం రాజ్యాంగపరంగా లభించిన హక్కు. అధికారం ఉంది కదాని అడ్డుకోవాలంటే ఊరుకోం. ఇక మీ పాలన 4 సంవత్సరాల 3 నెలలే ఉంది. ఒళ్లు దగ్గరెట్టుకుని పాలన చేయండి. కాదని మా జోలికి వస్తే తన్ని తరిమికొడతాం' అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ వైసీపీ శ్రేణులను హెచ్చరించారు. తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని మంగళవారం ఆవిష్కరించిన అనంతరం అక్కడ జరిగిన సభలో మాట్లాడారు. 'మేం ప్రశాంతంగా కాన్వాయ్‌లో వస్తుంటే 40 మంది ఇడుపులపాయ దొంగలతో అడ్డుకుంటారా? పెయిడ్ ఆర్టిస్టులను పెట్టి అడ్డం వస్తారా? ఇది పులివెందుల కాదు, ఇడుపులపాయ కాదు. జగన్ ఓ తుగ్లక్ ముఖ్యమంత్రి. ఇష్టానుసారం వ్యవహరిస్తున్నాడు" అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ అన్నారు.

బాలయోగి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చంద్రబాబు

బాలయోగి సేవలు చిరస్మరణీయం: చంద్రబాబు

మంగళగిరి, మార్చి 3: "స్వర్గీయ జీఎంసీ బాలయోగి తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేశారు. ఆయన అందించిన సేవలను ఎన్నటికీ మరువలేం" అని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. బాలయోగి 18వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాలయోగి రాష్ట్ర మంత్రిగా, ఎంపీగా, లోక్‌సభ స్పీకర్‌గా ఎంతో హుందాగా పనిచేసి ఆ పదవులకే వన్నె తెచ్చారన్నారు. బాలయోగి స్ఫూర్తిగా కార్యకర్తలు పార్టీ అభివృద్ధికి క్రమశిక్షణతో పనిచేయాలని కోరారు.

బీసీలను మోసం చేసిన జగన్: టీడీపీ

అమరావతి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్ విషయంలో జగన్మోహన్‌రెడ్డి ధ్వంద వైఖరి అవలంబిస్తున్నారని టీడీపీ నేతలు విమర్శించారు. బీసీలకు 59% రిజర్వేషన్ ఇస్తామని ఎన్నికల్లో నమ్మబలికి, కోర్టులో తన వర్గీయుడితోనే కేసు వేయించి, డ్రామా ఆడుతున్నారని మంగళవారం ట్విటర్ వేదికగా విమర్శలు గుప్పించారు.

పవరున్న పదవులు రెడ్లకే

"పల్లెటూల సర్పంచుల, పట్టనాల సెయిర్మన్ల సగం బీసీలకిస్తమని సంకలెగరవెయ్యమన్రు. శాసనసభ్యుల్లో, పార్లమెంటు మెంబర్లో అరకొర సీటులిచ్చి ఐసుజేసి పోతన్రు. పవరు లేని పదవుకుండే రిజర్వేషను.. పవరున్న పదవుల్లో మూడొంతులు మీ రెడ్లకే.. ఓట్లేసిన ఆశతో పోటీకి సీట్లొస్తాయనుకుంటే, రెడ్డి సంఘంతో రిజర్వేషన్‌పై వేటేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన వారికి వెన్నుపోటు పొడుస్తూ మీ 'ఫ్యాన్'యే కేసేశారు. వెనుకబడిన వారు మీ వెనుకే ఉండాలా? జగన్ గారూ?".

- అచ్చెన్నాయుడు, టీడీఎల్పీ ఉపనేత

జగన్.. అంతన్నాడింతన్నాడే..

"అంతన్నాడింతన్నాడే బీసీలకు రిజర్వేషనన్నాడే.. జగన్‌రెడ్డి. రిజర్వేషన్లు రాకుండా రెడ్డి సంఘంతోనే కేసేయించాడే జగన్‌రెడ్డి. వెనుకబడినోళ్లను రిజర్వేషన్లతో ముందుకు తెస్తానన్నాడే జగన్‌రెడ్డి. బీసీలు ముందుకు రాకుండా కోర్టులో తనే కేసేయించాడే వైసీపీ నాయకుడితో".

- మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడు

పిల్లిలా జగన్ తీరు

"ఇచ్చేదీ మేమే.. తెంచేదీ మేమే.. అన్నట్లుంది జగన్ తీరు. అమాయకుల్లా కనపడ్డారేమో బీసీలను జగన్ బాగా మోసం చేశారు. 59% రిజర్వేషన్ ఇచ్చి, తన వాళ్లతోనే కోర్టులో అడ్డుకట్ట వేసి, పిల్లిలా కళ్లు మూసుకుని పాలు తాగుతుంటే ఎవ్వరూ చూడరనుకోవడం జగన్‌కే చెల్లింది".

- కేఈ ప్రభాకర్, ఎమ్మెల్సీ

బీసీల చెవిలో క్యాబేజీ

"రెడ్డి సంఘం ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్‌రెడ్డితో బీసీలకు వ్యతిరేకంగా కేసు వేయించి, బీసీల చెవిలో క్యాబేజీ పెట్టాలని జగన్, విజయసాయి రెడ్డి తెగ ఆయాస పడుతున్నారు. మొన్నటి వరకు ప్రజల చెవిలో పూలు పెట్టారు. ఇప్పుడు ఏకంగా క్యాబేజీ పెట్టాలని ప్రయత్నిస్తున్నారు.".

- బుద్దా వెంకన్న, ఎమ్మెల్సీ

ఇచ్చి లాక్కోవడం జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య

"ఒక చేత్తో ఇచ్చినట్లే ఇచ్చి, రెండో చేతికి తెలియకుండా లాక్కోవడం జగన్‌కి వెన్నతో పెట్టిన విద్య. బీసీలకు 59% రిజర్వేషన్ ఇస్తామని నమ్మబలికి ఇప్పుడు తనకు సంబంధించిన వాళ్లతోనే కేసులు వేసి, దాన్ని అడ్డుకుంటున్నామనే నెపం మాపై వేయాలని కుయుక్తులు పన్నుతున్నారు. కానీ నిజం నిప్పు లాంటిది. జగన్ జగన్నాథ మాయను ప్రజలు గమనిస్తున్నారు".

- పంచుమర్తి అనురాధ, టీడీపీ అధికార ప్రతినిధి

సీఎం అసమర్థత వల్లే బీసీలకు అన్యాయం: జవహర్

మంగళగిరి, మార్చి 3: "సీఎం జగన్ అసమర్థత వల్లే హైకోర్టులో బీసీలకు అన్యాయం జరిగింది. తన తప్పును తెలుసుకుని బీసీలకు న్యాయం జరిగేలా సుప్రీం కోర్టులో వాదనలు వినిపించాలి" అని మాజీ మంత్రి కేఎస్ జవహర్ మంగళగిరిలో అన్నారు. "బీసీలే తమ పార్టీకి వెన్నెముక అని చెప్పి జగన్ అధికారంలోకి రాగానే వారి వెన్ను విరిచారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి దక్కాల్సిన స్థానాలను దక్కకుండా చేశాడు" అని మాజీ విప్ కూన రవికుమార్ మండిపడ్డారు.

వైసీపీ పాలనలో కన్నీరు కార్చిందెవరు?: చింతమనేని

గుంటూరు, మార్చి 3(ఆంధ్రజ్యోతి): "వైసీపీ పాలనలో రాజధాని రైతులు మాత్రమే కన్నీరు పెట్టడం లేదు. రాష్ట్రంలోని రోజువారి కూలీ నుంచి ధనికుల వరకు అందరూ బాధపడుతున్నారు. జగన్ పాలనలో ఏ ఒక్క వర్గమైనా సంతృప్తిగా ఉందని నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా. రోజుకో బారెడు చొప్పున

ఆందోళన చెందవద్దు

డబ్ల్యుహెచ్‌వో

బీజింగ్/వాషింగ్టన్, మార్చి 3 : కరోనాపై ఆందోళన అవసరం లేదని, జాగ్రత్తలు తీసుకుంటే వైరస్‌ను అదుపులో ఉంచవచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌వో) భరోసా ఇచ్చింది. ప్రస్తుతం కరోనా మహమ్మారి కారణంగా ప్రపంచమంతా అజ్ఞాతంలోకి వెళ్లినట్లైందని సంస్థ చీఫ్ టెడ్రోస్ అధానమ్ పేర్కొన్నారు. చైనాలో క్వారంటైన్‌ను పటిష్ఠంగా ఏర్పాటుచేయడంతో కరోనా వైరస్ బారిన పడుతున్న వారి సంఖ్య తగ్గుతోందని టెడ్రోస్ ప్రశంసించారు. మంగళవారం చైనాలో 125 కరోనా కేసులు నమోదయ్యాయని, గత ఆరు వారాల్లో అతి తక్కువ కేసులు నమోదవడం ఇదే మొదటిసారని, క్వారంటైన్‌ను పటిష్ఠంగా ఏర్పాటు చేయడం వల్లే ఇది సాధ్యమైందని ఆయన చెప్పారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అప్రమత్తం

- ప్రయాణికులకు థర్మల్ స్క్రీనింగ్.. అంబులెన్స్‌లు సిద్ధం
- విమానాశ్రయ సిబ్బందికి మాస్క్‌లు తప్పనిసరి

శంషాబాద్/శంషాబాద్ రూరల్, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 3: రాష్ట్రంలో కరోనా కేసు నమోదుతో శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే అంతర్జాతీయ ప్రయాణికులందరికీ థర్మల్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య సిబ్బంది మరింత అప్రమత్తమయ్యారు అనుమానితులను గుర్తించి వెంటనే గాంధీ ఆస్పత్రికి తరలిస్తున్నారు. జీఎంఆర్ సంస్థ సిబ్బంది అందరికీ మాస్క్‌లు పంపిణీ చేసింది. క్యాబ్ డ్రైవర్లు, బస్సు డ్రైవర్లు కూడా మాస్క్‌లు ధరించే విధులు నిర్వహిస్తున్నారు. కాగా, కరోనా భయమో ఏమో గానీ శంషాబాద్‌లో అంతర్జాతీయ ప్రయాణికుల సంఖ్య క్రమేపీ తగ్గుతోంది. మంగళవారం దుబాయ్ మీదుగా వచ్చిన పలు విమానాల్లో ప్రయాణికుల సంఖ్య చాలా తక్కువగా ఉంది. ఒక విమానంలో 320 సీట్లకుగాను 102 మందే వచ్చినట్లు ప్రయాణికులు తెలిపారు.

15రోజులకే వచ్చేశా

రెండు నెలల విజిట్ వీసాపై దుబాయ్ వెళ్లాను కరోనా వైరస్ భయంతో 15రోజుల్లోనే తిరిగొచ్చాను. ఎయిర్‌పోర్టులో నాకు అన్ని పరీక్షలు నిర్వహించారు. ఒక ఫామ్ ద్వారా పూర్తి వివరాలను తీసుకున్నారు.

- బాబు, సిద్దిపేట

కరచాలనాలు వద్దు.. నమస్కారం చాలు

- ప్రజలకు ఈటల సూచన.. నిలకడగా కరోనా బాధితుడి ఆరోగ్యం

హైదరాబాద్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): కరోనాపై ప్రజలెవరూ భయాందోళనలకు గురికావొద్దని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. పరిస్థితిని ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. స్వీయ నియంత్రణ చర్యల్లో భాగంగా ప్రస్తుతానికి ఇతర వ్యక్తులతో కరచలనాలు చేయొద్దని.. నమస్కారంతో పలుకరించాలని సూచించారు. 'కరోనా బారినపడ్డ యువకుడి ఆరోగ్యం నిలకడగా ఉంది. అతడికి అందించాల్సిన చికిత్సపై అధ్యయనం చేసేందుకు కేరళకు వైద్య బృందాన్ని పంపనున్నాం. బాధితుడు బస్సులో, ఇంట్లో, ఆసుపత్రిలో కలిసిన 88 మందిని గుర్తించాం. వారిలో 8 మందిని ట్రేస్ చేశాం. వైరస్ కట్టడిలో కేంద్రం ఇస్తున్న మార్గదర్శకాలను అనుసరిస్తున్నాం. మరిన్ని మాస్కులు పంపాలని కోరాం. కరోనా లేకుంటే మాస్కులు ధరించాల్సిన అవసరం లేదు' అని తెలిపారు. రోగుల ట్రావెల్ హిస్టరీ తెలుసుకోవాలని ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలకు మంత్రి విజ్ఞప్తి చేశారు.

హోలీ ఈవెంట్లపై కరోనా ప్రభావం

హైదరాబాద్‌సిటీ, మార్చి 3, (ఆంధ్రజ్యోతి) : కరోనా వైరస్ ఇప్పటికే అంతర్జాతీయంగా వాణిజ్యంపై ప్రభావం చూపితే, ఇప్పుడు హోలీ ఈవెంట్లపైనా ప్రభావం చూపే అవకాశాలు కనిపిస్తున్నాయి. నగరంలో కరోనా వైరస్ పాజిటివ్ కేసు నమోదు కాగానే తమ హోలీ ఈవెంట్ల టిక్కెట్ల అమ్మకాలలో మందగమనం కనిపిస్తోందని పలు ఈవెంట్ల నిర్వాహకులు తెలిపారు. ఈవెంట్ల పరిస్థితి ఇలాగుంటే అపార్ట్‌మెంట్లలో ఈసారికి హోలీ చేసుకోకపోవడమే మంచిదనే అభిప్రాయాన్ని పలు గేటెడ్ కమ్యూనిటీలతో పాటు అపార్ట్‌మెంట్ వాసులూ వ్యక్తీకరిస్తున్నారు.

పశువుల నుంచి వ్యాపించదు: వెటర్నరీ డైరెక్టర్

అమరావతి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): కరోనా వైరస్ పశువుల నుంచి మనుషులకు వ్యాపించిన దాఖలాలు లేవని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్ధారించినట్లు రాష్ట్ర పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉడకబెట్టిన మాంసం, కోడి గుడ్లు తినడం, కాసిన పాలు తాగడం వల్ల కరోనా వైరస్ వ్యాప్తి చెందదని స్పష్టం చేశారు. ఈ అపోహలను విడనాడి ఉడకబెట్టిన గుడ్లు, మాంసం నిర్భయంగా తినవచ్చని చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న పుకార్లను నమ్మవద్దని కోరారు. మరిన్ని వివరాలకు పశు సంవర్ధకశాఖ టోల్‌ఫ్రీ నంబరు 085-00-00-1962 ద్వారా తెలుసుకోవచ్చన్నారు.

మిలాన్ 2020 నిరవధిక వాయిదా

విశాఖపట్నం, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): తూర్పు నౌకాదళం విశాఖపట్నంలో ఈనెల 18 నుంచి ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న 'మిలాన్-2020' కరోనా దెబ్బకు నిరవధికంగా వాయిదా పడింది. ప్రస్తుతం ప్రపంచమంతా కరోనా (కొవిడ్-19) వైరస్‌తో ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తూర్పు నౌకాదళం మంగళవారం ప్రకటించింది. మిలాన్‌కు 30 దేశాల నుంచి నౌకాదళాల ప్రతినిధులు హాజరు కావలసి ఉంది. వారంతా ఇక్కడికి వస్తే కరోనా ప్రబలే ప్రమాదం ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే దీన్ని ఎప్పుడు నిర్వహించేదీ తర్వాత ప్రకటిస్తామని నేవీ వర్గాలు పేర్కొన్నాయి.

కరోనా స్క్రీనింగ్స్‌లో కేంద్రం మూసధోరణి!

హైదరాబాద్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): విదేశాల నుంచి వచ్చే కరోనా అనుమానిత ప్రయాణికుల స్క్రీనింగ్స్‌లో కేంద్ర ప్రభుత్వం ఇంకా మూసపద్ధతులనే అవలంబిస్తోందని రాష్ట్ర పురపాలక, ఐటీ మంత్రి కేటీఆర్ అన్నారు. కరోనా చికిత్స ఏర్పాట్లపై మంగళవారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో మంత్రివర్గ ఉపసంఘం భేటీ అయింది. కేబినెట్ సబ్ కమిటీలో సభ్యుడైన కేటీఆర్‌తో పాటు మంత్రులు ఎర్రబెల్లి, ఈటల ఉన్నారు. " కొన్ని దేశాల నుంచి వచ్చే వారినే భారత ప్రభుత్వం స్క్రీనింగ్ చేస్తోంది. కరోనా ప్రభావిత దేశాల నుంచి ఎక్కువ మంది దుబాయ్ నుంచే భారత్‌కు వస్తారు. కానీ కేంద్రం ఆ దేశం నుంచి వచ్చే ప్రయాణికులను పరీక్షించడం లేదు. కేంద్రం ఇంకా ఇలాంటి మూస పద్ధతిలోనే వ్యవహరిస్తోంది.' అని వ్యాఖ్యానించారు.

'కరోనా' టీకా తయారీకి ముమ్మర ప్రయత్నాలు: ట్రంప్

వాషింగ్టన్, మార్చి 3: కరోనా కట్టడికి టీకా తయారీ దిశగా తమ దేశ ఔషధ కంపెనీలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. పది దిగ్గజ ఫార్మా కంపెనీల సీఈవోలతో వైట్‌హౌస్‌లో భేటీ అనంతరం ఆయన ఈవిషయాన్ని వెల్లడించారు. టీకా తయారీకి సంయుక్త వ్యూహంతో సాగాలని వారికి సూచించారు. టీకా అభివృద్ధిలో ఇతర దేశాలతో కలిసి పనిచేస్తామని ట్రంప్ తెలిపారు. కరోనా బాధిత దేశాల పరిస్థితిపై తమకు పూర్తి అవగాహన ఉందన్నారు.

విరుగుడు కనుగొన్నాం: ఫైజర్

వాషింగ్టన్, మార్చి 3: కరోనా టీకాను కనుగొనే యత్నాల్లో అమెరికా ఫార్మా కంపెనీలు ముందంజలో ఉన్నాయి. న్యూయార్క్ కేంద్రంగా పనిచేసే ఫైజర్ కంపెనీ ఓ అడుగు ముందుకేసి కరోనాను కట్టడి చేయగల యాంటీ వైరల్ ఔషధ సమ్మేళనాలను కనుగొన్నట్లు ప్రకటించింది. థర్డ్ పార్టీ డ్రగ్ టెస్టింగ్ ఏజెన్సీ ఫలితాలు నెలాఖరుకు వస్తాయని, దాంతో ఆ సమ్మేళనాల్లో ఎన్ని కరోనాకట్టడికి దోహదపడతాయనేది తేలుతుందని స్పష్టంచేసింది. అన్నీ అనుకున్నట్టుగా జరిగితే ప్రభావవంతంగా పనిచేసే ఔషధ సమ్మేళనాలతో ఏడాది చివరికల్లా ఫైజర్ ప్రయోగ పరీక్షలను ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి.

26 ఔషధ ముడిపదార్థాల ఎగుమతిపై భారత్ ఆంక్షలు

న్యూఢిల్లీ, మార్చి 3 : చైనాలో కరోనా కల్లోలం నేపథ్యంలో 26 ఔషధ ముడిపదార్థాల(ఏపీఐ) ఎగుమతిపై భారత్ ఆంక్షలు విధించింది. వైరస్ విస్తరిస్తున్న నేపథ్యంలో దేశ అవసరాల రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇకపై వాటి ఎగుమతికి కంపెనీలు ప్రత్యేక లైసెన్సు పొందాలి. భారత్ ఆంక్షలు విధించిన ఏపీఐల జాబితాలో పారసిటమాల్, బీ1, బీ12 విటమిన్లు కూడా ఉన్నాయి. గతేడాది భారత్ చైనాకు రూ.1600 కోట్ల విలువైన ఏపీఐలను ఎగుమతి చేసింది.

'కరోనా'పై యుద్ధానికి సన్నద్ధం!

- అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు కరోనాపై అవగాహన కల్పించే బాధ్యత విద్యాశాఖదే. సబ్బు, ఆల్కహాల్ శానిటైజర్స్‌తో చేతులు కడుక్కోవడాన్ని ప్రోత్సహించాలి.. పాఠశాల గది తలుపులు, హ్యాండిల్స్, లాక్స్‌ను డిటెర్జంట్స్‌తో శుభ్రం చేయాలి.

హైదరాబాద్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో కరోనా పాజిటివ్ కేసు నమోదు కావడంతో దాన్ని వ్యాప్తి, విస్తృతిని ఎదుర్కొనేందుకు సర్కారు అన్ని రకాలుగా సిద్ధమైంది. కరోనా బాధితుల కోసం మూడు వేల పడకల ఐసోలేషన్ వార్డులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో కరోనాను ఎదుర్కొనేందుకు మంగళవారం ఉదయం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో కేబినెట్ సబ్ కమిటీ భేటీ అయింది. వైద్య మంత్రి ఈటల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మంత్రులు కేటీఆర్, ఎర్రబెల్లి దయాకర్‌రావుతో పాటు సీఎస్ సోమేశ్‌కుమార్, వైద్య ఆరోగ్యశాఖ, మునిసిపల్, పంచాయతీరాజ్‌కు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా కరోనాపై కార్యాచరణను సిద్ధం చేశారు. కరోనా చికిత్సకు సంబంధించిన ఏర్పాట్లకై తక్షణమే వైద్య ఆరోగ్యశాఖకు ప్రభుత్వం రూ. 100 కోట్లు కేటాయించింది. ఏ ఏ శాఖ ఏ విధంగా పనిజేయాలన్న దానిపై దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా తక్షణమే 104 హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేశారు. కరోనా చికిత్స కోసం ప్రత్యేక ఆస్పత్రిని ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ప్రస్తుతం ఒక్క పాజిటివ్ కేసు నమోదైనప్పటికీ, దాని ప్రభావం మరో 88 మందిపై ఉండటంతో సుమారు 3 వేల ఐసోలేషన్ పడకలను సిద్ధం చేస్తోంది. గాంధీ, చెస్ట్‌లతో పాటు మిలటరీ ఆస్పత్రి, కింగ్‌కోఠీ, వికారాబాద్ చెస్ట్ ఆస్పత్రిలో ప్రత్యేక ఐసోలేషన్ వార్డులను ఏర్పాటు చేస్తున్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ప్రైవేటు మెడికల్ కాలేజీలోని బెడ్స్‌ను కూడా ఐసోలేషన్ కోసం సంప్రదింపులు జరిపారు. ఒక్కో కాలేజీ నుంచి 200 పడకల చొప్పున 2 వేల పడకలను కరోనా కోసం ప్రత్యేకంగా సిద్ధం చేస్తోంది. తక్షణమే 50 వేల ఎన్ 95 మాస్కులను పంపాలని కేంద్రాన్ని కోరింది. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సర్కారు భారీ ప్రచారం చేయనుంది. మంత్రి ఈటల రాజేందర్ ఓ ఐదు నిమిషాల నిడివి ఉన్న వీడియో ప్రసంగాన్ని కూడా సిద్ధం చేశారు. కరోనా కేసులు వస్తే సకాలంలో గుర్తించి వెంటనే సమాచారం ఇవ్వాలని అన్ని ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రులను ప్రభుత్వం ఆదేశించింది. రోగుల ట్రావెలింగ్ హిస్టరీ ఆధారంగా కరోనా లక్షణాలుంటే వెంటనే ప్రభుత్వానికి సమాచారం అందించాలని ఆదేశించింది. దేశంలో నమోదైన తొలి మూడు కేసులు కేరళ రాష్ట్రానికి చెందిన వారు కావడం, వారు చాలా పకడ్బందీగా చికిత్స అందించి, కరోనా పాజిటివ్‌ను నెగిటివ్‌గా మార్చగలిగారు. దాంతో అక్కడ అనుసరించిన పద్ధతులు, వైద్య విధానాలపై అధ్యయనం చేసేందుకు ఓ వైద్య బృందాన్ని కేరళకు పంపాలని సర్కారు నిర్ణయించింది.

కార్యాచరణ ఇలా..

- ప్రతి శాఖ ఓ నోడల్ అధికారిని నియమించి, ఆరోగ్యశాఖతో సమన్వయం చేసుకోవాలి. ఆ నోడల్ అధికారి కరోనా సమాచారం ఆరోగ్య శాఖకు తెలియజేయాలి. అనుమానిత కేసులపై కాల్ సెంటర్‌కు సమాచారం అందించాలి.
- అన్ని శాఖలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. కరోనా టోల్ ఫ్రీ నంబరును విస్తృతంగా ప్రచారం చేయాలి.
- కేసుల ఛేదనలో వైద్య ఆరోగ్యశాఖకు సహాయ సహకారాలను అందించాలి. సోషల్ మీడియా, న్యూస్ ఆర్టికల్స్‌పై నిఘా పెట్టాలి.
- కరోనా కాంటాక్టు ట్రేసింగ్‌లో ప్రయాణికుల వివరాలన్నింటిని వైద్య ఆరోగ్యశాఖకు అందించడంలో రవాణాశాఖ సహకరించాలి.
- స్వదేశీ, విదేశీ పర్యాటకుల ఫోన్ నంబర్లు, ఈ మెయిల్ ఐడీలకు రిజస్టర్ నిర్వహించాలి. విదేశాలకు వెళ్లి వచ్చిన వ్యక్తులు, వారి బస వివరాలను సేకరించి అప్పగించే బాధ్యత టూరిజం శాఖదే.
- స్వదేశీ, విదేశీ పర్యాటకులకు కరోనా లక్షణాలుంటే వెంటనే జిల్లా వైద్యాధికారికి సమాచారం ఇవ్వాలి. విధిగా గ్రామ సభలను నిర్వహించి అవగాహన కల్పించాలి. మునిసిపల్ శాఖ కరోనా నియంత్రణ ప్రణాళిక కోసం భౌగోళికంగా జోన్ల విభజనను గుర్తించాలి.
- ఆటోలు, గుడులు, చర్చిలు, మసీదుల్లో మైక్ ఎనౌన్స్‌మెంట్ చేయాలి. అనుమానితుల వివరాలను వైద్య ఆరోగ్యశాఖకు అందివ్వాలి.

నాకొక బాయ్‌ఫ్రెండ్ కావలెను

- కరోనా గండం తప్పాకే కోరిక తీర్చండి
- చైనా ప్రభుత్వానికి వూహాన్ నర్సు విన్నపం

లేఖతో వూహాన్ నర్సు టియాన్

వూహాన్ నగరాన్ని వణికిస్తున్న కరోనా కల్లోలం ఓ వైపు.. పెనుసవాల్‌గా మారిన వైద్య విధులు మరో వైపు.. ఈ రెండింటి నడుమ ఓ నర్సు(టియాన్ ఫాంగ్‌ఫాంగ్) 'నాకొక బాయ్ ఫ్రెండ్ కావలెను' అని నేరుగా చైనా ప్రభుత్వాన్నే కోరింది. కరోనా మహమ్మారి ముప్పు తప్పాకే తన కోరిక తీర్చమని సడలింపు కూడా ఇచ్చింది. ఈమేరకు సందేశంతో కూడిన ఓ లేఖను చూపిస్తూ.. హ్యాజ్‌మ్యాట్ సూట్‌లో, కళ్లకు గాగుల్స్ పెట్టుకొని ఆమె ఫొటో దిగి సోషల్ మీడియాలో షేర్ చేయడంతో వైరల్‌గా మారింది. "కరోనా గండం తప్పుతుంది. మంచిరోజులు వస్తాయనే ఆశాభావాన్ని ప్రజల్లో వ్యాపింపజేసేందుకే నాకు ఆజానుబాహుడైన బాయ్‌ఫ్రెండ్‌ను వెదకాలని ప్రభుత్వాన్ని కోరాను" అని టియాన్ చెబుతోంది. - వూహాన్

కరోనా బాధితుడి విషయంలో..

బాధ్యతగా వ్యవహరించాం

- ట్విటర్‌లో పేర్కొన్న ఉపాసన కొణిదెల

హైదరాబాద్ సిటీ, మార్చి 3(ఆంధ్రజ్యోతి): కరోనా పాజిటివ్‌గా తేలిన హైదరాబాదీ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్.. గాంధీ ఆస్పత్రికి రాకముందు సికింద్రాబాద్ అపోలో ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నారు. అక్కడ అతడికి చేసిన చికిత్సపై అపోలో ఆస్పిటల్స్ వైస్ చైర్‌పర్సన్ ఉపాసన కామినేని కొణిదెల ట్వీట్ చేశారు. తమ ఆస్పత్రిలో చికిత్స అందించడం నుంచి అతణ్ని గాంధీకి తరలించే వరకూ ఎంతో బాధ్యతగా, అప్రమత్తంగా వ్యవహరించామని తెలిపారు. ఈ వ్యాధి లక్షణాలు ఇతరులకు సోకకుండా ఉన్నతమైన ప్రమాణాలను పాటించామని ఆమె తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

మాస్కులకు భారీ డిమాండ్

- ఒక్కరోజులోనే మొత్తం ఖాళీ
- మెడికల్ షాపుల్లో స్టాక్ నిల్!
- వెంటనే ఇవ్వలేమంటున్న డిస్ట్రిబ్యూటర్లు
- చైనా, ఇతర దేశాలకూ సరఫరా
- మిలియన్లలో ఆర్డర్లు.. కోట్లలో ఆదాయం

చైనాకు పంపించేందుకు ప్యాకింగ్ చేసి ఉంచిన 3ప్లై మాస్కులు

హైదరాబాద్ సిటీ, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): ఒక్క కరోనా కేసు నమోదుతో హైదరాబాద్ వాసులు ఉలిక్కిపడ్డారు. ఉరుకులు పరుగులతో మెడికల్ షాపులకు క్యూ కట్టారు. మంగళవారం గంటల వ్యవధిలోనే మెడికల్ షాపుల్లో మాస్కులన్నీ అమ్ముడుపోయాయి. రోజుకు 10-20 మాస్క్‌లు అమ్మడమే ఎక్కువ కాగా, తాజాగా ఒక్కో షాపులో 200-300 వరకు విక్రయించారు. దీంతో చాలా మెడికల్ షాపుల్లో మాస్క్‌లు లేవని చెబుతున్నారు. ఎక్కువ మంది ఒకటి రెండు మాస్క్‌లు కాకుండా ఒకేసారి కుటుంబానికి సరిపడా కొనుగోలు చేశారని, దీంతో ఒక్కరోజే స్టాక్ అంతా అయిపోయిందని కొందరు మెడికల్ షాపుల నిర్వాహకులు తెలిపారు. మాస్క్‌ల కోసం ఆర్డర్లు ఇస్తే.. ఒకట్రెండు రోజుల తర్వాతే ఇస్తామని డిస్ట్రిబ్యూటర్లు చెబుతున్నారన్నారు.

మూడు రకాల మాస్క్‌లు..

కరోనా వైరస్ సోకకుండా ఉండేందుకు మార్కెట్లో ప్రధానంగా మూడు రకాల మాస్క్‌లను విక్రయిస్తున్నారు. ఇందులో ఎన్-95 ఖరీదైంది. దీని ధర గతంలో రూ.50 వరకు ఉండగా.. ప్రస్తుతం 150కి విక్రయిస్తున్నారు. ఇక 3ప్లై, 2ప్లై మాస్క్‌లు కరోనా రాక ముందు 50పైసల నుంచి ఒక రూపాయి ఉండగా, ప్రస్తుతం రూ. 15-20 వరకు విక్రయిస్తున్నాయి. చైనాతో పాటు ఇతర దేశాలకు పెద్దమొత్తంలో సరఫరా చేయాల్సి ఉండడంతో ఇక్కడ కొరత ఏర్పడుతోందని తయారీదారులు పేర్కొంటున్నారు.

ఎన్-95 మాస్క్‌లంటే..

- సాధారణ మాస్క్‌లో రెండు పొరలు ఉంటే.. వీటిలో 6 పొరలుంటాయి. ఇందులో శ్వాస వడపోత వాల్వులుంటాయి.
- దుమ్ము ధూళి, వైరస్‌లు, బ్యాక్టీరియాలు, సూక్ష్మక్రిములను 95% దాకా నిరోధిస్తాయి. అందుకే దీన్ని ఎన్-95 అంటారు

స్నేహితుడి కోసం చైనాకు మాస్క్‌లు..

హైదరాబాద్‌కు చెందిన నోముల రాజు ఉద్యోగ రీత్యా చైనా వెళ్లొచ్చారు. ఆ సమయంలో ఓ చైనీయుడు స్నేహితుడిగా మారారు. ఇటీవల చైనాలో కరోనా వైరస్ సోకడంతో మాస్కుల కొరత ఏర్పడింది. దీంతో రాజు తన స్నేహితుడికి సుమారు 1500 త్రీప్లై మాస్కులను పంపించారు. ఒక్కో మాస్క్‌ను రూ.15 చొప్పున కొనుగోలు చేశారు. వాటిని పంపించేందుకు రూ.25వేలు వెచ్చించారు. ఇక నగరానికి చెందిన వ్యాపారి ఆనంద్ 3ప్లై మాస్కులను ఎగుమతి చేస్తున్నారు. ఢిల్లీ, బెంగళూరు, ఇతర ప్రాంతాల్లో తయారవుతున్న మాస్కులను కొని జపాన్‌కు పంపిస్తున్నారు.

ప్రజలను ఆందోళనకు గురిచేయొద్దు

రాష్ట్రంలో కరోనా కేసుల్లేవు

- అయినా ముందస్తు జాగ్రత్తలు
- జిల్లా కేంద్రాల్లో ఐసోలేషన్ సెంటర్లు
- వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వాలి
- ప్రతి గ్రామ సచివాలయంలో కరపత్రాలను అతికించాలి
- మాస్కులకు ఆర్డరివ్వండి: జగన్

అమరావతి, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఇప్పటి వరకూ కరోనా వైరస్ కేసులు నమోదు కాలేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రజలను ఆందోళనకు గురి చేయాల్సిన అవసరం లేదన్నారు. కానీ ఎలాంటి పరిస్థితి వచ్చినా సమర్థంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని వైద్య ఆరోగ్య శాఖకు సూచించారు. స్పందన కార్యక్రమంలో భాగంగా మంగళవారమిక్కడ సచివాలయంలో ఆయన కరోనా వైరస్‌పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. తెలంగాణలో కేసు నమోదైందని.. గల్ఫ్ దేశాల్లో బాగా విస్తరిస్తోందని సీఎం చెప్పారు. 'కరోనా నిరోధానికి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన సమయం వచ్చింది. జిల్లా కేంద్రాల్లో ఐసోలేషన్ సెంటర్ల ఏర్పాటుపై ధ్యాస పెట్టాలి. వైద్య సిబ్బందికి శిక్షణ చాలా ముఖ్యం. వైద్యాధికారులను కలుపుకొని శిక్షణ కార్యక్రమాలపై కార్యాచరణ చేపట్టాలి. జిల్లా స్థాయిలో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేయాలి. ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ ఏర్పాటు చేయాలి. ప్రజలను చైతన్యపరచాలి. ఈ వైరస్ వస్తే ఏం చేయాలో.. ఎలా ఎదుర్కొనాలో వివరించాలి. ప్రతి గ్రామ సచివాలయంలో కరపత్రాలను అతికించాలి. బాడీ, మౌత్ మాస్కులను అందుబాటులో ఉంచుకోవాలి. వీటికోసం ఆర్డరు ఇవ్వండి. అప్పటికప్పుడు ఆందోళన చెందేకన్నా.. ముందస్తుగా మాస్కులు సేకరించుకోవాలి. విదేశాల నుంచి వచ్చే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలి' అని సూచించారు. ఇప్పటి వరకూ 64 దేశాల్లో కరోనా వైరస్ వ్యాపించిందని సీఎంకు అధికారులు వివరించారు. కేవలం ఐదు శాతం కేసుల్లోనే ప్రమాదం ఉందన్నారు. ఎక్కువగా వయోవృద్ధులు విషమ పరిస్థితులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. సార్స్‌ను విజయవంతంగా ఎదుర్కొన్నామని గుర్తుచేశారు.

కరోనా కలవరం వద్దు!

రాష్ట్రంలో కోవిడ్-19 కేసులు లేవు

- నియంత్రణకు పూర్తిస్థాయిలో సిద్ధం
- బోధనాస్పత్రుల్లో ఐసోలేటెడ్ వార్డులు
- సహాయానికి ప్రత్యేక టోల్ ఫ్రీ నంబరు
- మందులు, మాస్క్‌ల కొరత లేదు
- ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని

అమరావతి, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): చైనాలోని వూహాన్‌లో మొదలైన కరోనా (కొవిడ్-19) వైరస్ కలకలం.. భారత్‌లోనూ వణుకు పుట్టిస్తోంది. తాజాగా పొరుగురాష్ట్రం తెలంగాణలో తొలి కరోనా కేసు నమోదవడంతో ఆంధ్రప్రదేశ్‌లోనూ ఆందోళన మొదలైంది. అయితే ఇక్కడ ఒక్క కరోనా కేసు కూడా నమోదు కాలేదని ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (నాని) మంగళవారం తెలిపారు. కరోనాపై సచివాలయంలో మంగళవారం ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. వైరస్ నియంత్రణకు అన్ని చర్యలూ తీసుకున్నామని చెప్పారు. పూర్తిస్థాయిలో మందులు, మాస్క్‌లు, ఎక్విప్‌మెంట్‌ను సిద్ధం చేశామన్నారు. రాష్ట్రంలోని ఎయిర్‌పోర్టులు, పోర్టులు, ఇతర మార్గాల్లో వివిధ దేశాల నుంచి వచ్చే వారిని స్క్రీనింగ్ చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకూ 200 మందికి స్క్రీనింగ్ చేశామని, 11 మంది నుంచి రక్తనమూనాలు సేకరించి పుణె ల్యాబ్‌కు పంపామని చెప్పారు. అయితే అవన్నీ నెగిటివ్ వచ్చాయన్నారు. బోధనాస్పత్రుల్లో ప్రత్యేక ఐసోలేటెడ్ వార్డులను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, తిరుపతిలో ఐసోలేటెడ్ వార్డులు అందుబాటులో ఉంచామన్నారు. ప్రజలు వ్యక్తిగత శుభ్రత పాటించాలని, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాలకు దూరంగా ఉండాలని సూచించారు. కరోనా అనుమానం ఉన్న వారి కోసం ప్రత్యేకంగా 0866-2410978 టోల్‌ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేశామని, దీనికి ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చునని వివరించారు.

అప్రమత్తంగా ఉండాలి: కేంద్రం

కరోనా వైరస్ పట్ల పూర్తి అప్రమత్తతతో ఉండి అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఢిల్లీ నుంచి వివిధ రాష్ట్రాల సీఎస్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వైరస్ నియంత్రణ విషయంలో రాష్ట్రస్థాయిలో సీఎస్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ, సంబంధిత శాఖలతో సమన్వయ సమావేశం నిర్వహించాలని చెప్పారు. కరోనాపై ఈ నెల 6వ తేదీన జాతీయ స్థాయిలో ఢిల్లీలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని, దీనికి అన్ని రాష్ట్రాల వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య అధికారులు హాజరు కావాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్‌రెడ్డి, ఆరోగ్యశాఖ ఇన్‌చార్జి డైరెక్టర్ విజయరామరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రుయాలో చికిత్స పొందుతున్న తైవాన్ వాసి

హమ్మయ్య.. తైవాన్ వాసికి నెగిటివ్!

- రుయా ఆస్పత్రి నుంచి డిశ్చార్జి

తిరుపతి వైద్యం, మార్చి 3: కరోనా వైరస్ లక్షణాలతో తిరుపతి రుయా ఆస్పత్రిలో చేరిన తైవాన్

ఈ ఫొటో చూశారా? ఆ ఇద్దరిలో ఒకరు జర్మనీ చాన్సలర్ ఏంజెలా మెర్కెల్. ఆమె షేక్ హ్యాండ్ ఇవ్వబోతుంటే ఆ దేశ అంతర్గత వ్యవహారాల మంత్రి సీహోఫర్ నిరాకరించారు. ఆయన స్పందించిన తీరుతో మెర్కెల్ తొలుత కంగు తిన్నారు. అనంతరం విషయం అర్థం కావడంతో అక్కడ నవ్వులు విరిశాయి. ఆ రెండో చిత్రమే అది! కరచాలనం చేయకపోవడానికి కారణం కరోనా వైరస్ భయమే. వైరస్ విజృంభిస్తున్నందున షేక్‌హ్యాండ్ ఇవ్వకపోవడమే మంచిదంటూ వైద్యులు సూచిస్తున్న నేపథ్యంలో ఈ వీడియో వైరలైంది.

కరోనాపై ఆందోళన వద్దు

- నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నాం: ప్రధాని మోదీ
- ఆగ్రాలో 6 'హై-వైరల్ లోడ్' కేసుల గుర్తింపు
- మరో నాలుగు దేశాల వీసాల సస్పెన్షన్

న్యూఢిల్లీ, మార్చి 3: దేశంలో ఒకే రోజు మూడు కరోనా (కొవిడ్-19) కేసులు వెలుగుచూసిన మరుసటి రోజు మంగళవారం ఆగ్రాలో ఆ వైరస్ లక్షణాలతో తీవ్రంగా బాధపడుతున్న మరో ఆరుగురిని గుర్తించారు. వీరిని ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ ఆస్పత్రి ఇసోలేషన్ వార్డులో ఉంచి చికిత్స అందిస్తున్నారు. ఆగ్రాలో వైద్య పరీక్షలు నిర్వహిస్తుండగా ఈ 'హై-వైరల్ లోడ్' కేసులను గుర్తించినట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. వీరి శాంపిళ్లను పుణెలోని లేబొరేటరీకి పంపారు. వీరంతా కరోనా వైరస్ సోకినట్లు సోమవారం నిర్ధారణ జరిగిన ఢిల్లీకి చెందిన 45 ఏళ్ల వ్యక్తితో సన్నిహితంగా మెలిగారని ప్రభుత్వ వర్గాల సమాచారం. ఆ వ్యక్తి ఇటలీ నుంచి వచ్చాక ఆగ్రా వెళ్లి ఈ ఆరుగురిని కలిసినట్లు గుర్తించారు. ఢిల్లీ వ్యక్తితో పాటు హైదరాబాద్, జైపూర్‌లో రెండు కరోనా కేసులను గుర్తించిన సంగతి తెలిసిందే. జైపూర్‌లో వ్యాధి నిర్ధారణ జరిగిన వ్యక్తి ఇటలీకి చెందిన పర్యాటకుడు. మంగళవారం అతని భార్యకు కూడా కరోనా సోకిందని వైద్య పరీక్షల్లో తేలింది. ఈ నేపథ్యంలో కేంద్రం, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. కరోనా నియంత్రణకు సన్నద్ధతపై మంగళవారం ప్రధాని మోదీ సమీక్ష నిర్వహించారు. ఆందోళన చెందవద్దని ప్రజలకు సూచించారు. వివిధ మంత్రిత్వ శాఖలు, రాష్ట్రాలు కలిసి పనిచేస్తున్నాయని ట్విటర్‌లో ప్రధాని తెలిపారు. భారత్‌కు వస్తున్నవారికి వైద్య పరీక్షలు నిర్వహించడం దగ్గర్నుంచి సరైన వైద్య సహాయం అందించేవరకు సమష్టిగా చర్యలు చేపడుతున్నామ్కున్నారు. "ఆందోళన చెందొద్దు. ఎవరికి వారు ఎంతో ముఖ్యమైన చిన్నపాటి జాగ్రత్తలు తీసుకోవాలి" అని కోరారు. తరచు చేతులు కడుక్కోవడంతో పాటు వివిధ జాగ్రత్తలు సూచించే పోస్టర్‌ను కూడా పోస్టు చేశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ కూడా ఆరోగ్య శాఖ మంత్రి, ఉన్నతాధికారులతో అత్యవసర భేటీ నిర్వహించారు. కరోనా భయంతో నొయిడాలో రెండు ప్రముఖ స్కూళ్లకు కొన్ని రోజులు సెలవులు ప్రకటించారు. కరోనా నియంత్రణ చర్యల్లో భాగంగా ఇటలీ, ఇరాన్, దక్షిణ కొరియా, జపాన్ దేశస్థులకు మార్చి 3 వరకు జారీ చేసిన సాధారణ, ఈ-వీసాలను సస్పెండ్ చేస్తూ కేంద్ర ఆరోగ్య శాఖ ప్రయాణ మార్గదర్శకాలు జారీ చేసింది.

మందుల ఎగుమతిపై ఆంక్షలు

పారాసిటమాల్ వంటి సాధారణ మందులతో పాటు వాటితో తయారు చేసే పాతిక వరకు ఇతర ఔషధాల ఎగుమతిపై భారత్ ఆంక్షలు విధించింది. కరోనా బెడద పెరిగిన నేపథ్యంలో మందుల కొరత రాకుండా ముందుజాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకుంది.

హ్యాండ్ శానిటైజర్లకు కొరత

ఆల్కహాల్ ఉన్న హ్యాండ్ శానిటైజర్లు కరోనా వైరస్‌ను చంపేస్తాయన్న ముమ్మర ప్రచారంతో ముంబైలో వాటికి తీవ్ర కొరత ఏర్పడింది. అవే కాదు సబ్బుతో చేతులు శుభ్రం చేసుకున్నా చాలని వైద్యులు చెబుతున్నారు.

నేవీ 'మిలన్-2020' వాయిదా

విశాఖపట్నంలో ఈ నెల 18-28 వరకు నావికా దళం నిర్వహించతలపెట్టిన 'మిలన్-2020' వాయిదా పడింది. ఈ కార్యక్రమంలో దాదాపు 40 దేశాలు పాల్గొనవలసి ఉంది.

సోషల్ మీడియాతో టైమ్ వేస్ట్ చేయకండి: రాహుల్

దేశం అత్యవసర పరిస్థితిని ఎదుర్కొంటున్న తరుణంలో సోషల్ మీడియా ఖాతాలతో సమయం వృథా చేయొద్దని ప్రధాని మోదీకి కాంగ్రెస్ నేత రాహుల్ ట్విటర్‌లో సూచించారు. సోషల్ మీడియా నుంచి వైదొలగాలని భావిస్తున్నట్లు మోదీ వెల్లడించిన నేపథ్యంలో రాహుల్ ఈ విమర్శ చేశారు. కరోనా సవాల్‌పై ప్రతిభారతీయుడి దృష్టి నిలిచేలా చూడాలని సూచించారు.

'భారత్ మాతాకీ జై' అంటే నేరమా?

మాజీ ప్రధాని వ్యాఖ్యలు దురదృష్టకరం.. దేశాన్ని అస్థిరపర్చేందుకు అనేక శక్తులు పనిచేస్తున్నాయ్

- బీజేపీ పార్లమెంటరీ భేటీలో ప్రధాని మోదీ

బీజేపీ పార్లమెంటరీ పార్టీ భేటీలో మోదీ, అమిత్‌షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

న్యూఢిల్లీ, మార్చి 3: దేశం అభివృద్ధి చెందాలంటే శాంతి, సామరస్యం, ఐకమత్యం ఉండాలని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. మాటలు, చేతలు, పనుల ద్వారా సమాజంలో మైత్రీ భావాన్ని పెంచే బాధ్యతను తీసుకోవాలని బీజేపీ ఎంపీలను ఆదేశించారు. మంగళవారమిక్కడ నిర్వహించిన బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని మాట్లాడారు. ఢిల్లీ అల్లర్ల నేపథ్యంలో విపక్షాలు కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్న సమయంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. మాజీ ప్రధాని మన్మోహన్‌పైనా మోదీ విమర్శనాస్త్రాలు సంధించారు. భారత్ మాతాకీ జై అన్న నినాదాన్ని కూడా ఆయన తప్పుపడుతున్నారని ఆరోపించారు. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో మన్మోహన్ మాట్లాడుతూ.. భారత్ మాతాకీ జై నినాదాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, దేశంలో నివసిస్తున్న లక్షలాది మంది పౌరులను తరిమికొట్టేందుకు కుట్ర పన్నుతున్నారని అన్నారు. ఈ వ్యాఖ్యలపై మోదీ స్పందిస్తూ.. స్వాతంత్ర్య పోరాటం సమయంలోనూ ఇలాంటి వివాదాలే సృష్టించారని, అప్పట్లో వందేమాతరం పాడితే నేరం చేసినట్లుగా భావించేవారని గుర్తుచేశారు. కాంగ్రెస్ సమావేశాల్లో వందేమాతరం ఆలపిస్తే ఎంతో మంది అక్కడి నుంచి వెళ్లిపోయేవారని చెప్పారు. "స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్ల తర్వాత కూడా భారత్ మాతాకీ జై అని నినదించడాన్ని నేరంగా పరిగణించడం బాధాకరం, దురదృష్టకరం. ప్రధానిగా పనిచేసిన వ్యక్తి ఈ మాటలనడం మరింత దురదృష్టకరం" అని మోదీ పేర్కొన్నారు. దేశాన్ని అస్థిరపర్చేందుకు అనేక శక్తులు పనిచేస్తున్నాయని, వాటిని ఎదుర్కోవడంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు.

ఢిల్లీ అల్లర్లపై చర్చించాలి: కాంగ్రెస్

కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరిని వీడాలని, ఢిల్లీ అల్లర్లపై పార్లమెంటులో చర్చకు అనుమతించాలని కాంగ్రెస్ పేర్కొంది. ఈ అంశంపై పార్లమెంటు మౌనంగా ఉండడం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యానికి మంచిది కాదని తెలిపింది. మంగళవారం కాంగ్రెస్ నేత ఆనంద్ శర్మ విలేకరులతో మాట్లాడుతూ.. మన్మోహన్‌పై ప్రధాని విమర్శలను తిప్పికొట్టారు. మన్మోహన్ వ్యాఖ్యలను సరిగా అర్థం చేసుకోలేదన్నారు.

లోక్‌సభలో ప్రతిష్టంభన

అధికార, విపక్ష సభ్యుల వాగ్వాదం.. ఢిల్లీ అల్లర్లపై చర్చకు విపక్షాల డిమాండ్

ఢిల్లీ అల్లర్లపై చర్చకు పట్టుబడుతూ లోక్‌సభలో విపక్ష సభ్యుల ఆందోళన

న్యూఢిల్లీ, మార్చి 3: లోక్‌సభలో ప్రతిష్టంభన కొనసాగుతోంది. ఢిల్లీ అల్లర్లపై తక్షణమే చర్చ జరపాలన్న విపక్షాల డిమాండ్‌తో సభలో గందరగోళం నెలకొంది. అధికార, విపక్ష సభ్యుల పోటాపోటీ నినాదాలతో సభ మార్మోగిపోయింది. మంగళవారం కూడా బీజేపీ, కాంగ్రెస్ సభ్యులు తోపులాటకు యత్నించారు. ఢిల్లీ అల్లర్లపై వెంటనే చర్చ జరపాలని విపక్ష సభ్యులు డిమాండ్ చేయగా.. హోలీ పండగ తర్వాత, ఈ నెల 11న చర్చ జరుపుదామని స్పీకర్ ఓం బిర్లా చెప్పారు. అయినా శాంతించని ఎంపీలు తక్షణమే చర్చించాలని డిమాండ్ చేస్తూ వెల్‌లోకి దూసుకొచ్చారు. సభలో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకోవడంతో స్పీకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార, విపక్ష సభ్యులు ఎవరైనా సరే ఇతర వరసల్లోకి వెళ్తే సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. అయితే కాంగ్రెస్ ఎంపీ అధిర్ రంజన్ చౌదరి వెల్‌లోకి దూసుకురావడంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగినంత పనైంది. ఈ సమయంలో స్పీకర్ సభను వాయిదా వేశారు. ఉదయం 11 గంటలకు సభ మళ్లీ ప్రారంభమైన వెంటనే కాంగ్రెస్, డీఎంకే, ఇతర ప్రతిపక్ష పార్టీల ఎంపీలు ఢిల్లీ అల్లర్లపై తక్షణమే చర్చ జరపాలని డిమాండ్ చేశారు. జీరో అవర్‌లో చర్చిద్దామని స్పీకర్ చెప్పినా శాంతించలేదు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తున్న ఎంపీలపై స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలోకి ప్లకార్డులను అనుమతించబోమని స్పష్టం చేశారు. సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో 'ఇదే పంథాలో పనిచేస్తారా.. ఆలోచించుకోండి' అని సూచించారు. గందరగోళం కొనసాగడంతో సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు. మళ్లీ సమావేశమయ్యాక కూడా పరిస్థితిలో మార్పు రాకపోవడంతో బుధవారానికి వాయిదా వేశారు. రాజ్యసభలోనూ విపక్ష సభ్యుల ఆందోళనతో మంగళవారం కూడా ఎలాంటి కార్యకలాపాలు జరగలేదు.

- సీఏఏ ఆందోళనల్లో పాల్గొన్న ఐదుగురు విదేశీయులను దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించినట్లు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ మంగళవారం లోక్‌సభలో తెలిపారు.

ఢిల్లీ అల్లర్ల బాధ్యులను ఎవరినీ వదలొద్దు

- ప్రధానికి కేజ్రీవాల్ విజ్ఞప్తి.. ఢిల్లీ పోలీసులపై ప్రశంస

మోదీతో కేజ్రీవాల్ కరచాలనం

న్యూఢిల్లీ, మార్చి 3: ఢిల్లీ అల్లర్లకు పాల్పడిన వారిని పార్టీతో సంబంధం లేకుండా ఎవరినీ వదిలి పెట్టొద్దని ప్రధాని మోదీని ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ కోరారు. మంగళవారం పార్లమెంటులోని పీఎంవోలో మోదీని కలిసిన కేజ్రీవాల్ ఈశాన్య ఢిల్లీలో ఇటీవల జరిగిన అల్లర్లపై 30 నిమిషాల పాటు చర్చించారు. ఢిల్లీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రధానిని కేజ్రీవాల్ కలవడం ఇదే తొలిసారి. అనంతరం కేజ్రీ విలేకరులతో మాట్లాడుతూ.. ఢిల్లీ పోలీసులపై ప్రశంసల వర్షం కురిపించారు. కాగా, ఢిల్లీ అల్లర్ల సమయంలో మౌజ్‌పూర్ ప్రాంతంలో ఓ పోలీసు అధికారికి పిస్టల్ గురి పెట్టిన 33 ఏళ్ల షారూఖ్‌ను యూపీలో అరెస్టు చేసి ఢిల్లీకి తీసుకొచ్చారు. ఆ దుండగుడు ఆ రోజు 8 రౌండ్ల కాల్పులు జరిపాడని పోలీసులు తెలిపారు.

నేమ్‌ప్లేట్లను తొలగించిన ఈశాన్య ఢిల్లీ వాసులు

న్యూఢిల్లీ, మార్చి 3: గుర్తింపు కోసం ఇంటి ముందు నేమ్‌ప్లేట్లు, దుకాణాల ముందు హోర్డింగులు పెడతాం. అయితే, ఇలా పెట్టుకున్న నేమ్‌ప్లేట్లు, హోర్డింగులను ఈశాన్య ఢిల్లీ వాసులు స్వయంగా తొలగించారు. తమను ఎవరూ గుర్తించకుండా జాగ్రత్త పడ్డారు. 'నీ మతం ఏంటీ? పేరేంటీ?' అని అడుగుతూ ఢిల్లీలో ఆందోళనకారులు హింసకు పాల్పడి, కొందరి ప్రాణాలు తీసిన నేపథ్యంలో ప్రజలు తమను ఎవరూ గుర్తించకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

పుల్వామా ఉగ్రదాడి కేసులో తండ్రీకూతుళ్ల అరెస్టు

శ్రీనగర్, మార్చి 3: జమ్ముకశ్మీర్‌లోని పుల్వామాలో ఓ ఉగ్రవాది 40 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్ల ప్రాణాలు తీసిన కేసులో ఎన్ఐఏ పురోగతి సాధించింది. మంగళవారం ఓ తండ్రీకూతుళ్లను అరెస్టు చేసింది. నిరుడు పేలుడు పదార్థాలు నింపిన వాహనంతో దూసుకొచ్చిన జైషే ఉగ్రవాది ఆదిల్ అహ్మద్ దార్ పారామిలిటరీ బస్సుపై దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. అంతకు ముందు వరకు ఆ ఉగ్రవాదితో పాటు మరికొందరికి పుల్వామాలోని హద్కిపొరలోని పీర్ తారిఖ్ అనే ట్రక్ డ్రైవర్ తన ఇంట్లో ఆశ్రయమిచ్చాడని తెలిసింది. దీంతో పీర్ తారిఖ్‌తో పాటు ఆయన కూతురు ఇన్షాను ఎన్ఐఏ అధికారులు విచారిస్తున్నారు.

8న సోషల్ మీడియాను మహిళలకు ఇస్తాను: మోదీ

న్యూఢిల్లీ, మార్చి 3: సోషల్ మీడియాకు దూరంగా ఉంటానన్న తన ప్రకటనపై ప్రధాని మోదీ మంగళవారం క్లారిటీ ఇచ్చారు. "మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం(మార్చి 8) నా సోషల్ మీడియా అకౌంట్స్‌ను స్ఫూర్తిదాయక మహిళలకు ఇస్తాను. మీరు అలాంటి స్ఫూర్తిదాయక మహిళా? లేదా అలాంటి మహిళలు మీకు తెలుసా? వారి కథనాలను # SheinspiresUs ద్వారా షేర్ చేయండి" అని మహిళలకు మోదీ పిలుపునిచ్చారు. దీంతో ప్రధాని మోదీ సోషల్ మీడియాను పూర్తిగా వదిలేస్తారన్న వదంతులకు తెరపడింది.

ఉద్ధవ్‌కు ముస్లిం రిజర్వేషన్ సెగ!

ముంబై, మార్చి 3: మహారాష్ట్రలో శివసేన నేతృత్వంలోని సంకీర్ణ సర్కారులో లుకలుకలు మొదలయ్యాయి. బీజేపీని తోసిరాజని ఎన్సీపీ, కాంగ్రెస్‌తో జతకట్టిన శివసేన అధిపతి, ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రేకు అప్పుడే అసమ్మతి సెగ తగిలింది. మహారాష్ట్రలోని విద్యాసంస్థల్లో ముస్లింలకు ఐదు శాతం రిజర్వేషన్ ఇవ్వాలన్న ప్రతిపాదన ఇప్పుడు సంకీర్ణ సర్కారులో కొత్త చిచ్చు పెట్టింది. ముస్లింలకు 5 శాతం కోటా ఇవ్వాల్సిందేనని ఎన్సీపీ, కాంగ్రెస్ పట్టుబడుతున్నాయి. ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కాగా, ముస్లింలకు కోటా ప్రతిపాదన ఇంకా తన పరిశీలనకు రాలేదని ఉద్ధవ్ ఠాక్రే చెప్పారు.

సీఏఏపై 'సుప్రీం'కు ఐరాస

న్యూఢిల్లీ, మార్చి 3: 'సీఏఏ' వేడి క్రమంగా దేశ సరిహద్దులు దాటుతోంది. ఐక్యరాజ్య సమితి మానవహక్కుల హైకమిషనర్ మిచెల్ బాచెలెట్.. సీఏఏకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. యూఎన్ హక్కుల కమిషన్ కార్యాలయం.. ఈ మేరకు జనీవాలోని భారత రాయబార కార్యాలయానికి సమాచారమిచ్చింది. మరోవైపు.. ఢిల్లీ అల్లర్లలో భారత్‌ను దోషిగా చూపుతూ విమర్శలు గుప్పించిన పాకిస్థాన్, టర్కీ, ఇండోనేషియా సరసన ఇరాన్ కూడా చేరింది. 'భారతీయ ముస్లింలకు వ్యతిరేకంగా ఢిల్లీలో జరిగిన హింసలో 47 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇకనైనా ఇలాంటి తెలివితక్కువ చర్యలు ఆపి, పౌరుల భద్రతకు ప్రాధాన్యమివ్వాలి' అని ఆ దేశ విదేశాంగ మంత్రి ట్విట్టర్లో పేర్కొన్నారు. ఈ రెండు చర్యలనూ భారత్ తీవ్రంగా ఖండించింది. విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రవీష్ కుమార్ ఈ అంశాలపై స్పందిస్తూ.. పౌరసత్వ సవరణ చట్టం పూర్తిగా భారత అంతర్గత విషయమని.. దేశ సార్వభౌమాధికారానికి సంబంధించిన విషయాలలో జోక్యం చేసుకునే హక్కు ఎవరికీ లేదన్నారు. కాగా యూఎన్ చర్య సరికాదని, ఇది కచ్చితంగా దేశ అంతర్గత విషయాల్లో 'అనవసర జోక్యమే'నని కాంగ్రెస్ సీనియర్ నేత అహ్మద్ పటేల్ అన్నారు. దీనికి అవకాశం కల్పించిన మోదీ క్షమార్హుడు కాదని ట్విట్టర్లో పేర్కొన్నారు.

దోషి పవన్ క్షమాభిక్ష పిటిషన్ తిరస్కృతి

- లెఫ్టినెంట్ గవర్నర్‌కు కేజ్రీ సర్కారు సిఫారసు

న్యూఢిల్లీ, మార్చి 3: నిర్భయ కేసు దోషులలో ఒకడైన పవన్ గుప్తా క్షమాభిక్ష పిటిషన్‌ను తిరస్కరించాల్సిందిగా ఢిల్లీ ప్రభుత్వం లెఫ్టినెంట్ గవర్నర్ అనిల్ బైజాల్‌కు సిఫారసు చేసింది. పవన్‌కు క్షమాభిక్షకు సంబంధించిన ఫైలు కేంద్ర హోం మంత్రిత్వశాఖ నుంచి సోమవారం అందిన కొన్ని నిమిషాల వ్యవధిలోనే కేజ్రీవాల్ ప్రభుత్వం దానిపై నిర్ణయం తీసుకుని బైజాల్‌కు పంపింది. బైజాల్ సిఫారసు చేసి కేంద్రానికి పంపుతారు. తర్వాత కేంద్ర హోం శాఖ దీన్ని రాష్ట్రపతి కోవిందుకు నివేదిస్తుంది. నిర్భయ కేసులో నలుగురు దోషులను మంగళవారం ఉదయం ఆరింటికి ఉరితీయాల్సి ఉండగా, కొన్ని గంటల మందు ట్రయల్ కోర్టు దాన్ని వాయిదా వేసిన సంగతి తెలిసిందే. పవన్ క్షమాభిక్ష పిటిషన్ పరిశీలనలో ఉండగా దోషులను ఉరితీయరాదని అదనపు సెషన్స్ జడ్జి ధర్మేంద్ర రాణా సోమవారం వ్యాఖ్యానించారు.

ఉరికి సర్వం సిద్ధం, పూర్తయిన డమ్మీ ఉరితీత

దోషులు ముకేశ్ కుమార్, వినయ్ శర్మ, అక్షయ్ కుమార్, పవన్ గుప్తాను మంగళవారం ఉదయం ఆరింటికి ఉరితీసేందుకు అన్ని ఏర్పాట్లూ చేశామని జైలు ఉన్నతాధికారి ఒకరు చెప్పారు. ఇప్పుడు ట్రయల్ కోర్టు దాన్ని వాయిదా వేసినందున తదుపరి ఉత్తర్వులు కోసం ఎదురుచూస్తామని తెలిపారు. "ఉరితాళ్లను తనిఖీ చేశాము. తలారిని రప్పించి డమ్మీ ఉరితీతను అమలుచేశాము." అని మరో అధికారి చెప్పారు. యూపీలోని మేరట్ నుంచి రప్పించిన తలారి మంగళవారం తిరిగి వెళ్లిపోయాడని తెలిపారు.

దక్షిణ కొరియాలో ఓ వీధిలో కరోనా వైరస్ నిరోధక ద్రావణాన్ని ఆర్మీ ట్రక్ ద్వారా పిచికారీ చేస్తున్న దృశ్యం

అమెరికాలో కరోనా కల్లోలం

ఆరుకు చేరిన మృతుల సంఖ్య

- 23 మంది ఇరాన్ ఎంపీలకూ వైరస్
- అమెరికా కరోనా టాస్క్‌ఫోర్స్‌లో భారతీయురాలు

వాషింగ్టన్, సియోల్, బీజింగ్, టెహ్రాన్, మార్చి 3: అగ్రరాజ్యం అమెరికాను కరోనా వైరస్ కలవరపరుస్తోంది. ఆ దేశంలో కొవిడ్-19 కారణంగా ఓవైపు మరణాలు, మరోవైపు నిర్ధారిత కేసుల సంఖ్య పెరుగుతూ పోతోంది. మూడు రోజుల వ్యవధిలోనే మృతుల సంఖ్య ఆరుకు చేరింది. పాజిటివ్ కేసులు 90 దాటాయి. పరిస్థితుల రీత్యా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు, ఫార్మా రంగ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. తమ యంత్రాంగం త్వరలోనే నివారణ మార్గాలను కనుగొంటుందని ఆయన తెలిపారు. ప్రవాస భారతీయురాలు నీమా వర్మను 'వైట్‌హౌస్ కరోనా వైరస్ టాస్క్‌ఫోర్స్'లో సభ్యురాలిగా ట్రంప్ నియమించారు. ఇరాన్ పార్లమెంట్ సభ్యుల్లో 23 మంది, అత్యవసర సేవల విభాగం చీఫ్ వైరస్ బారినపడ్డారు. కొత్తగా మరో 11 మంది మృతి చెందారు. దీంతో మొత్తం సంఖ్య 77కు చేరింది. సుప్రీం నేత అయతుల్లా అలీ ఖొమైనీ ఆరోగ్య శాఖకు సాయంగా 3 లక్షల మంది సైన్యం, వాలంటీర్లను రంగంలోకి దించారు. ఖొమైనీ సారథ్యంలోని కౌన్సిల్ సభ్యుడైన మొహమ్మద్ మిర్మొహమ్మదీ కూడా కరోనాతో మరణించారు. వైరస్ పుట్టుక తర్వాత అత్యల్పంగా చైనాలో 31 తాజా మరణాలు, 125 కేసులు మాత్రమే నమోదయ్యాయి. మరణాలన్నీ హుబెయ్ ప్రావిన్స్, వూహాన్‌లోనే చోటు చేసుకోవడంతో పరిస్థితి అదుపులోకి వస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. క్రైస్తవ మత పెద్ద పోప్ ఫ్రాన్సిస్ జలుబు, దగ్గుతో ఇబ్బంది పడుతుండటంతో వైద్య పరీక్షలు నిర్వహించగా నెగెటివ్‌గా తేలింది. వైరస్ బాధితులను నిర్బంధంలోకి తీసుకునేందుకు ఆస్ట్రేలియా 'బయో సెక్యూరిటీ లా'ను ఉపయోగించనుంది.

గూగుల్, ట్విటర్ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోం

కొవిడ్ భయాందోళనల రీత్యా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ ఉద్యోగులకు వచ్చే సోమవారం నుంచి ట్విటర్ ఇంటి నుంచే పనిచేసే వీలు కల్పించింది. దక్షిణ కొరియా, హాంకాంగ్, జపాన్‌లలో ఇప్పటికే దీనిని కచ్చితంగా అమలుచేస్తున్నట్లు హెచ్ఆర్ చీఫ్ జెన్నిఫర్ క్రిస్టీ తెలిపారు. డబ్లిన్‌లోని 8 వేల మంది కార్యాలయ ఉద్యోగులకు గూగుల్ వర్క్ ఫ్రం హోం అమలు చేయనుంది.

భారత్ X ఇంగ్లండ్

మహిళల టీ20 ప్రపంచకప్

దక్షిణాఫ్రికాతో ఆస్ట్రేలియా ● సెమీస్ బెర్త్‌లు ఖరారు

సిడ్నీ: మహిళల టీ20 ప్రపంచకప్‌లో సెమీఫైనల్స్ బెర్త్‌లు ఖరారయ్యాయి. తొలి టైటిల్‌పై కన్నేసిన భారత జట్టు పటిష్ఠ ఇంగ్లండ్‌ను ఎదుర్కోబోతోంది. 2018 టోర్నీలోనూ ఇదే ప్రత్యర్థితో తలపడిన హర్మన్‌ప్రీత్ సేనకు ఓటమి ఎదురైంది. మంగళవారం జరగాల్సిన గ్రూప్ మ్యాచ్‌లు వర్షం కారణంగా రద్దయ్యాయి. ఈ కారణంగా దక్షిణాఫ్రికా-వెస్టిండీస్ జట్ల మధ్య టాస్ కూడా వీలుకాకపోవడంతో ఇరుజట్లకు చెరో పాయింట్ ఇచ్చారు. గ్రూప్-బి నుంచి దక్షిణాఫ్రికా (7) టాప్‌నకు చేరగా ఇంగ్లండ్ (6) రెండోస్థానంతో సరిపెట్టుకుంది. దీంతో గ్రూప్-ఎ టాపర్ భారత్‌తో ఇంగ్లండ్ సెమీస్ పోరు ఖాయమైంది. గ్రూప్-ఎలో రెండో స్థానంలో నిలిచిన ఆస్ట్రేలియాతో దక్షిణాఫ్రికా తలపడుతుంది. ఈ రెండు సెమీస్‌లు గురువారం సిడ్నీలోనే జరుగుతాయి. సెమీస్ కూడా వర్షం కారణంగా రద్దయితే తమ గ్రూపుల్లో అగ్రస్థానంలో నిలిచిన భారత్, దక్షిణాఫ్రికా ఫైనల్ చేరతాయి.

థాయ్‌లాండ్ జోరు: గ్రూప్-బిలో జరిగిన పాక్-థాయ్‌లాండ్ మ్యాచ్ వర్షం కారణంగా పూర్తిగా జరగ లేదు. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన థాయ్‌లాండ్ 20 ఓవర్లలో 150/3 స్కోరు చేసింది. ఆ తర్వాత భారీ వర్షం కురవడంతో మ్యాచ్‌ను రద్దు చేశారు.

ఫైనల్లో బెంగాల్

- కర్ణాటక వెన్నువిరిచిన ముఖేశ్
- రంజీ సెమీస్

ముఖేష్ (6/61)

కోల్‌కతా: అనామక పేసర్ ముఖేశ్ కుమార్ (6/61) ఆరు వికెట్లతో చెలరేగడంతో.. 13 ఏళ్ల తర్వాత బెంగాల్ రంజీ ట్రోఫీ ఫైనల్‌కు చేరుకొంది. సెమీస్‌లో బెంగాల్ 174 పరుగుల తేడాతో కర్ణాటకను ఓడించి.. మరో రోజు మిగిలుండగానే మ్యాచ్‌ను సొంతం చేసుకొంది. బెంగాల్ నిర్దేశించిన 352 పరుగుల ఛేదనలో.. ఓవర్‌నైట్ స్కోరు 98/3తో నాలుగో రోజైన మంగళవారం ఆటను కొనసాగించిన కర్ణాటక రెండో ఇన్నింగ్స్‌లో 177 పరుగులకే ఆలౌటైంది. బెంగాల్ రెండు ఇన్నింగ్స్‌ల్లో 312, 161 పరుగులు చేయగా.. కర్ణాటక తొలి ఇన్నింగ్స్‌లో 122 రన్స్ చేసింది. 1989-90లో గంగూలీ కెప్టెన్సీలో బెంగాల్ రంజీ ట్రోఫీ నెగ్గింది. 2007లో ఫైనల్ చేరినా ముంబై చేతిలో ఓడింది.

గెలుపు దిశగా సౌరాష్ట్ర: అర్పిత్ (139) శతకంతో పోరాడడంతో.. గుజరాత్‌తో సెమీస్‌లో సౌరాష్ట్ర పట్టు బిగించింది. ఓవర్‌నైట్ స్కోరు 66/5తో నాలుగో రోజు ఆటను కొనసాగించిన సౌరాష్ట్ర రెండో ఇన్నింగ్స్‌లో 274 పరుగులకు ఆలౌటై మొత్తం 327 పరుగుల లక్ష్యాన్ని గుజరాత్ ముందుంచింది. ఛేదనలో గుజరాత్ రెండో ఇన్నింగ్స్‌లో 7/1తో ఆడుతోంది. తొలి ఇన్నింగ్స్ లో సౌరాష్ట్ర 304 పరుగులు చేయగా.. గుజరాత్ 252 పరుగులకు ఆలౌటైంది.

ఈ బెంగాల్ హీరో.. ట్యాక్సీ డ్రైవర్ కొడుకు

ఆరేళ్లుగా బెంగాల్ రంజీ జట్టులో ఉన్నా కనీస గుర్తింపు లేదు. కానీ, సెమీస్‌లో బెంగాల్‌ను గెలిపించడంతో పేసర్ ముఖేశ్ ఒక్కసారిగా హీరో అయిపోయాడు. అతని తండ్రి ఓ ట్యాక్సీ డ్రైవర్. తనను బెంగాల్ ఆటగాళ్లు భుజాల మీదికెక్కించుకుని మోయడం అతడికే నమ్మశక్యంగా లేదు. 'విజన్ 2020' ప్రాజెక్ట్ కోసం 2014లో 'క్యాబ్' నిర్వహించిన ట్రయల్స్‌లో పాకిస్థాన్ దిగ్గజం వకార్ యూనిస్.. ముఖేశ్‌లో సత్తా లేదని తేల్చాడు. వకార్ తిరస్కరించినా.. బెంగాల్ బౌలింగ్ కోచ్ రణదేబ్ బోస్ మాత్రం అతడికి అండగా నిలిచాడు. రంజీ టీమ్‌లోకి ముఖేశ్‌ను తీసుకురావడానికి తన ఉద్యోగాన్ని పణంగా పెట్టానని బోస్ తెలిపాడు. అప్పటి క్యాబ్ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీని బోస్ ఒప్పించడంతో.. 2015లో హరియాణాతో మ్యాచ్‌లో ముఖేశ్ అరంగేట్రం చేశాడు. కాగా, గాయం కారణంగా ముఖేశ్ తన చేతి మధ్య వేలిని నిటారుగా చాపలేడు. అయితే, అది తనకు వరమైందని కుమార్ చెప్పాడు. ట్యాక్సీ డ్రైవర్ అయిన ముఖేశ్ తండ్రి కాశీనాథ్ సింగ్ బతుకుదెరువు కోసం 2000లో కోల్‌కతాకు వచ్చాడు. 'ఆర్మీలో చేరాలనుకున్నా.. క్రికెట్‌వైపు మొగ్గా. మొదట్లో నేను అలసిపోయి ఆటకు గుడ్‌బై చెబుతానని నాన్న భావించాడు. నీవల్ల కాదని ఎప్పుడూ అనేవాడు. కానీ, నాలో కసి పెంచడానికే ఆయన అలా మాట్లాడేవాడని నాకు తెలుసు' అని ముఖేశ్ చెప్పాడు. గత డిసెంబరులో కాశీనాథ్ మరణించాడు. కానీ, ఈరోజు తాను సాధించిన దానిని ఆయన పైనుంచి చూస్తూనే ఉంటాడని ముఖేశ్ భావోద్వేగంతో చెప్పాడు.

విశ్వ క్రీడల వాయిదా తప్పదా?

టోక్యో: ప్రపంచ దేశాలన్నింటినీ వణికిస్తున్న కరోనా వైరస్ ప్రభావం ప్రతిష్ఠాత్మక ఒలింపిక్స్ గేమ్స్‌పైనా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. జపాన్ ఒలింపిక్ మంత్రి సీకో హషిమోటో వ్యాఖ్యలు వింటే షెడ్యూల్ ప్రకారం ఈ మెగా ఈవెంట్ జరిగేది సందేహంగానే మారింది. ఎందుకంటే.. విశ్వక్రీడలను ఈ ఏడాదిలో ఎప్పుడైనా జరిపే వీలుందని ఆమె నర్మగర్భంగా వ్యాఖ్యానించడమే. వాస్తవానికి జూలై 24 నుంచి ఆగస్టు 9 వరకు టోక్యోలో ఈ మెగా ఈవెంట్ జరగాల్సి ఉంది. కానీ చైనాలో మొదలుకొని విశ్వమంతా వ్యాపిస్తున్న కోవిడ్-19 వైరస్‌కు జపాన్ కూడా వణుకుతోంది. ఇప్పటికే అక్కడ 12 మంది మరణించగా స్కూళ్ల మూసివేతతోపాటు, క్రీడా పోటీలు, ఒలింపిక్ సంబంధిత ఈవెంట్లన్నింటినీ రద్దు చేశారు. దీంతో ఒలింపిక్స్ నిర్వహణపైనా నీలినీడలు కమ్ముకున్నాయి. 'తాజా పరిస్థితుల్లో గేమ్స్ షెడ్యూల్ ప్రకారం జరగకపోవచ్చు. కానీ ఈ ఏడాదిలో ఎప్పుడైనా జరిపే వెసులుబాటు మాకుంది. ఒకవేళ ఈ ఏడాది వీలుకాకపోతేనే అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ ఈ గేమ్స్‌ను రద్దు చేసే వీలుంటుంది' అని సీకో హషిమోటో పార్లమెంట్‌లో వివరించారు. మరోవైపు కరోనా ఉధృతి కారణంగా ఈ గేమ్స్ రద్దు అవుతాయని లేదా ఇతర నగరాలకు తరలుతాయని పుకార్లు వినిపిస్తున్నాయి.

ఐఓసీ సమావేశం

ఆర్థికంగా భారీ నష్టమే..

ఒలింపిక్స్ నిర్వహణ అంటే మామూలు విషయం కాదు. నిర్వాహక దేశం బిలియన్ల డాలర్లు కుమ్మరించాల్సి ఉంటుంది. ఈ గేమ్స్ కోసం జపాన్ కూడా 12.35 బిలియన్ డాలర్లను తమ బడ్జెట్‌లో కేటాయించింది. అటు ఐఓసీ కూడా తమవంతుగా 800 మిలియన్ డాలర్లను అందించింది. ఇక రూ.10 వేల కోట్లను కొత్త స్టేడియాల నిర్మాణానికే ఖర్చు చేసింది. ఒకవేళ గేమ్స్ రద్దు అయితే ఈ ఖర్చులన్నీ తడిసి మోపెడై జపాన్ ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసే ప్రమాదం కూడా ఉంటుంది. అటు ఇన్సూరెన్స్ కంపెనీలు కూడా తీవ్రంగా నష్టపోవాల్సి ఉంటుంది.

భారత సాకర్ జట్టు తజకిస్థాన్ టూర్ రద్దు

న్యూఢిల్లీ: కరోనా వైరస్ ఎఫెక్ట్ ఫుట్‌బాల్‌నూ తాకింది. తజకిస్థాన్ వేదికగా ఆతిథ్య జట్టుతో భారత బాలుర అండర్-16 సాకర్ జట్టు ఆడాల్సిన రెండు ఫ్రెండ్లీ మ్యాచ్‌లు రద్దయ్యాయి. మ్యాచ్‌ల కోసం భారత కుర్రాళ్ల బృందం ఈనెల 5న తజకిస్థాన్ వెళ్లాల్సి ఉంది. కరోనా వైరస్ విజృంభణ కారణంగా భారత్ సహా 35 దేశాల పౌరులను తమ దేశంలోకి ప్రభుత్వం అనుమతించడం లేదని భారత ఫుట్‌బాల్ సమాఖ్యకు పంపిన ఈమెయిల్‌లో తజకిస్థాన్ సాకర్ సమాఖ్య తెలిపింది.

ఐపీఎల్‌కు 'కరోనా' భయం లేదు

ముంబై: కరోనా వైరస్ విజృంభణతో ప్రపంచ వ్యాప్తంగా పలు క్రీడా ఈవెంట్లు వాయిదాపడడమో లేదా రద్దవడమో జరుగుతోంది. అయితే, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)కు మాత్రం కరోనా భయం లేదని లీగ్ చైర్మన్ బ్రిజేష్ పటేల్ అంటున్నాడు. ఐపీఎల్ మ్యాచ్‌ల నిర్వహణకు ఢోకా ఉండదనీ.. షెడ్యూల్ ప్రకారమే లీగ్ జరుగుతుందని ఆయన స్పష్టం చేశాడు. ఐపీఎల్ ఈనెల 29న ముంబైలోని వాంఖడే స్టేడియంలో మొదలవనుంది. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ ముంబై ఇండియన్స్‌తో చెన్నై సూపర్‌కింగ్స్ తలపడనుంది.

కరోనా ఎఫెక్ట్..

నో షేక్ హ్యాండ్!

జో రూట్

లండన్: కరోనా వైరస్ విజృంభిస్తున్న నేపథ్యంలో క్రికెటర్లు కూడా జాగ్రత్తలు పాటిస్తున్నారు. శ్రీలంక పర్యటనలో తమ ఆటగాళ్లు కరచాలనం చేయరని ఇంగ్లండ్ కెప్టెన్ జో రూట్ స్పష్టం చేశాడు. రెండు టెస్ట్‌ల సిరీస్ కోసం ఈనెల 19 నుంచి లంకలో ఇంగ్లండ్ పర్యటించనుంది. కరచాలనానికి బదులు 'ఫిస్ట్ బంప్ (పిడికిలితో పలకరింత)'తో పలకరిస్తామని రూట్ చెప్పాడు. దక్షిణాఫ్రికా టూర్‌లో ఇంగ్లండ్ ప్లేయర్లతోపాటు సహాయ సిబ్బంది కూడా ఫ్లూ, ఉదర సంబంధిత వ్యాధులతో ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో ఇంగ్లీష్ ఆటగాళ్లు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

వన్డే సిరీస్ బంగ్లా వశం

సిల్హట్: జింబాబ్వేతో మూడు వన్డేల సిరీస్‌ను ఆతిథ్య బంగ్లాదేశ్ మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0తో కైవసం చేసుకొంది. మంగళవారం జరిగిన రెండో వన్డేలో బంగ్లా 4 పరుగులతో జింబాబ్వేను ఓడించింది. తొలుత బంగ్లా నిర్ణీత 50 ఓవర్లలో 322/8 స్కోరు చేసింది. తమీమ్ ఇక్బాల్ (158) కెరీర్ బెస్ట్ శతకంతో అదరగొట్టగా.. ముష్ఫికర్ రహీమ్ (55) రాణించాడు. ఛేదనలో జింబాబ్వే ఓవర్లన్నీ ఆడి 318/8 పరుగులు చేసి ఓటమిపాలైంది.

ప్రీ క్వార్టర్స్‌కు సోలంకి, ఆశిష్

అమ్మాన్ (జోర్డాన్): భారత బాక్సర్లు గౌరవ్ సోలంకి (57 కి), ఆశిష్ కుమార్ (75 కి) ఆసియా ఒలింపిక్ క్వాలిఫయర్స్‌లో ప్రీ క్వార్టర్స్ చేరుకొన్నారు. తొలిరౌండ్ బౌట్‌లో సోలంకి 5-0తో అకిల్‌బెక్ ఎసన్‌బెక్ ఉలు (కిర్గిస్థాన్)ను మట్టికరిపించాడు. ఆశిష్ 5-0తో కన్ చియా వి (తైవాన్)ని ఓడించాడు.

సెలెక్టర్ షార్ట్‌లిస్ట్‌లో ప్రసాద్

ముంబై: జాతీయ సెలెక్టర్ పోస్ట్ ఇంటర్వ్యూల కోసం బీసీసీఐ క్రికెట్ సలహా కమిటీ (సీఏసీ).. ఐదు గురితో జాబితాను కుదించింది. వీరిలో ప్రధానంగా మాజీ పేసర్ వెంకటేశ్ ప్రసాద్ నిలిచాడు. మంగళవారం సమావేశమైన సీఏసీ.. సెలెక్టర్ పదవి కోసం వచ్చిన 44 దరఖాస్తుల నుంచి వెంకటేశ్ ప్రసాద్, సునీల్ జోషి, శివరామకృష్ణన్, హర్విందర్ సింగ్, రాజేశ్ చౌహాన్‌ల పేర్లను షార్ట్‌లిస్ట్ చేసింది. ఈ ఐదు గురికి బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించనుంది.

ఫెడ్ కప్‌లో భారత్ ఓటమి

దుబాయ్: ఫెడ్‌కప్‌ను భారత్ ఓటమితో ఆరంభించింది. మంగళవారం జరిగిన తొలి రౌండ్‌లో భారత్ 0-2తో చైనా చేతిలో ఓడింది. భారత అమ్మాయిలు రుతుజా, అంకిత రెండు సింగిల్స్‌లోనూ ఓడడంతో.. డబుల్స్ మ్యాచ్ నామమాత్రమైంది. దీంతో సానియా బరిలోకి దిగలేదు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107, Editor : K. Srinivas, RNI No:3470/1960, Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.